ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 17.05.2025 | సంపుటి :11 సంచిక : 298 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## రక్షణ బడ్జెట్ భారీగా పెంపు

- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పెద్దపీట..
- రూ.50వేల కోట్ల అదనపు కేటాయింపులు

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో డిఫెన్స్‌కు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని

మిగతా 2లో..

## కాళేశ్వరంపై విచారణ పూర్తి..

### త్వరలో ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక?



హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం ఆనకట్టల సంబంధిత అంశాలపై విచారణ చేస్తున్న కమిషన్ విచారణ ప్రక్రియను పూర్తి చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది.బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్

మిగతా 2లో..

# డిమాండ్ ఎంతపెరిగినా విద్యుత్ కోతలుండవు

### మూడేళ్లకు సరిపడేలా విద్యుత్ ఉత్పత్తి చేయండి

- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



నాంపల్లిలోని హజ్‌హౌస్ వద్ద హజ్‌కు బయలుదేరే యాత్రికుల బస్సును జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హాజరైన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు అసదుద్దీన్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

హైదరాబాద్(జనంసాక్షి): వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుం దని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబో తోంది. విద్యుత్ లైన్ల

మిగతా 2లో..



## నకిలీ విత్తన వ్యాపారుల నడ్డివిరుస్తాం

2లో

రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి

నకిలీ విత్తనాలను అరికట్టాలి.. ఎరువుల కొరత లేకుండా చూడాలి

సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

# తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- అపోహలు వద్దు
- చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం
- యాసంగిలోనూ రికార్డ్ స్థాయి దిగుబడి
- 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 130 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- 70లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఏర్పాట్లు
- అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష



హైదరాబాద్(జనంసాక్షి):యాసంగి సీజన్ లో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా 60.14 లక్షల ఎకరాలు సాగు చేయగా ధాన్యం దిగుబడి అంచనా 130 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి పై శుక్రవారం మధ్యాహ్నం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుమంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్ లతో పాటు మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుందన్నారు. 2022-23 రబీ సీజన్ లో మే 15 నాటికి ధాన్యం కొనుగోలు 25.35 లక్షలు ఉండగా 2023-24 అదే రబీ సీజన్ లో అదే మే 15 నాటికి

మిగతా 2లో..



## పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వొద్దు

### అది ఉగ్రసాయం అవుతుంది : రాజ్‌నాథ్ సింగ్

- అప్పులు తెచ్చి.. మసూద్ అజార్‌కు భారీ పరిహారం ఇచ్చారు
- ఏళ్లుగా పోషించిన ఉగ్రవాదాన్ని నిమిషాల్లో తుడిచిపెట్టాం
- ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ఇంకా ముందుంది
- మరోసారి పాక్‌కు రక్షణ మంత్రి ఘాటు హెచ్చరిక

అహ్మదాబాద్(జనంసాక్షి):పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు.ఆపరేషన్ సిందూర్‌లో

మిగతా 2లో..

## పిల్లలమర్రిలో మెరిసిన అందాల భామలు

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఏళ్లనాటి పిల్లలమర్రి వద్ద ప్రపంచ సుందరీమణులు సందడి చేశారు. ఈ మహావృక్షం చరిత్ర, ప్రాముఖ్యతను అధికారులు వారికి వివరించారు. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఇవాళ 22 మంది అందగత్తెలతో కూడిన బృందం పిల్లలమర్రిని సందర్శించింది. అక్కడే ఉన్న విజయనగర కాలంనాటి రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి సమీపంలోని పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజియాన్ని వీక్షించారు. 16వ శతాబ్దం కాలం నాటి వస్తువులను, విగ్రహాలను పరిశీలించారు.




## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

ఆరుగురు మిలిటెంట్లు మృతి • ప్రకటించిన భారత బలగాలు

లష్కరేతో సంబంధాలున్నట్లు ఆరోపణలతో ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్!



శ్రీనగర్(జనంసాక్షి):జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్

## డబ్బులు తీసుకునే మంత్రులెవరో చెప్పండి

- తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోంది
- మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు:కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి): వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నారని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశా

- కమీషన్లతో నడిచింది కేసీఆర్ ప్రభుత్వమే
- మంత్రి కొండా సురేఖ కౌంటర్
- అధికారం పోవడంతో దిక్కుతోచని కేటీఆర్
- మండిపడ్డ మంత్రి సీతక్క
- కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లుంది
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ చామల



వరంగల్(జనంసాక్షి):ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిం దని తెలిపారు."క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుం టాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వా ల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం" అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది.తన వ్యాఖ్యలు

మిగతా 2లో..


## గాజాపై మళ్లీ బాంబుల వర్షం

### ఇజ్రాయెల్ భీకర దాడుల్లో 82మంది మృతి



గాజాస్ట్రిప్(జనంసాక్షి):ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో టెల్అవీవ్ విరుచుకుపడుతోంది.తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యం పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం టెల్అవీవ్ గాజాపై చేసిన దాడుల్లోనూ 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాలు బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టంచేశారు. హూతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా

మిగతా 9లో..



## పహల్‌గామ్ ఉగ్రదాడిపై విదేశాల్లో విస్తృత ప్రచారం

అంతర్జాతీయ వేదికపై పాక్ దురాగతాలను ఎండగట్టనున్న భారత్

ఎంపీల బృందాన్ని విదేశాలకు పంపే యోచన

ఫలించిన జైశంకర్ దౌత్యం.. పాక్‌కు దూరంగా తాలిబన్ ప్రభుత్వం

న్యూఢిల్లీ(జనంసాక్షి): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ సహా ఇప్పటికే అనేక తక్షణ చర్యలు చేపట్టిన భారత్ ఇప్పుడు కొత్త ఇనీషియేటివ్ తీసుకోబోతోంది. ప్రపంచం ముందు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని బట్టబయలు చేయబోతోంది. ఎంపిలను బృందాలుగా చేసి విదేశాల్లో ప్రచారం నిర్వహించాలని చూస్తోంది. ఇందులో శశిథరూర్, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ కూడా ఉండనున్నట్లు

మిగతా 2లో..

## రష్యాకు చర్చలపై శ్రద్ధలేదు



### అందుకే ఆమోదించలేని డిమాండ్లు పెడుతోంది: ఉక్రెయిన్

కీవ్(జనంసాక్షి):శాంతి చర్చల సందర్భంగా ఆమోదించలేని డిమాండ్లను రష్యా ప్రతిపాదిస్తోందని ఉక్రెయిన్ ఆరోపించింది. మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే చర్యల్లో భాగంగా ఇరు దేశాల మధ్య నేడు శాంతి చర్చలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించలేని డిమాండ్లను రష్యా ప్రతిపాదించిందని ఉక్రెయిన్ ఆరోపించింది. ఏ విధమైన పురోగతి లేకుండానే నేటి చర్చల నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతోనే రష్యా బృందం ఇలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని పేర్కొంది. అమెరికా, ఈయూతోపాటు ఇతర దేశాలు ప్రతిపాదించినట్లుగా కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడం, దౌత్యానికి ఓ మార్గం సుగమం చేయడంపై తాము దృష్టి పెట్టామని ఉక్రెయిన్ వర్గం పేర్కొంది. కాల్పుల విరమణను

మిగతా 2లో..

## ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో..

## ఆపరేషన్ 'కగార్'తో రక్తపాతం సృష్టిస్తున్నారు

### వందల మంది మావోయిస్టులను హత్య చేస్తున్నారు
### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి

సిద్దిపేట(జనంసాక్షి):ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదులను అంతం చేయడం ప్రపంచశాంతికి శుభ పరిణామం అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు

మిగతా 2లో..

## డబ్బులు తీసుకునే మంత్రులెవరో చెప్పండి

స్పష్టమవుతోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తారా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది.తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

## రష్యాకు చర్చలపై శ్రద్ధలేదు

పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే తమ నియంత్రణలో ఉన్న భూభాగం నుంచి బలగాలను ఉపసంహరించుకోవాలని రష్యా కోరుతోందని తెలిపింది. అయితే, ఇవన్నీ గతంలో చర్చకు రాలేదని వెల్లడించింది.రష్యా-ఉక్రెయిన్ మధ్య తొలిసారిగా ముఖాముఖి శాంతి చర్చలు మొదలయ్యాయి. ఇందుకు ఇస్తాంబుల్ వేదికైంది. తుర్కియే మధ్యవర్తిత్వంతో ఇవి కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్ తరఫున రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ నేతృత్వంలోని బృందం ఇందులో పాల్గొనగా.. రష్యా నుంచి అధ్యక్షుడి ప్రతినిధి వ్లాదిమిర్ మెడిన్‌స్కీ పాల్గొన్నారు. అయితే, ఈ చర్యలకు పుతిన్ దిగువస్థాయి అధికార బృందాన్ని పంపించి పెద్ద తప్పిదం చేశారని నాటో చీఫ్ మార్క్ రుట్టే విమర్శించారు.ఈ చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం హాజరు కాలేదు. దీంతో మూడేళ్లకుపైగా చేస్తున్న ఈ యుద్ధంలో తక్షణ పురోగతి పెద్దగా ఉండకపోవచ్చని అధికారులు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. త్వరలోనే తాను పుతిన్ తో నేరుగా భేటీ అవుతానని చెప్పారు.

## బీఆర్ఎస్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశా

కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పనికైనా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

అధికారం పోవడంతో దిక్కుతోచని కెటిఆర్ : మంత్రి సీతక్క

కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని మంత్రి సీతక్క ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడని ఆమె మండిపడ్డారు. శుక్రవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ.. చెల్లి కవిత రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుందని అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ కమిషన్ల ప్రభుత్వం అన్నారు. కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరిమణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క ఆరోపించారు. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు.

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ చామల**

కోడిగుడ్డుపై ఈకలు పీకినట్లు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. సైకో రాము కల్లు తాగిన కోతిలా మాట్లాడుతున్నారని.. రామప్పగుడి దగ్గర అత్యుత్సాహంతో ఎవరో మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల కాళ్లు కడిగి ఉండవచ్చునని, దానికి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవం ఏమైందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ట్వీట్ చేశారని మండిపడ్డారు. పదేళ్లు వాళ్ల ఇంటి ఆడబిడ్డ గురించి తప్ప ఏ ఇంటి ఆడబిడ్డ గురించి మాట్లాడలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు కేటీఆర్ మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లతో కాళ్లు కడిగించుకున్న దౌర్భాగ్య పరిస్థితి మీదని.. జనాన్ని తప్పుదోవ పట్టించాలని కేటీ-ఆర్ రోజు ఏదో ఒకటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తుంటే.. కేటీఆర్ డిస్టర్బ్ చేస్తున్నారని, గతంలో దండుకున్న వందల కోట్ల రూపాయలతో కొన్ని యూట్యూబ్ చానల్స్‌తో.. మార్ఫింగ్ వీడియోలతో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు.



## డిమాండ్ ఎంతపెరిగినా విద్యుత్‌కోతలుండవు

ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయో గాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటే-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## నకిలీ విత్తన వ్యాపారుల నడ్డివిరుస్తాం

**హైదరాబాద్(జనంసాక్షి):**వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్కోఫర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయ.. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్? కుమార్?రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

## కాళేశ్వరంపై విచారణ పూర్తి..

విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకు పిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు సమాచారం. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.

## పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వొద్దు

ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు.ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటుందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు.ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) ఆ దేశానికి మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది.పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటుంబానికి రూ.14 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

## రక్షణ బడ్జెట్ భారీగా పెంపు

ఆ వర్గాలు తెలిపాయి.చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. ఈ పద్దు కింద రూ.6,81,210 కోట్లను ప్రతిపాదించింది. 2024-25 బడ్జెట్ కేటాయింపుల (రూ.6.22 లక్షల కోట్లు)తో పోలిస్తే ఇది 9.53 శాతం అధికం. సవరించిన అంచనాల (రూ.6.41 లక్షల కోట్ల)తో పోలిస్తే 6.2 శాతం ఎక్కువ. తాజా కేటాయింపుల్లో కొత్త ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు పెద్దపీట వేశారు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతంగా ఉన్నాయి.రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టుకోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

## తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం రబీ సీజన్ లో అదే మే 15 నాటికి ధాన్యం కొనుగోళ్లు 50 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారురైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ధాన్యం దిగుబడి ప్రతిబింబిస్తుందన్నారుపెరిగిన ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 8,348 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఉండేందుకు గాను పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.గత రబీ సీజన్ తో పోల్చి చూస్తే ఈ రబీ సీజన్ లో అదనంగా 1,311 కొనుగోలు కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేశామన్నారు ధాన్యం కొనుగోలులో రానున్న 10-12 రోజులు కీలకం అని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు ధాన్యం కొనుగోలును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రభుత్వం నిర్దేశించుకున్న రీతిలో ఇప్పటికే 71 శాతం మేర కొనుగోలు ప్రక్రియను పూర్తి చేశామన్నారు కొనుగోలు ప్రక్రియ సునిశితమైనందున ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు తాజాగా అక్కడక్కడా సంభవిస్తున్న వర్షాలకు తడిసింది అని భావిస్తున్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు అయితే ధాన్యం కొనుగోలు అంశంలో జరుగుతున్న అసత్యపు ప్రచారాన్ని నివారించే విదంగా చర్యలు చేపట్టి రైతులకు భరోసా కలిగించాలని ఆయన అధికారులకు చెప్పారు. తప్పుడు ప్రచారం అని నిర్ధారణ జరిగితే వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాలని ఆయన సూచించారు తెల్ల బేహిర్గతం చేయాలని ఆయన సూచించారు తెల్ల ంషన్ కార్డుల జారీ అంశంపై స్పందిస్తూ అర్హులైన వారి దరఖాసస్థుల పరిశీలన తుది దశకు చేరిందన్నారు.నిర్ణిత గడువు లోపు పరిశీలన పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 లక్షల తెల్ల రేషన్ కార్డుల ద్వారా 2.82 కోట్ల మంది లబ్ది పొందుతున్నరన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు. గత మార్చిలో జరిగిన ఓ హత్యలో ఈ ఆరుగురు ఉగ్రవాదుల్లో ఒకరి ప్రమేయం ఉందని తెలిపారు. పుల్వామా పరిధి కేలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- మే 12న ఇండియన్ ఆర్మీకి సమాచారం అందింది. దీంతో వారిని మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మొదటగా అనుమానిత ప్రాంతంలోని ప్రజలందరినీ ఖాళీ చేయించారు. మరుసటి రోజు ఉదయం ఉగ్రవాదుల కదలికలను గమనించిన సైనికులు కాల్పులు జరిపారు. అయితే ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులు (÷ుసుసుష) కూడా ఎదురు కాల్పులు చేశారు. అయినా ఇండియన్ ఆర్మీ మరింత దీటు-గా కాల్పులు చేసి, ముగ్గురు ఉగ్రవాదులనూ గుర్తించి మట్టుబెట్టారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టు-కోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. ఈ క్రమంలో నిషేధిత లష్కరే తయ్యిబాతో సంబంధాలున్న ముగ్గురు ఉగ్రవాదులను జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు.బద్గాం జిల్లాలో ఈ అరెస్టులు చోటుచేసుకున్నాయి. వారు ఆ ప్రాంతంలో ఉగ్రకార్యకలాపాలకు యత్నించారని, స్థానికులను తమ గ్రూప్‌లోకి చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేశారన్న ఆరోపణలతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ముజామిల్ అహ్మద్, ఇష్ఫక్ పండిట్, మునీర్ అహ్మద్‌గా గుర్తించారు. వారి నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. వారికి లష్కరే ఉగ్రవాది ఆబిద్ కయ్యూమ్‌తో సంబంధాలున్నాయని అధికారులు తెలిపారు.ఇదిలాఉంటే.. గత మూడు రోజుల వ్యవధిలో ఆరుగురు ఉగ్రవాదులు హతమైన సంగతి తెలిసిందే. పుల్వామా జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలోనే నాదిర్ గ్రామంలో గాలింపు చేస్తుండగా.. ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. హతులను ఆసిఫ్ అహ్మద్ షేక్, ఆమిర్ నజీర్ వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు.మంగళవారం షోపియాన్ ప్రాంతంలోని జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిని లష్కరే తయ్యిబాకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించారు. కశ్మీర్ లోయలో పలు దాడులకు పాల్పడినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. పహల్గాం ఉగ్రదాడిలో వీరి హస్తం ఉందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆపరేషన్ 'కగార్'తో రక్తపాతం సృష్టిస్తున్నారు

చాడ వెంకట్ రెడ్డి అన్నారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమన్న చర్చించకుండా కక్ష ధోరణి వైఖరితో కేంద్ర ప్రభుత్వం, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సీపీఐ మండల మహాసభలు జరుగు తున్నాయి. ఈ వేడుకలకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే వందల మంది మావోయిస్టులను చంపడం రాజ్యాంగ విరుద్ధం.. అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.. వామపక్ష పార్టీలన్నీ ఖగర్ ఆపరేషన్ ను తీవ్రంగా ఖండిస్తున్నాయి.. నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి అని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే, కొత్త ఆసుపత్రి నిర్మాణం పేరుతో ఇప్పుడు కొనసాగుతున్న హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి భవనాన్ని కూల్చివేయద్దు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత వరప్రదాయాన్ని గౌరవెల్లి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ కాలంలో కేసీఆర్ పూర్తి చేయలేదు అని ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ 437 కోట్ల రూపాయలు తీసుకువచ్చాను అంటు-న్నాడు కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## పహల్‌గామ్ ఉగ్రదాడిపై వీదేశాల్లో విస్తృత ప్రచారం

సమాచారం. పహల్గాంలో 26 మంది ప్రాణాలు బలిగొన్న ఉదంతాన్ని, అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి.. ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత ప్రభుత్వం అన్ని పార్టీల ఎంపీ ప్రతినిధుల బృందాన్ని విదేశాలకు పంపనుంది. కశ్మీర్‌పై పాకిస్తాన్ దురాగతాన్ని తిప్పికొట్టడానికి, పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదాన్ని బహిర్గతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించారు. ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీల పార్లమెంటు సభ్యుల ప్రతినిధులను కీలకమైన ప్రపంచ రాజధానులకు పంపడానికి సన్నాహాలు చేస్తోంది. ఉగ్రవాద దాడులపై భారతదేశ దృక్పథాన్ని ప్రదర్శించడం, నిరంతర సీమాంతర ఉగ్రవాద బాధితురాలిగా భారతదేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లని ప్రపంచానికి చాటి చెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఃఉఅ), ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడతారు.దీంతో ఇప్పుడు.. సరిహద్దుల ఆవల నుంచి పుట్టు-కొచ్చే ఉగ్రవాదంపై భారత్ తన వాణిని ప్రపంచ దేశాల ముందు బలంగా వినిపించబోతోంది. ఈ దౌత్య ప్రచారానికి మద్దతు ఇవ్వడానికి విదేశాలలో ఉన్న భారత మిషన్లు పార్లమెంటరీ బృందాలతో కలిసి పనిచేస్తాయి. ఈ బృందంలో అధికార బీజేపీ ఎంపీలతో పాటు-, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తదితరులు ఉండే అవకాశం ఉంది. దీనికి సంబంధించి కేంద్రం త్వరలోనే అధికారిక ప్రకటన వెలువరించే అవకాశం ఉంది. భారత్ ఈ తరహా కార్యక్రమం చేపట్టడం ఇదే తొలిసారి.

పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర

పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు.

# పుష్కరాలకు పెరుగుతున్న భక్తుల తాకిడి

- సందడిగా మారిన కాళేశ్వరం పరిసర ప్రాంతాలు..
- బస్సుల కోసం ఇబ్బందులు పడ్డ భక్తులు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పుష్కరాలకు భక్తుల తాకిడి పెరిగింది.. కాళేశ్వరం పరిసర ప్రాంతాలు భక్తజనంతో సందడిగా మారాయి.. భూపాలపల్లి నుండి కాళేశ్వరానికి వచ్చే భక్తులకు సరైన సమయానికి బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.. కాళేశ్వరం ఆర్టీసీ పాయింట్ నుండి సరస్వతి ఘాటు వరకు దూరం ఎక్కువగా ఉండడంతో కాలినడకన వెళ్లే భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఊపందుకున్నాయి. భక్తుల తాకిడి పెరిగింది. రెండో రోజైనా శుక్రవారం సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల ద్వారా భక్తులు భారీగా తరలి వచ్చారు. దీనితో కాళేశ్వరం ప్రాంతం భక్తజనంతో నిండిపోయింది. ముందుగా భక్తులు సరస్వతి ఘాటు వద్ద గల త్రివేణి సంగమంకు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరించి గోదావరి మాతకు పసుపు కుంకుమ, చీరే, సారె, గాజులు,పూలతో వాయినం సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం ఘాట్ వద్ద ఉన్న జ్ఞాన సరస్వతి మాతను దర్శించుకుని అక్కడి నుండి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి, శుభానంద సరస్వతి అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో క్యూ లైన్లు కిటకిట లాడాయి. గోదావరి, ప్రాణహిత, సరస్వతితో కూడిన త్రివేణి సంగమ తీరం వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తజనంతో పులకించిపోయింది. అంతర్వాహినిగా ఉన్న త్రివేణి సంగమం వద్ద భక్తుల భక్తిశ్రద్ధలతో స్నానాలు ఆచరించి మొక్కుకున్నారు. సరస్వతీ ఏక శిల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మరి కొంతమంది నదీ తీరంలో పితృపూజలు, పిండ దానాలు చేశారు. ఈ సందర్భంగా భక్తుల కోసం మూడు చోట్ల అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సింగరేణితోపాటు పలు సంస్థలు కాళేశ్వరం బస్టాండ్ నుంచి ఘాట్ వరకూ ఉచితంగా బస్సులు నడుపుతున్నారు. పుష్కరాల సందర్భాన్ని పురస్కరించుకుని రెండో రోజు పీఠాధిపతులు సంకష్ట హర గణపతి హెూమం నిర్వహించారు. కష్టాలు, ఇబ్బందులు తొలగిపోవడానికి సంకష్టహర గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భక్తులు పాల్గొని పీఠాధిపతుల ఆశీస్సులు పొందారు. పుష్కర ఘాట్లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు హెూమం వద్దకు వెళ్లారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులు సమయానుకూలంగా లేకపోవడంతో భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు ఓవైపు ఎండ వేడిమి మరోవైపు గంటల తరబడి నిరీక్షణ చేశారు కాళేశ్వరం లో ఆర్టీసీ పాయింట్ నుండి సరస్వతి నది వరకు దూరం ఎక్కువగా ఉండడంతో భక్తులు కాలినడకన వెళ్తూ ఇబ్బందులు పడ్డారు వేసవి తాపం భరించలేక భక్తులు కూల్ డ్రింక్స్ షాపుల వద్దకు వెళ్తుండడంతో షాపులకు గిరాకీ పెరిగినట్లయింది.

# వందలాది మంది మావోయిస్టుల హత్యాకాండ

- ఆపరేషన్ కగార్ సరికాదు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి




**సిద్దిపేట, మే 16 (జనంసాక్షి) :** ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదులను అంతం చేయడం ప్రపంచశాంతికి శుభ పరిణామం అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. నక్సలైట్లు శాంతి చర్చలకు సిద్ధమన్న చర్చించకుండా కక్ష ధోరణి వైఖరితో కేంద్ర ప్రభుత్వం, అమిత్ షా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సీపీఐ మండల మహాసభలు జరుగు తున్నాయి. ఈ వేడుకలకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే వందల మంది మావోయిస్టులను చంపడం రాజ్యాంగ విరుద్ధం.. అమిత్ షా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.. వామపక్ష పార్టీలన్నీ ఖగర్ ఆపరేషన్ ను తీవ్రంగా ఖండిస్తున్నాయి.. నక్సలైట్లతో ప్రధాని మోడీ, అమిత్ షా శాంతి చర్చలకు సిద్ధం కావాలి అని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే, కొత్త ఆసుపత్రి నిర్మాణం పేరుతో ఇప్పుడు కొనసాగుతున్న హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రి భవనాన్ని కూల్చివేయద్దు అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత వరప్రదాయాన్ని గౌరవెల్లి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ కాలంలో కేసీఆర్ పూర్తి చేయలేదు అని ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా రెండేళ్లు గడుస్తున్నప్పటికీ 437 కోట్ల రూపాయలు తీసుకువచ్చాను అంటు-న్నాడు కానీ ప్రాజెక్టు పనులు మాత్రం పూర్తి కావడం లేదని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలనే డిమాండ్ తో సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# అద్భుతం అనిర్వచనీయం

- సరస్వతి పుష్కర స్నానం అదృష్టంగా భావిస్తున్నాను
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**కాళేశ్వరం, మే 16 (జనంసాక్షి) :** కాళేశ్వరంలో సరస్వతీ పుష్కర ఏర్పాట్లు అద్భుతంగా, అనిర్వచనీయంగా ఉన్నాయి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం కాళేశ్వరంలో కుటుంబ సమేతంగా డిప్యూటీ సీఎం పుష్కర పుణ్యస్నానం ఆచరించి, హారతి అనంతరం మీడియాతో మాట్లాడారు. పుష్కర స్నానంతో సకల సౌకర్యాలు, సౌభాగ్యాలు కలుగుతాయని ఏవైనా పొరపాట్లు, తప్పులు జరిగి ఉంటే పుష్కర స్నానంతో అవి పరిసమాప్తం అవుతాయి అన్నారు. కుటుంబంతో కలిసి సరస్వతి పుష్కర స్నానం ఆచరించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. 12 రోజుల పాటు జరగనున్న పుష్కరాలకు ఏర్పాట్లు అద్భుతంగా చేశారు, వేలాదిగా జనం తరలి వస్తున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో ఎక్కడ చిన్న లోపం లేకుండా భక్తులందరికీ సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారని అన్నారు. వేలాది మంది వచ్చినా అవసరాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన టెంట్ సిటీ అద్భుతంగా ఉందని కొనియాడారు. భద్రత, పారిశుద్ధ్యం, స్నానాల గాట్ల వద్ద ఏర్పాట్లను అధికారులు నిబద్ధత, నిష్టతో ఏర్పాటు చేశారని వివరించారు. పుష్కర స్నానాలకు ప్రతిరోజు ఒక పీఠాధిపతి వచ్చి స్నానం ఆచరించి ముక్తేశ్వర దర్శనం చేసుకుని పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ గొప్ప సందర్భమని అన్నారు. డిప్యూటీ సీఎం వెంట మంత్రి శ్రీధర్ బాబు జిల్లా యంత్రాంగం ఉన్నారు.

## మహిళా సంఘాల నాయకుల

# నిర్బంధం దుర్మార్గం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహిళా సంఘాల నాయకుల నిర్బంధం దుర్మార్గమని, సభ్య సమాజమంతా ఖండించాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలంగాణ సమాజం అందాల పోటీలను వ్యతిరేకిస్తూ పోరాడిన విషయం ప్రపంచానికి తెలుసని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనను తాను సమర్థించు కొని రాష్ట్ర ఖ్యాతి పెరుగుతుందని పోటీలు నిర్వహించారని తెలిపారు. రాష్ట్ర రాజధానిలో మహిళలను, మహిళా సంఘాల నాయకులను అరెస్టు చేసి కఠినంగా వ్యవహరించారని, దీనితో ప్రజలకు ప్రభుత్వ భావ దారిద్ర్యం అర్థమైందని, బల ప్రయోగం తో అందాల పోటీలు నిర్వహించి గొప్ప అని చెప్పుకొచ్చారని తెలిపారు. ప్రభుత్వం తేలిపోయిందని, మహిళా సంఘాలు అడుగు అడుగునా ఈ పోటీలను అడ్డు కోవాలని కోరలేదని, అయినా అందాల పోటీదారులు మహబూబ్ నగర్ జిల్లాలో పిల్లలమర్రి చెట్టు ను చూడడానికి వస్తున్న సందర్భంగా పట్టణంలోని మహిళా సంఘాల నాయకులను శుక్రవారం అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లు తిప్పి చివరికి భూత్ పూర్ పోలీసు స్టేషన్ లో నిర్బంధం చేశారు. ప్రభుత్వ ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి తప్పుడు విధానాల తో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం నిర్బంధ విధానాలను అమలు చేస్తూ వేధింపులకు పాల్పడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. శ్రీదేవి తదితర మహిళా సంఘాల నాయకుల అరెస్టు ఫలితం రాష్ట్ర ప్రభుత్వం అనుభవించ వలసి వస్తుందని తెలిపారు.

## పుష్కరాల రెండోరోజు 35 మంది వైద్య సేవలు అందించిన 108 సిబ్బంది

**కాళేశ్వరం, మే 16 (జనంసాక్షి) :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా రెండవ రోజు వడదెబ్బ, వివిధ కారణాల వల్ల అనారోగ్యానికి గురైన 35 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు 108 అంబులెన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ తెలిపారు. అందులో ఒకరికి ఫిట్స్ రాగా అత్యవసర చికిత్స అందించి భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు తగు జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని , అవసరమైతే 108 సిబ్బంది సేవలకు సంప్రదించాలని కోరారు.



# 22న కరీంనగర్‌లో హిందూ ఏక్తాయాత్ర

- ప్రతి హిందువు పాల్గొనాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు



**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్‌లో ఈనెల 22న నిర్వహించబోయే "హిందూ ఏక్తా యాత్ర" తెలంగాణలో ఓ సంచలనం కాబోతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. హిందువుల సంఘటిత శక్తి చాటేలా.....దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా.... సంతూష్టీకరణ పేరుతో ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మధ్య విబేధాలు సృష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నాయకుల చెంప చెళ్లుమనేలా "హిందూ ఏక్తా యాత్ర"ను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తామన్నారు. "హిందూ ఏక్తా యాత్ర రాజకీయ కార్యక్రమం కానేకాదు. ఇది ఒక పార్టీకి సంబంధించినది కాదు. హిందూ శక్తిని ప్రదర్శించే యాత్ర మాత్రమే. బొట్టు పెట్టుకునే ప్రతి ఒక్కరిదీ"అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రాలదాకా, మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ దాకా గడప గడప నుండి హిందువులంతా యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులంతా ఇంటింటికీ వెళ్లి ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలిరావాలంటూ ఆహ్వానించాలని కోరారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో శుక్రవారం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ మండలాల అధ్యక్షులు, ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు, మహిళా మోర్చా నాయకులతో 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, చెన్నమనేని వికాస్ రావు, గుగ్గిళ్ల రమేశ్, ఓదేలు, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు.

# మహిళా సంఘాల నాయకురాళ్ల అరెస్టు

- విశ్వసుందరి పోటీదారులను అడ్డుకుంటారన్న నెపం
- తీవ్రంగా ఖండించిన ప్రజాసంఘాలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** 72వ ప్రపంచ అందాల పోటీలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మహిళా సంఘాల ఇళ్లపై శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలనుండే పోలీసులు వెళ్లి అరెస్టులు చేయడం మొదలు పెట్టారు. చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ శ్రీదేవి తనకి ఆరోగ్యం బాగోలేదని ఎంత చెప్పినా వినకుండా పోలీస్ స్టేషన్ కి తీసుకు వెళ్లారు. చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి,ఐద్వా కార్యదర్శి పద్మ, అనురాధ లను కూడా అరెస్ట్ లు చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందాల పోటీలలో పాల్గొనే మహిళలు మహబూబ్‌నగర్‌లో ఉండే పిల్లలమర్రిని సందర్శిస్తారని, మహిళా సంఘాల నుండి నిరసన తెలియజేస్తారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాంటి అరెస్టులు చేశారు. ఇది ప్రజాస్వామిక దేశమని, ఇక్కడ నిరసన తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, హక్కులను కాల రాసే పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని గట్టుకొని చేస్తోందని, ఇది చాలా అన్యాయమని ఖండించారు. రాష్ట్రంలో అత్యాచారాలు ,బాల్యవివాహాలు ,బాలికల విద్య కోసం పట్టించుకో నటువంటి ప్రభుత్వాలు అందాల పోటీలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయడమే, దీనిని వ్యతిరేకిస్తున్నటువంటి మహిళా సంఘాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచ సుందరుల కోసం 200 మంది మహిళా కానిస్టేబుల్ లకు బ్లూ కలర్ డ్రెస్ కోడ్ కొనుగోలు చేసి వారికీ ఇచ్చి బందోబస్తుకు ఉంచడం హేయమైన చర్య అని, వీటన్నిటి కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని, విదేశాల పెట్టుబడుల కోసం మన దేశ మహిళలతో కాళ్లు కడిగించడం తెలంగాణా మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. మహిళల శరీరాలతో వ్యాపారం చేస్తూ వస్తువులు అమ్ముకోవడానికి మన దేశాన్ని మార్కెట్గా చేస్తున్న బిజెపి కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, అరెస్టు చేసిన వాళ్లని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ, రేవతి, జిల్లా సభ్యురాలు వెంకటమ్మ, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, సీఎల్‌సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగన్న, బహుజన రాష్ట్ర సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాల్మీకి, డీటీఎఫ్ హరిబాబు, దళిత ఐక్యవేదిక ఆర్.మోహన్, సీఎల్‌సీ జిల్లా ఉపాధ్యక్షులు మహాదేవ్, సీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ బి.జ్యోతి పాల్గొన్నారు.

## గులాబీలతో ఆహ్వానిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

**హైదరాబాద్, మే16 (జనంసాక్షి) :** ప్రజారవాణాను ప్రోత్సహించేందుకు టీజీఎస్ఆర్టీసీ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ప్రయాణికులను ఆకట్టుకోవడంతో పాటు, వారిని మర్యాదగా పలకరిస్తూ...గులాబీ పూలు ఇస్తూ ఆహ్వానిస్తున్నారు. అంతేగాకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళుతూ ప్రమాదాల బారిన పడొద్దన్న కండక్టర్లు.. సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సుల్లో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు హైదరాబాద్ వనస్థలిపురంలో బస్సెక్కిన ప్రయాణికులకు కండక్టర్లు గులాబీ పూలు అందించారు. కండక్టర్ల అభ్యర్థనపై కొంత మంది హర్షం, మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు

## యజమాని భార్యతో అక్రమ సంబంధం

- కోటి రూపాయల డిమాండ్‌తో పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, మే16 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఓ కారు డ్రైవర్ దాష్టీకం బయట పడింది. యజమాని భార్యతో కారు డ్రైవర్ వివాహేతర సంబంధం పెట్టుకోవడమే గాకుండా బ్లాక్‌మెయిల్‌కు తెగించాడు. యజమానిని బెదరించి భారీగా నగదు డిమాండ్ చేశాడు. అంతేకాకుండా.. అందుకు సంబంధించిన వీడియోలు సైతం బయట పెడతానంటూ యజమానిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. అలా చేయకుండా ఉండాలంటే.. తనకు రూ. కోటి నగదు ఇవ్వాలని డిమాండ్ చేసాడు. అలాగే భార్యకు సైతం విడాకులు ఇవ్వాలంటూ యజమానిని బెదిరించాడు. దీంతో సదరు యజమాని శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే విషయంపై కొన్ని రోజులుగా యజమానిని డ్రైవర్ ఇష్తికార్ ఆహ్మద్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అతడి భార్యతో కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలు.. యజమాని సెల్ ఫోన్‌కు పంపాడు. వీటిని అతడి భార్యకు చూపించేందుకు యజమాని ప్రయత్నించాడు. అంతలోనే ఈ ఫొటోలు, వీడియోలను డ్రైవర్ డిలీట్ చేశాడు. దీంతో యజమాని మధ్యవర్తుల ద్వారా ఈ కేసు సెటిల్ చేసుకోవాలని భావించాడు. మధ్యవర్తుల వద్ద తనకు రూ. కోటి చెల్లించడంతోపాటు- అతడి భార్యకు సైతం విడాకులు ఇవ్వాలంటూ డ్రైవర్ డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో సదరు యజమాని విసిగిపోయి.. బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు.

# విప్లవకారులతో కేంద్రం చర్చలు జరపాలి

- మేధావులు, విద్యార్థి సంఘాలు
- ఓయూలో 'శాంతి చర్చలు - మేధో స్పందన' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'శాంతి చర్చలు - మేధో స్పందన' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సీపీఐ(మావోయిస్ట్) పార్టీ తరపు నుండి శాంతి చర్చల కోసం అనేక ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలను వ్యతిరేకిస్తున్న సందర్భంలో సమాజంలో మేధావులు ఏ పాత్ర వహించాలి అని మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించారు. రీసెర్చ్ స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆజాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల తరపు నుండి ప్రతినిధులు పాల్గొని వాళ్ళ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ భారతదేశం శాంతిని కోరుకునే దేశం అన్నారు. మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం ఇంకా స్పందించకపోవడం సరికాదన్నారు. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలని తెలియజేసారు. ఆపరేషన్ కగార్ లో చనిపోయేవాళ్ళు ఈ దేశ పౌరులు, ఆదివాసులేనన్నారు. ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే ముగుస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగం బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు దానిని గౌరవించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ అధ్యక్షులు జస్టిస్ చంద్ర కుమార్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, భారత్ బచావో నేషనల్ వైస్ చైర్మన్ ఎం. ఎఫ్. గోపినాథ్, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, భారత బచావో జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదె ఇన్నయ్య పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులుగా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే. బోస్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి జేవీ చలపతిరావు,సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. ఎల్. పద్మ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ సెంట్రల్ కమిటీ మెంబర్ బొక్కల భాస్కర్, వీసీకే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, ఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భట్టు వెంకటేశ్వర్లు, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు సాగబోయిన పాపారావు, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ కోట శ్రీనివాస్, ఓయూ జేఏసీ చైర్మన్ విజయ్, ఉస్మానియా న్యాయ విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, ఎస్ఎఫ్ఐ ఉస్మానియా యూనివర్సిటి అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, అజయ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు అనిల్, పీడీఎస్‌యూ (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి ఆలూరి విజయ్, ఎస్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు శివ, డీఎస్ఏ అధ్యక్షులు శ్రవణ్, ఏఎస్ఏ అధ్యక్షులు దివాకర్, గిరిజన శక్తి ఓయు అధ్యక్షులు హనుమంత్ నాయక్, బీఆర్ఎస్వీ నాయకులు రమేష్, జంగయ్య, రాజేష్ నాయక్, టీఎస్‌డీఎస్ఏ అధ్యక్షులు క్రాంతి కిరణ్, పీకేఎం అధ్యక్షులు జాన్, రైతాంగ సమితి అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, సీఆర్‌పీపీ అధ్యక్షులు పల్లా రవీంద్ర నాథ్, టీపీఎఫ్ రాంబాబు, సామాజిక వేత్త నార్ల రవి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD, JAGTIAL.**
(Multi State Co-Operative Bank) (MSCS/CR/1290/2019)
#1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road, JAGTIAL-505327 (Dist.) TELANGANA.

**ELECTION NOTIFICATION**

All the Member's of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial are hereby informed that, I have been appointed as Returning Officer for the Gayatri Co-Op. Urban Bank Ltd., Jagtial to conduct elections for Board of Directors and Office Bearers under Multi State Cooperative Societies Act 2002 and MSCS Rules 2002, as amended with MSCS Act & Rules 2023 by the Cooperative Election Authority, Ministry of Cooperation, Government of India, New Delhi, vide its Orders No. 12011/204/2024, dated: 31-12-2024. As per the election programme given by the competent authority, the election will be conducting on 08-06-2025, from 8.00 AM to 4.00 PM, as per the following Schedule programme, to elect 11 Directors of the Board of the Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial as per provisions of the Bye-Laws of the said Bank and Rule, 19 of Multi State Co-Operative Societies Rules, 2002 as amended in 2023 with MSCS Rules as 2023.The Following is the Detailed Election Programme/Schedule to elect the Board of Directors of the Gayatri Co-perative Urban Bank Ltd., Jagtial:

1. a) Name of the Bank: The Gayatri Co-Operative Urban Bank Ltd.,
   b) Registered No. : MSCS/CR/1290/2019.
   c) Address of the Bank (Registered Office): #1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road Jagtial Town, Dist:Jagtial, Telangana State.
2. Mode of Election: By Secret Ballot
3. Number of Directors to be elected: General-08, SC/ST-01, Women-02. Total-11

**DETAILED PROGRAMME/SCHEDULE**

| Date | Time | Programme | Place |
|---|---|---|---|
| 16-05-2025 Fri | 11:00 AM | Publication of Provisional List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial And in the Notice Board Menu of Website of the Bank (www.gayatribank.in/notice-board/) |
| 17-05-2025 to 20-05-2025 Sat to Tue | 11:00 AM to 3:00 PM | Time Window for Raising Objection to the Provisional List | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 21-05-2025 to 23-05-2025 Wed to Fri | 11:00 AM to 03:00 PM | Scrutiny of Objection received to the Provisional List (if any) | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 24-05-2025 Sat | 11:00 AM | Publication of Final List of Members/Delegates, Eligible to Vote | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 26-05-2025to 30-05-2025 Mon to Fri | 11.00 AM to 03.00 PM | Issue and Filing of Nomination Form | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 30-05-2025 Fri | 5.00 PM | Publication of total List of Nominations Received. | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 11:00 AM to 03:00 PM | Scrutiny of Received Nomination Forms | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 31-05-2025 Sat | 5:00 PM | Publication of List of Valid Nominations | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 11:00 AM to 03:00 PM | Withdrawal of Nominations | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 02-06-2025 Mon | 5:00 PM | Publication of Final List of Contesting Candidates | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 08-06-2025 Sun | 08:00 AM to 04:00 PM | Polling | listed below |

1. **Government Old High School,** Old Busstand, Jagtial. (For voters of Jagtial Main, Jagtial Town, Korutla, Metpally, Raikal, Dharmapuri, Dharmaram, Gollapally, Pegadapelly, Mancherial, Naspur, Mandamarri, & Bellampally, Karimnagar Main, Karimnagar Town, Husnabad, Siricilla, Vemulawada, Jammikunta, Peddapally, Godhavarikhani, Armoor, Nirmal, Nizamabad, Branches) **2. The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Vidya Nagar:** # 2-1-565, Vertex Padigram Complex, University Road, Vidyanagar, Hyderabad - 500044. (For Voters of Dilsukhknagar, LB nagar, Nagaram, Vidyanagar, Jawarharnagar, Meerpet, Koti (Hyderabad), KPHB Colony, Manikonda, Boduppal, Kompally, Kukatpally, Narsingi & Sangareddy Siddipet, Kamareddy, Warangal, Hanamkonda, Bheemaram, Bhongir, Alair, Yadagirigutta, Jangoan, Thirumalgiri Khammam, Kodad, Khanapuram Haveli, Yellandu, Kothagudem, Palwancha, Mahaboobabad & Mothkur Branches Branches) **3. The Gayatri Co-Operative Urban Bank Ltd., Branch: Bhimavaram:** # 23-4-77, Gouse Saheb Street, Town Hall Road, Bhimavaram, West Godhavari District - 534 201, Andhra Pradesh. (For Voters of Bhimavaram, Srirampuram, Vijayawada Main , Vijayawada Town, Guntur, & Nuzividu, Branches).

| | | | |
|---|---|---|---|
| 10-06-2025 Tue | 08.00 AM onwards | Counting of votes | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 13-06-2025 Fri | After Approval of Cooperative Election Authority New Delhi on Format 19M | Declaration of Result of Board of Directors | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |

**ELECTION PROGRAM OF OFFICER BEARER**

| | | | |
|---|---|---|---|
| 14-06-25 Sat | After Declaration of Results of Board Members Election | Announcement of Election Schedule I.Time window for filing nominations II.Scrutiny of nomination papers III.Time and date for withdrawal IV.Display of List of the contesting candidate and schedule of election. | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| 16-06-2025 Mon | 11.00 AM Onwards | Meeting of Newly Constituted Board & Publication of List for Valid Nominations, Polling (If Required) | Head Office, Conference Hall, 4th Floor, The Gayatri Co-Operative Urban Bank Ltd., Jagtial. |
| After approval of Cooperative Election Authority, New Delhi on Format 19N | | Declaration of Result of Election of Office Bearers | |

Note:1.All the members of the Bank may verify the list of members eligible to vote, kept available with the Head Office and its Branches as per the notice displayed on the Notice Board of the Bank, and also available at www.gayatribank.in/notice-board/ 2.The Nomination Forms may be obtained free of cost from the Returning Officer or the Authorised Officer on a written request from 26-05-2025 To 30-05-2025 (on working days only) from 11.00 AM to 3.00 PM at the Head Office of the Gayatri Co-Operative Urban Bank Ltd., #1-5-171/A, Gayatri Towers-II, Karimnagar Road, Jagtial Town, Dist: Jagtial - 505327, Telangana State.3.Every Nomination Form shall be signed by the two members whose names are included in the list of eligible voters, one of whom shall sign the form as Proposer and the other as Seconder. The Nomination Paper shall also contain a declaration signed by the candidate expressing his/her willingness to stand for election. A member can either propose and second for one candidate only.4.The Nomination Form along with a non-refundable fee as prescribed in the table below by Cash or DD favouring 'Returning Officer' The Gayatri Co-Op Urban Bank Ltd., towards nomination fee shall be presented in person or sent by registered post with Acknowledgement due to the Returning Officer or to any person authorized by the Returning Officer, so as to reach on or before the Date and Time specified in the Election Programme/Schedule. SC/ST - Rs.1000/-, BC/OBC - Rs.2000/-, Others - Rs.4000/-The members claiming relaxation fees on the above grounds shall produce their relevant Caste Certificate issued by the Competent Authority. 5.A Candidate willing to withdraw his/her nomination shall submit his/her request in person or by the person authorized by the Candidate in writing in the prescribed form before the Date & Time specified in Election Programme.6.The allotment of symbols by the Returning Officer to a candidate shall be final.7.The voters are requested to produce any one of the Photo identity cards issued by Government Authorities or issued by the Bank. Members/Voters will not be allowed to enter the place of polling without Photo Identity Proof.8.The intending contesting candidates may obtain the voters list from the Bank/Returning Officer on payment of Rs. 1000/-.9.Where a representative on behalf of Firm/Company/Trust/Society is authorized to Exercise the vote, he/she will be allowed to vote only on production of Identity Card issued by the Bank along with personal Identity Card as mentioned above at Sl. No. 7 above. Further if the representative also happens to be an individual member of the Bank, he/she will have only one vote but cannot exercise vote twice

Date: 16-05-2025 — Sd/- B. Satya Prasad,IAS, DIST COLLECTOR, JAGTIAL/RETURNING OFFICER

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
17 మే 2025
తెలంగాణ

## జగిత్యాల జైత్రయాత్ర నిర్మాత
# నారాయణ సార్ ఇక లేరు



ఆయన జగిత్యాల జైత్రయాత్ర యాత్ర నిర్మాతల్లో ఒకరు. ఆయనను అందరు నారాయణ సార్ అని పిలుస్తారు. ఉద్యమంలో, జైలు లోపల కూడా సిద్దాంత అధ్యయన తరగతులు చెప్పడంతో ఆయన్ని అందరు నారాయణ సార్ అని పిలుస్తారు. ఆయనది కోరుట్ల సమీపంలోని కల్లూరు గ్రామం పక్కన గల పల్లె. దాన్ని పల్లె అని పిలుస్తారు. అందువల్ల పల్లెమీది నారాయణ, కల్లూరు నారాయణ అని కూడా పిలుస్తారు. ఆయన పూర్తిపేరు పండుగ నారాయణ. ఆ పల్లె పేరు సర్వరాజ్ పల్లె అని ఎవరికీ పెద్దగా తెలియదు. వారి మృతికి తీవ్ర సంతాపం. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను.

**నారాయణ ప్రజల మనిషి.**

కరీంనగర్ జిల్లాలో ఎదిగి వచ్చిన తొలితరం నక్సలైట్ నాయకులలో నారాయణ సార్ ఒకరు. మూడు నెలలుగా లివర్ అన్నవాహిక వద్ద ఏర్పడిన కంతితో, జాండిస్ వ్యాధితో జీర్ణవ్యవస్థ వ్యవస్థకు అడ్డుపడి ఆపరేషన్ అయ్యి కోలుకున్నారు. తిరిగి లీక్ కావడంతో మే నెల 15వ తేదీ గురువారం అర్ధరాత్రి తరువాత తుది శ్వాస విడిచారు. వారికి భార్య ఒక కొడుకు ఒక బిడ్డ. 1968లో పియూసి చేసిన నారాయణ కొంత కాలం ప్రయివేటు బడి నడిపారు. ఆ వెంటనే ఉద్యమంల్లోకొచ్చారు. ఆయన వయస్సు 75 ఏళ్లు. ఈ రోజు శుక్రవారం 16 మధ్యాహ్నం అంత్య క్రియలు.

**పి నారాయణ చరిత్ర నిర్మాత**

పి నారాయణ సార్ ఒక చరిత్ర నిర్మాత. నక్సలైట్ ఉద్యమం తొలి స్థానిక తొలి నాయకత్వంగా ప్రసిద్ది చెందారు. పల్లెల్లో వేలాది పల్లె వాసుల్లో విద్యావంతుల్లో, పౌరహక్కుల ఉద్యమ నిర్మాతల్లో వారి జ్ఞాపకాలు, చేసిన ఉద్యమాల జ్ఞాపకాలు చెరిగి పోనివి. ఆయన అడుగు జాడలలో నడిచిన రైతుకూలీ లు, యువతరం వారి ధైర్యాన్ని చూసిన ప్రజలు భూస్వాములు, ఉద్యమ సీనియర్ నాయకత్వం మరిచి పోలేరు.

వర్గ శత్రు నిర్మూలనతో ప్రారంభించి పండుగ నారాయణ సార్ వర్గ శత్రు నిర్మూలనతో అనేక సంఘటనల్లో ప్రత్యక్ష గా పరోక్షంగా పాల్గొనడం .. మొదలు కొని ఎమర్జెన్సీలో రహస్య జీవితం గడిపి ఎమర్జెన్సీ తరువాత జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడంతో బహిరంగ ప్రజా ఉద్యమాల నిర్మాణంలో తల మునకలయ్యారు. విద్యార్థుల యువకుల విలేజ్ క్యాంపెయిన్‌తో జగిత్యాల పల్లెలు భూస్వాములకు వ్యతిరేకంగా కదిలాయి. 1978 జులై 17 ఏర్పాటు చేసిన రైతుకూలీ సంఘం మహాసభ జగిత్యాల జైత్రయాత్రగా ప్రసిద్ది పొందింది. దాని వెనక ఉన్న నిర్మాతల్లో పి నారాయణ ప్రముఖులు. జగిత్యాల జైత్రయాత్రతో జగిత్యాల సిరిసిల్ల తాలూకాలు కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటింపబడ్డాయి.

**నాకు స్ఫూర్తి నిచ్చిన వాడు**

నేను విప్లవోద్యమంలోకి రావడానికి స్ఫూర్తి నిచ్చిన పి నారాయణ మా చినమామ అల్లుడు. సడ్డకుడుగా పరిచయం. మా శ్యామల మేనత్త కొడుకు. మాకు 1973లో పెళ్లయ్యాక సెలవుల్లోనారాయణతో అనేక చర్చలు జరిగాయి. అలా భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాల పట్ల ఆకర్షితుడినయ్యాను. పౌరహక్కుల నాయకుడు జాప్ లక్ష్మారెడ్డి గారు నారాయణ సాహసాలను శత్రువు నుండి తృటిలో తప్పించుకున్న సంఘటనలను చెప్పి ప్రశంసిస్తుంటే వాడు.

**నారాయణ వాస్తవికత దృష్టి**

జగిత్యాల జైత్రయాత్ర జరిగిన ఉత్సాహంతో పార్టీ అగ్ర నాయకులు ఉత్తర తెలంగాణ, అటుతర్వాత దండకారణ్యం గెరిల్లా జోన్ ప్రతిపాదించారు. నారాయణ పల్లెలో పుట్టి పల్లెలో పెరిగా డు. నారాయణ గారిది వాస్తవిక దృష్టి. దొరలు గుంజుకున్న భూములతో సహా భూములు ఇప్పిస్తామని జగిత్యాల సభకు రమ్మని పిలుపు విని వచ్చిన రైతు కూలీలు వారు. అందువల్ల ప్రజల చైతన్యంలో అంత సీన్ లేదని, భూములు పంచుతామంటే ఆశతో వచ్చిన ప్రజలని స్థానిక ఎన్నికల్లో పాల్గొని మన శక్తి బలం సమకూర్చుకోవాలని ఆశించారు.

అందుకు పెద్దమామ చెన్న రాజగంగారాం నాయకత్వంలో 1962లో సాగించిన ఉద్యమాలతో ఊరి దొర పారిపోయి అదిలాబాద్‌లో స్థిరపడి అక్కడే చనిపోయాడని గొప్ప పోరాట స్ఫూర్తి. ఆ కాలంలోనే దొరల ను ఎదిరించి ఒక బీసీని సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఇలానే పల్లెలన్నిటా ఈ సామాజిక పరిణామాలు, స్థానిక అధికార మార్పిడి జరగాలని నారాయణ పార్టీ ముందుంచారు.

పార్టీ అగ్ర నాయకత్వం స్థానికేతర నాయకత్వం. ఈ చరిత్ర పరిణామం అర్థం చేసుకోలేదు. వారు గెరిల్లా జోన్ , ఎన్నికల బహిష్కరణ లకు ప్రాధాన్యత నిచ్చారు.. భిన్నాభిప్రాయాలు గల నారాయణ సీనియారిటీ ను కాదని ఇతరులకు నాయకత్వం అప్పగించడంతో కినుక వహించారు. అనేక కేసుల కారణంగా జైలు జీవితం గడిపి 1984 ఫిబ్రవరి లో బయటకు వచ్చారు

**పార్టీ వదిలినా పాత పగలు పోలేదు.**

పార్టీ వదిలినా కేసులు కొట్టేసినా భూస్వాముల పాత పగలు పోలేదు. ఎపుడు ఎవరు చంపుతారో తెలియదు. రహస్య జీవితమే అనివార్యం అయింది. కుటుంబం ను తీసుకొని నారాయణ హైదరాబాద్ చేరుకున్నారు. సిటీ బస్ కండక్టర్‌గా కుశాయి గూడ బస్ డిరోలో మూడో నెంబర్ రూట్ పై పని చేసి రిటర్ అయ్యారు.

**తిరిగి పల్లెకు చేరిన నారాయణ కుటుంబం**

సిటీలో ఉండి సాధించింది లేదు. సంపాదించింది లేదు అని కొన్నాళ్లకు తిరిగి స్వంత ఊరుకు చేరుకున్నారు. ఆయన ఉద్యమాన్ని వదిలినా, ఆయన ఆశయాలకు భిన్నంగా ఉద్యమం సాగినా ఆయనపై భూస్వామ్య, పాలక వర్గాల నిర్బంధాలు కొన సాగుతూనే వచ్చాయి. జగిత్యాల జైత్ర యాత్ర చరిత్రలో నిలిచి వున్నంత కాలం ఆయన పేరు నిలిచి వుంటుంది. ఆయన అమర వీరుల జాబితాలో లేక పోవచ్చు. కాని నేటి పీపుల్స్ వార్ మావోయిస్టు పార్టీకి తొలి విత్తనాలు వేసి చరిత్ర సృష్టించిన కార్య కర్తగా నాయకుడిగా నారాయణను చరిత్ర గుర్తుంచుకుంటుంది. నారాయణ గారు అనుకున్న తీరులో ఉద్యమాలు సాగితే గ్రామ స్వరాజ్యం, స్థానిక పాలన , బహుజన సామాజిక అధికార మార్పిడి ఎపుడో జరిగి వుండేదని ఆయన అభిమానులు ఇప్పటికీ భావిస్తుంటారు. స్థానిక పరిస్థితులు తెలియని స్థానికేతర నాయకత్వం వల్ల తెలంగాణ దశాబ్దాలుగా నిర్బంధాల కింద నలిగి పోయిందని కొందరు సీనియర్లు భావిస్తుంటారు.

తనదైన చరిత్ర నిలుపుకున్న స్వంత ఆలోచనలు స్వంత వ్యక్తిత్వం గల పి నారాయణ సార్ జగిత్యాల జైత్రయాత్ర చరిత్రలో ఉన్నంత కాలం చరిత్రలో నిలిచి వుంటారు.



**బి.ఎస్ రాములు**
సామాజిక తత్వవేత్త, యుగకర్త
తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్
8331966987

# అంతర్జాతీయ పెట్టుబడిలో యుద్ధాలు



నాన్నా చాక్లెట్ కావాలి అని పిల్లలు మారాం చేసినట్లు నేడు అసంఖ్యాకమైన ప్రజలు యుద్ధం కావాలి అని మారాం చేసినట్లు తెలుస్తోంది. అదేదో యుద్ధం ఒక బతుకమ్మ పండుగలాగా, ముంబై లోని వినాయక చవితి పూజలాగా, బెంగాల్ లోని దుర్గాపూజ లాగా వీరికి కనిపిస్తుంది. పరిస్థితి ఎక్కడికి నడిచిందీ అంటే యుద్ధం చెయ్యాల్సిందే అని పట్టుపట్టిన వారు అదేదో దేశభక్తులు అయిపోయినట్టు, అలా వద్దని మాట్లాడేవారు ఈ దేశంలో నివసించడానికి అర్హత లేని వారైనట్టు చూశాం. ఈ పిచ్చి ఎంతవరకు ముదిరిందీ అంటే సీజ్ ఫైర్ పట్ల అసంతృప్తితో ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ మీడియాతో మాట్లాడుతున్న పెద్ద పెద్ద అధికారుల్ని సైతం ట్రోల్ చేసినట్లు తెలుస్తోంది.

యుద్ధం కావాలీ అంటే రాదు. వద్దంటే ఆగిపోదు. ప్రతి యుద్ధానికీ, అంతర్జాతీయ పెట్టుబడికీ మధ్య అవినాభావ సంబంధం ఉంది. ఆయుధాల ఫ్యాక్టరీల కుతంత్రాలు ఉన్నాయి. ప్రపంచీకరణ ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ తన అవసరాలకు అనుగుణంగా ఆ ఉగ్రవాదాన్ని వాడుకునే అమెరికా సీక్రెట్ ఏజెంట్ల హస్తం ఉంది. ఒసామా బిన్ లాడెన్ ను పుట్టించింది అమెరికా. పెంచి పోషించింది అమెరికా. చిరునామా లేకుండా చేసిందీ అమెరికా. ఎప్పుడు ఏది అవసరం అనుకుంటే అదే చేస్తాయి ఈ దేశాలు. కథకు స్క్రీన్ ప్లే అలానే అల్లుతాయి.ఈ కథ మధ్యనే ఇంటర్వెల్ లో ఇరాక్ ను శిథిలం చేసేసే పన్నాగం ఉంది. తమ ఆదేశాలకు ఎదురు తిరిగిన సద్దాం హుస్సేన్ ని అణ్వాయుధాలు నిల్వ చేస్తున్నాడనే సాకుతో చంపేసింది. ఇంతవరకూ ఆ దేశంలో అణ్వాయుధాలు ఎవరికి కనిపించాయో మనకు తెలుపలేదు.

**వీర మరణాల అసలు రూపం**

Wilfred Owen, తన Send Off కవితలో రాస్తాడిలా....A few, a few too few for drums and yells అని. నేడు యుద్ధం కోరే ప్రజలు ఉన్నట్టు ఆ రోజు కూడా మొదటి ప్రపంచ యుద్ధం ముందు పాలకవర్గం అలాంటి సమూహం తయారు చేసుకుంది. వారి కోసం ఓవెన్ రాస్తాడు. యుద్ధం తర్వాత మనం విజయభేరీలు మోగించినప్పుడు ఒక్క సైనికుడు కూడా కనిపించడు. సైనికుల 'వీర మరణం' అని మనం మాట్లాడే మాటల్లో పచ్చి నిజాలను చూపిస్తాడు ఓవెన్ తన వాక్యాల్లో. FUTILITY అనే మరో పద్యంలో యుద్ధంలో మరణించిన సైనికుడి దయనీయమైన పరిస్థితిని చూపిస్తాడు. వీర మరణాల నిజ స్వరూపం చూపిస్తాడు. రెండు భయంకరమైన యుద్ధాలు చూశాం. వాటి మధ్య చిన్న చిన్న యుద్ధాలు చూశాం. ఆటంబాంబు హిరోషిమా మీద టెస్టింగ్ కూడా చూశాం. అసలు, పరమాణు బాంబు హిరోషిమా మీద టెస్టింగ్ చెయ్యడానికి మూల కారకుడు జనరల్ మ్యాక్ ఆర్థర్ ఆ బాంబు చూపిన విధ్వంసం చూసి చలించిపోయాడు. The supreme value of human life and human dignity has been forgotten అని వాపోయాడు. అంత పెద్ద సైన్యాధికారి ఈ యుద్ధాల గురించి, బాంబుల గురించి బాధ పడుతుంటే మనకు యుద్ధం మీద అంత ప్రేమ ఎలా పుడుతుందో? చదువులేని వారి మాటలు అటుంచి బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు చేస్తున్న వారే ఇలా భావిస్తున్నారూ అంటే వీరికి సరయిన చదువు మనం అందించలేక పోయామా? అనే సందేహం వస్తోంది.

పరమాణు బాంబు తయారీ వెనుక ఉన్న సైంటిస్టులకు ఆ విధ్వంసం చూసి ఎన్నో రోజులుగా నిద్ర పట్టలేదు. చలించిపోయారు. ఏం చేశాం మేం! మా మేధస్సు ఇంత వినాశనానికి వాడుకున్నామా! అయ్యో! అని రోదించారు. ఆ రేడియేషన్ ఆ రోజుతో పోలేదు. నేటికీ అక్కడ ప్రజలు రేడియేషన్ ప్రభావంతో నలిగిపోతున్నారు.

ఇది ఆ రోజు చరిత్ర. కానీ, చరిత్ర నుండి మనం నేర్చుకోం. యుద్ధం నుండి సైనికులు బోర్డర్ దగ్గర ఉండి కాపలా కాస్తున్నారు అనేది పాత కాన్సెప్ట్. నేడు యుద్ధం రూపురేఖలు మారిపోయాయి. మిస్సైల్ మన తలమీద పడుతుంది.మన నగరం మీద పడుతుంది. మన హాస్పిటల్లో పడతాయి. మనం ఎంతగానో ప్రేమించే మన పిల్లలు రేపటి పరీక్ష కోసం బాగా చదివి పడుకొని ఉంటే వేకువజామున మన ఇంటిమీద పడతాయి. పరీక్షలో రాస్తూ కనిపించే పిల్లలు శ్మశానంలో కనిపిస్తారు. అత్యంత మానవ విషాదం నగరాల్లో నాట్యమాడుతూ విలయ తాండవం చేస్తుంది. వేలకోట్ల ఆయుధాలు పాతవి చెల్లుతాయి. పాత ఫోన్ ఎక్చేంజ్ లో పెట్టి కొత్తవి అప్ డేటెడ్ ఫోన్లు మనం కొనుక్కొనే లాగానే కొత్త ఆయుధాలు కొనుగోలు జరుగుతుంటాయి. అంతర్జాతీయ పెట్టుబడికి మంచి నవ్వుల పంట. ఇలాంటి శ్మశాన భూముల కోసం మనకెందుకు తాపత్రయం?

**పాలస్తీనా విషాదం**

పాలస్తీనాలో నేడు ఇలాంటి మానవ విషాదమే రోజూ కనిపిస్తోంది. గత 13 మే నాడు యూరోపియన్ గాజా హాస్పిటల్ మీద ఇజ్రాయిల్ దాడి చేసింది. 35 మంది చనిపోయారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు.అందులో నలుగురు జర్నలిస్టులు కూడా ఉన్నారు. హాస్పిటల్ విద్యుత్తు, ఆక్సిజన్ సేవలు నిలిపివేసింది. ఫలితంగా అసంఖ్యాకమైన రోగులు కష్టాలు పడుతున్నారు.ఇది ఒక్క సంఘటనే కాదు. ఇంతకు ముందు కూడా అల్ షిఫా మెడికల్ కాంప్లెక్స్, నాసిర్ మెడికల్ కాంప్లెక్స్ మీద కూడా దాడులు చేశారు. ఇజ్రాయెల్ 582 రోజుల మారణహోమంలో 12 వేల 400 మంది మహిళలు చనిపోయారు. ఇందులో 7920 మంది తల్లులు ఉన్నారు. అందులో గర్భిణీ స్త్రీలు ఉన్నారు. ఇజ్రాయిల్ గాజాలోకి మందులు కూడా రానివ్వడం లేదు. రొట్టెలు చేసుకోడానికి పిండి దొరకడం లేదు.ఒక బ్రెడ్ ముక్క కుటుంబం మొత్తం పంచుకుంటున్నారు. ఇంతకంటే మానవ విషాదం ఇంకా ఏం ఉంటుందని? PB Shelley,Wilfred Owen నేడు ఉంటే ఇంకెన్ని హృదయాలను కదిలించే కవితలను రాసి ఉండేవారో. నేడు మనుషుల్లో ఇంత కసి,ఇంత హింస ఎలా వచ్చింది? ఇంత ద్వేషం ఎలా పుడుతుందో! ఇదంతా వ్యక్తిగతం మాత్రమే కాదు. వ్యవస్థాగతం కూడా.

**ఆయుధాల పరీక్షకు ఓ నేల అవసరం**

యుద్ధాలు నాయకులకు అవసరం. అంతర్జాతీయ పెట్టుబడికి అవసరం. ఆయుధాల ఫ్యాక్టరీలకు అవసరం. బేటిల్ టెస్టెడ్ గ్రౌండ్ ల కోసం ఒక నేల అవసరం. ఆ నేలలో ప్రజలు ఏ బాంబులతో ఎలా చనిపోతారో రీసెర్చి అవసరం. ఏ మిస్సైల్ తో ఎంతమందికి చంపవచ్చు? ఏ మిస్సైల్ ఎంతమందిని ఎలా కాటేస్తుంది? బేటిల్ టెస్ట్ అవసరం. ఆ టెస్ట్ రిజల్ట్ చూపించి Weapons Fairsలో కస్టమర్స్ కి కాన్ఫిడెన్స్ పెంచడం అవసరం.

**ఈ బిజినెస్ మానవ ప్రాణాలతో...**

ఇదిగో ఈ బాంబు పాలస్తీనాలో ఇంతమందిని చంపింది. ఇదిగో ఈ బాంబు యూక్రెయిన్ లో ఫలానా సమయంలో ఇంత మందిని చంపింది. మన బ్లడ్ రిపోర్ట్ లాగానే, మన ఎక్స్ రే రిపోర్ట్ లాగానే బేటిల్ టెస్టెడ్ రిపోర్ట్ లు కూడా బాంబుల ప్యాకింగ్ బ్రోచర్ లో ఉంటాయి. Just a business.. With lives... With precious human lives.... Irrespective of their religion, nationality and caste. మతాలూ, కులాలూ అని మనం వాదించుకుంటాం. కానీ, బాంబులు అమ్ముకునే దేశాలకు వీటితో పని లేదు. వాటి అమ్మకాలు జరిగితే చాలు. ఎక్కువేసి సంఖ్యలో చస్తే చాలు. వీరి ఆజ్ఞలు జీ హుజుర్ అని వింటూనే ఉంటే సరే.. లేకపోతే, బంగ్లాదేశ్ పరిస్థితి నెలకొంటుంది.ఇటు సీజ్ ఫైర్ ప్రకటన.అటు, అమెరికా పాక్ కి ఏడువేల కోట్ల రూపాయల ఐ.ఎం ఎఫ్ అప్పు మంజూరు చేసింది. మనం మతాలూ, మతాలూ అని కొట్టుకుంటాం. ద్వేషంతో ఊగిపోతాం. కానీ, అమెరికా, ఇజ్రాయిల్, ఫ్రాన్స్, రష్యాలకు ఈ మతాలతో పనిలేదు. తమ అప్పులు తీసుకునే దేశాలు కావాలి. ఆ అప్పులతో మరలా తమ ఆయుధాలను కొనాలి. అందుకోసం సామాజిక, రాజకీయ భావజాలం తమకు అనుకూలంగా మలచాలి. ఎస్ బాస్ అనే దేశాలు సురక్షితంగా ఉండాలి. యుద్ధాలు కొనసాగించే వర్గానికి ఒక కథ కావాలి.ఒక స్క్రీన్ ప్లే కావాలి. దర్శకత్వం కావాలి...ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా..



**కేశవ్**
ఆర్థిక సామాజిక విశ్లేషకులు
9831314213

# అర్థం చేసుకుంటారా?



అతని గూర్చి నాకేమీ తెలీదు.అతన్నెప్పుడూ చూడలేదు నాలాగా, నాలాంటి లక్షలాదిమంది ఉద్యోగుల్లా నెలకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ, భార్యాబిడ్డలతో సుఖప్రదమైన జీవితాన్ని మాత్రం ఎందుకు కోరుకోలేదో....

ఇల్లు కట్టాలని,చిట్టీలు వేయాలని, కట్నం పేరుతో లక్షల రూపాయలు అడుక్కోవాలని అతను ఎందుకు అనుకోలేదో... పైగా, డాక్టర్ కదా, లక్షల రూపాయల సంపాదించుకునే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దారిని ఎందుకు ఎంచుకోలేదో... మనుషులకు కాకుండా మొత్తంగా వ్యవస్థకే వైద్యాన్ని చేయాలనుకున్నాడు కాబోలు.


నూనూగు మీసాల వయసులో, ఫేస్బుక్ చాటింగ్లో, instagram రీల్స్ లోనో, భావ కవిత్వంలోనో మునకలు వేయకుండా టాలీవుడ్ బాలీవుడ్ హీరోల, హీరోయిన్ల, మోజులో పడి సినిమా టికెట్ల కోసం దొబ్బు లాడకుండా, సూర్యోదయం లాంటి గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని ముళ్ళబాటలో నడవాలని ఎందుకు అనుకున్నాడో.. వేళకి పిడికెడు బువ్వ కూడా దొరకని,గుక్కెడు నీళు దొరకని, కంటినిండా నిద్రయినా రాని విలాసవంతమైన విప్లవకర జీవితాన్ని ఎందుకు ఉంచుకున్నాడో... తల్లికి, తండ్రికి మిత్రులకు, బంధువులకు అయినవాళ్ళకి, కానీ వాళ్లకు దూరంగా ఉండే, ఇంత కఠినమైన దారిని ఎంచుకున్నాడు అంటే అతడు ఎంత చైతన్యవంతుడై ఉండాలి!

ఈ దేశాన్ని, పేద ప్రజానీకాన్ని,దిక్కులేని దళితుల్ని, ఆదివాసుల్ని, మహిళల్ని, ఎంతగా ప్రేమించి ఉంటాడు. ప్రజలను అణిచిపెట్టే, ఆకలికి అల్లాడిపోయే లా చేసే, నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం, సమయానికి ఉపాధి. మెజారిటీ జనాలకు ఇప్పటికీ అందివ్వలేని ఈ వ్యవస్థను తన హృదయంతో ఎంతగా ద్వేషించి ఉంటాడు. ఆ ద్వేషంలో నుంచే, ఈ దేశాన్ని ఎంతగా ప్రేమించి వుంటాడు. దేశభక్తి అంటే సరిహద్దు అవతల దేశాలను ద్వేషించడమని, రెండు దేశాల మధ్య జరిగే యుద్ధమని, ఎవరు ఎడిట్ చేయలేని భావోద్వేగంలో బతికే ఉడుకు నెత్తురు పిల్లలు, వయసు మళ్ళిన క్షుద్ర వృద్ధులు, దేశభక్తి అంటే దేశంలోని మనుషులను ప్రేమించడమేననీ వాళ్ళ కడుపులు నింపడమే,వాళ్లకు ఒంటినిండా బట్ట ఇవ్వడమే, వాళ్లకు చదువులు, వైద్యము, ఉపాధి ఇవ్వడమే. ముఖ్యంగా ఈ దేశ వనరుల్ని, సహజ సంపదలని, ఈ దేశానికే తప్పా మరొకరికి ధఖలు పరచడం కాదని,అదే అసలు దేశభక్తి అనే స్పృహ లేని, విద్వేషం నిండుకున్న గాలిని పిలుస్తున్న ఈ మనుషులు, అతన్ని, అతనిలాంటి మనుషుల్ని అర్థం చేసుకుంటారా....?

(కర్రెగుట్ట మృతుల్లో ఒకరు)

**by SuryaChandra DG**

# జర్నలిస్ట్ అంతరించిపోతున్నాడా?



ఈ సమాజంలో జర్నలిస్టులు అంతరించిపోతున్నారా?... గొంతెత్తి సత్యాలు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోతుంది.. ఎక్కడైనా అన్యాయం జరిగిందని తెలిసి దాని ఖండించిన గొంతుని నొక్కేయడం జరుగుతుంది .. ఎ పార్టీ ప్రభుత్వం నడుపుతుందో దానికి వత్తాసు పలికితేనే ఒక జర్నలిస్ట్ కాలం గొంతు నడుస్తుంది లేదంటే తనికి కళ్ళెం వేసేస్తారు... సత్యం పలికే ఆ చానల్ ను బాన్ చేసేస్తారు.. ఇలాంటి సమయంలో నిజమైన జర్నలిస్టులు యూట్యూబ్ ఛానల్ ను ఆసరా చేసుకొని వారి గొంతుని ప్రజల దాకా తీసుకుని వెళుతున్నారు... మా మీద ఎన్ని ఫేక్ కేసులు పెట్టినా మా కలం గొంతుని ఆపలేరు అని నిరుపరిస్తున్న వారికి హాట్స్ ఆఫ్.. జర్నలిస్ట్ అంటే అన్యాయాలకు వ్యతిరేకంగా కలం తో పోరాడేవారు... ఒకప్పుడు బస్సు లో న్యూస్ ఎన్వలప్ పంపిస్తే ఒక్క రోజు తరువాత అది పేపర్ లో వచ్చేది..అలాంటి రోజులనుండి ఇప్పుడు ఫోన్ లో న్యూస్ పంపే యుగంలో లో మనమున్నం కానీ అప్పటి జర్నలిస్టులు సత్యం పలికే వారు... అన్యాయాలను ఎదురించేవారు ఎవరికి వారి కాలాన్ని అమ్మే వారు కాదు..ఇది మారాలి ఫేక్ న్యూస్ చానల్స్ సంచలనం కోసం సృష్టించిన సూత్రాల ఆధారంగా చెప్పే న్యూస్ చానల్స్ నుండి మనల్ని మనం రక్షించుకోవాలి... నిజమైన జర్నలిస్టులను ఆదరించాలి...

**ఎండి మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు, 9951865223

## ఉత్తరం ఉనికి?

నాడు ఉత్తరం
మనిషి జీవితంలో
అంతర్భాగంగా
అలరారింది
నేడు సెల్ఫోన్ రాకతో
ఉత్తరం అంతర్ధానమైంది

ఉత్తరం ఒక హృదయం
నుండి సుఖదుఃఖాలను
రెండో హృదయానికి
అందించే దూతగా
నిలిచింది

సంతోషాలను ఆనందాలను
భావాలను అనుభూతులు
ఆలోచనలను సుఖ
శాంతులను సుఖ దుఃఖాలను
ఒక చోటు నుండి మరో
చోటికి
తీసుకు వెళుతుంది

ఆత్మీయ క్షేమ
సమాచారాన్ని
ప్రేమానురాగాలను
మోసుకొస్తుంది
స్మార్ట్ ఫోన్ రాకతో
ఉత్తరాలు ఉనికిని
కోల్పోయాయి

వాట్సప్' ఫేస్బుక్
ఈమెయిల్ వీడియో
కాల్స్ రాజ్యమేలుతున్నాయి
కమ్యూనికేషన్స్ విప్లవం
డిజిటల్ ప్లాట్ ఫామ్ లు
ఏర్పడి ఉత్తరం ఉనికిని
కోల్పోయింది

నాటి స్వాతంత్ర
ఉద్యమంలో
ఉత్తరం ప్రభావశీల
పాత్ర పోషించింది

నెహ్రూ జైలు నుండి
రాసిన ఉత్తరాలు
చదివిన ఇందిరా గాంధి
బ్రిటిష్ ఆకృత్యాల పట్ల
అవగాహన పెంచుకొని
సమర్థ ప్రధానమంత్రిగా
విధి నిర్వహించి దేశ
ఉన్నతికి పాటుపడింది

ఉత్తరం మనసులోని
మాటలను వెలుగులోకి
తెచ్చేది పలు జాతీయ
సామాజిక సంస్కరణ
ఉద్యమాల్లో ఉద్యమ
నాయకులు రాసిన లేఖలు
కార్యకర్తల కార్యాచరణకు
కరదీపికలుగా నిలిచి
ఉద్యమానికి దిశ
దశను నిర్దేశించాయి

విదేశాల్లో ఉన్న వ్యక్తి
ఉత్తరం రాస్తే వీధి
వారందరు చదివి
ఆనంద పడేది
ఊరంతా ఉత్తరంలోని
విషయాలు చెప్పుకుంటూ
సంతోషంగా సందడిగా
రోజులను గడిపే వారు
ఉత్తరంలోని కబుర్లన్ని
చదివితే మనసు ఉద్వేగ
భరితమయ్యేది
ఫ్రెండ్ డియర్ అని
సంబోధిస్తూ రాసిన లేఖ
ఫ్రెండ్ వచ్చి పిలిచినట్లే
ఉండేది

అబ్బాయి? అని సంబోధిస్తూ
నాన్న రాసిన ఉత్తరం చదివితే
స్వయంగా నాన్న పిలిచినట్లె
ఉండేది
అరే బుజ్జి ?చిన్నోడా? అని
సంబోధిస్తూ అమ్మ రాసిన
ఉత్తరం చదివితే అమ్మే
స్వయంగా దగ్గరకు
వచ్చి బుజం తట్టినట్లు
ఉండేది

అమ్మా "నాన్నకు 'బాబాయి
మామయ్య చిన్నమ్మ పెద్దమ్మ
అక్క' చెల్లికి' అన్న' తమ్ముడికి
మిత్రునికి 'క్లాస్ మేట్ కు
కబుర్లు చెబుతూ ఉత్తరం
రాద్దాం.
ఉద్వేగ భరిత ఉత్సాహన్ని
పంచుకుందాం
నాటి అనుభూతులను
నేటి తరంతో పంచుకుందాం

మనసుల మజిలీలు
మరోసారి గుర్తు చేసుకుందాం
ఉత్తరం సాక్షిగా మనసుల
అనుబంధాలకు నూతన
ఒరవడిని సృష్టిద్దాం

ఆత్మీయుల స్నేహితుల
బంధువుల మధ్య ఉత్తరాన్ని
ఒక వారధిగా నిలుపుదాం
మనసుల మధ్య దూరం
తగ్గిద్దాం
సౌహార్ద్రత సౌభ్రాతృత్వ
సంస్కృతి బలోపేతానికి
ఉద్యమిద్దాం

**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక, అధ్యయన వేదిక
కరీంనగర్ 9440245771

# యుద్ధ విరమణ నిర్ణయంపై సర్వత్రా విమర్శల జడివాన



భారత్-పాకిస్తాన్ మధ్య ఇటీవల సైనిక ఉద్రిక్తతలు, మే 10, 2025న కాల్పుల విరమణతో ముగిసినప్పటికీ, ఈ నిర్ణయం చుట్టూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, స్పష్టమైన సైనిక ఆధిపత్యం చాటిన భారత్, విజయం సాధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడం వివాదాస్పదమైంది. ఈ నిర్ణయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనవసర జోక్యం, ఆయన చేసిన అసందర్భ వ్యాఖ్యలు భారత ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శల తాకిడికి దారితీశాయి.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం అసాధారణ పటిమతో ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. పాకిస్థాన్ యుద్ధ సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీసిన ఈ ఆపరేషన్, భారత్‌ను ఆధిపత్య స్థానంలో నిలిపింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లు, మిసైళ్లు నాశనమయ్యాయి. ఈ నేపథ్యంలో, మోదీ సర్కార్ అనూహ్యంగా కాల్పుల విరమణకు అంగీకరించడం ఆశ్చర్యం కలిగించింది.ముఖ్యంగా ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో కాల్పుల విరమణను తానే సాధించానని, భారత్-పాక్‌లు తన మాట విన్నాయని పొందే,పదే ప్రకటించడం మోదీ వ్యక్తి గత ఇమేజ్ ను నువ్వులపాలు చేసింది. భారత విదేశాంగ విధానాన్ని ప్రశ్నార్థకం చేసింది. ఈ వ్యాఖ్యలు, 1972 సిమ్లా ఒప్పందాన్ని ఉల్లంఘించేలా మూడో పక్ష జోక్యాన్ని సూచిస్తాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేశారు.

జాతీయ మీడియాలో, మోదీ నిర్ణయం బలహీనతగా చిత్రీకరించబడుతోంది. నమస్తే తెలంగాణ, విశాలాంధ్ర వంటి పత్రికలు, భారత్ సైనిక విజయం సాధిస్తున్న సమయంలో ట్రంప్ ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించాయి. గోదీ మీడియా, బీజేపీ, ఆరెస్సెస్ వాట్సాప్ యూనివర్సిటీ ,సోషల్ మీడియా గ్రూపులు మోదీ ఇమేజ్ ను సామాన్య ప్రజల్లో సైతం చొచ్చుకొని పోయేలా బాగా హైప్ ను క్రియేట్ చేశాయి. గత దశాబ్ద కాలంగా మోదీని ఇంద్రుడు, చంద్రుడు, "విశ్వ గురువు" అంటూ పొగడ్తలతో ముంచెత్తాయి. అంతర్జాతీయంగా, 'బీబీసీ', 'ఒన్‌న్యూస్‌బీడీ' వంటి సంస్థలు ట్రంప్ మధ్యవర్తిత్వం భారత్‌ను ఇరకాటంలోకి నెట్టిందని విశ్లేషించాయి. ట్రంప్ కాశ్మీర్ సమస్యలో మధ్యవర్తిత్వం ప్రతిపాదించడం, భారత్ ముఖ్యంగా భారత ప్రధానమంత్రి హోదా లో దాన్ని దృఢంగా, స్పష్టంగా తిరస్కరించి మాట్లడలేక పోవడం విమర్శలను మరింత తీవ్రతరం చేసింది. సోషల్ మీడియాలో, నెటిజన్లు మోదీ నిర్ణయం భారత ఇమేజ్‌ను దెబ్బతీసిందని, బీజేపీ (మోదీ) అమెరికా(ట్రంప్) ఒత్తిడికి తలొగ్గినట్లే నని, భారత ప్రతిష్ఠను దిగజార్చేలా మోదీ మోకరిల్లటం భారత ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. భారత సైనిక వీరోచిత పోరాటాన్ని మసక బారేలా ఈ అర్ధంతర యుద్ధ విరమణ నిర్ణయం నీరుగార్చింది.

బీజేపీ, ఆరెస్సెస్, భజరంగ్ దళ్ వంటి సంస్థల నుంచి, వ్యక్తిగతంగా మోదీ అభిమానులు నుండి కూడా ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మొత్తానికి ఈ నిర్ణయంపై భారత దేశంలో ఏ వర్గమూ సమర్థించేలా లేదు. చావు దెబ్బ తిన్న పాకిస్తాన్ ప్రజలు ఉత్సాహంగా వీధుల్లో ఊరేగింపు చేసుకుంటున్నారు. అన్ని విధాలా మన సైనికులు పైచేయి సాధించినా... ఈ నిర్ణయంతో ప్రజల్లో నిరాశ, నిస్పృహ, నిస్సత్తువ ఆవరించింది.

బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ వంటి సంస్థల నుంచి కూడా అసంతృప్తి స్వరాలు ఉచ్ఛ స్థాయిలో వినిపిస్తున్నాయి. ఈ సంస్థలు దీర్ఘకాలంగా ఉగ్రవాదంపై, పాకిస్థాన్ పై గట్టి వ్యతిరేక వైఖరిని కలిగి ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్‌ను జాతీయ గర్వంగా కొనియాడిన ఈ సంస్థలు, కాల్పుల విరమణ నిర్ణయాన్ని జీర్ణించుకోలేక పోతున్నాయి. సోషల్ మీడియాలో బీజేపీ అనుకూల ఖాతాల (గోది మీడియా) నుండి 'మోదీ నిర్ణయాన్ని' తక్కువ స్వర స్థాయిలో సమర్థిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ కార్యకర్తలు ఈ నిర్ణయం జాతీయవాద భావనలకు విరుద్ధమని భావిస్తున్నారు.తమ అధికార పత్రికలో కూడా ఇదే భావం వ్యక్తం చేశారు. కొందరు ఈ నిర్ణయం బీజేపీ "జింగోయిజాన్ని" బలహీన పరుస్తుందని, దీర్ఘకాలంలో రాజకీయంగా నష్టం కలిగిస్తుందని హెచ్చరిస్తున్నారు.

మోదీ నిర్ణయం వెనుక దౌత్యపరమైన ఒత్తిళ్లు, ఆర్థిక సంబంధాలు, అంతర్జాతీయ ఒప్పందాలు కారణమై ఉండవచ్చు. ట్రంప్ వాణిజ్య బెదిరింపులు, అమెరికాతో వ్యాపార సంబంధాలు ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించాయి అని విశ్లేషకులు అంటున్నారు. అయితే, ఈ నిర్ణయం సైనిక విజయాన్ని దౌత్యపరమైన రాజీ గా మార్చిందని, భారత్ బలమైన స్థితిని చేజేతులా వదులు కుందని విమర్శలు వస్తున్నాయి. మోదీ తన ప్రసంగంలో ఉగ్రవాదంపై గట్టి వైఖరిని పునరుద్ఘాటించినప్పటికీ, ట్రంప్ జోక్యాన్ని స్పష్టంగా తోసిపుచ్చలేకపోవడం విమర్శలకు ఆజ్యం పోసింది. ఈ సంఘటన భారత విదేశాంగ విధానంలో కీలక చర్చను రేకెత్తించింది. సిమ్లా ఒప్పందం స్ఫూర్తిని కాపాడుకోవడం, అంతర్జాతీయ ఒత్తిళ్లను సమతుల్యం చేయడం భారత్‌కు సవాలుగా మారింది. మోదీ నిర్ణయం దీర్ఘకాలంలో శాంతిని, స్థిరత్వాన్ని తెస్తుందా ? లేక దేశ ప్రతిష్టకు బలహీనతగా మిగిలి పోతుందా అనేది సమయమే నిర్ణయిస్తుంది.

అప్పటివరకు, ఈ విమర్శలు భారత రాజకీయ, సామాజిక వాతావరణంలో తీవ్ర చర్చనీయాంశంగా కొనసాగుతాయి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
9849328496.

# మేనేజ్‌మెంట్ విద్యతో సమాజంపై సానుకూల ప్రభావం

**మొయినాబాద్, మే 16 (జనం సాక్షి) :** మేనేజ్మెంట్ విద్యలో సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించవచ్చునని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చేర్పరచల్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనకాల గల అరిస్టాటిల్ పీజీ కళాశాలలో సుస్థిర ప్రపంచం కోసం, ఆవిష్కరణ పేరుతో అంతర్జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించారు ఈ సదస్సులో ప్రపంచం నలుమూలల నుండి అకాడమీ పరిశోధకులు పరిశ్రమ నేతలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్పర్సన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సుల పేపర్ ప్రజెంటేషన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత యువతలో ఔశ్యక ఆలోచనలు ధోరణిని పెంపొందించవలసిన అవసరం ఉందన్నారు యువతలో మార్పులు తీసుకురావడానికి అనేక మార్గాలు ఉన్నాయని సూచించారు మేనేజ్మెంట్ విద్యలో భాగంగా చేర్చాలని సూచించారు తద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర ఆవిష్కరణ పై సదస్సు ఎంతో మంచిది అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలలో ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన సదస్సును నిర్వహించిన అరుదైన సంస్థగా అరిస్టాటిల్ బిజి కళాశాల నిలుస్తుందని పేర్కొన్నారు. స్కై లైన్ యూనివర్సిటీ



యూఏఈ స్పీకర్ మహేష్ మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు అవసరాన్ని విశ్లేషించారు పర్యావరణ అనుకూల పరిశ్రమల వైపు యువత నాయకత్వాన్ని తీసుకోవాలని ఆకాంక్షించారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సుకు 296 ప్రజెంట్ సెల్ పేపర్ సమర్పణలు నిర్వహించడం జరిగిందన్నారు విషయ వ్యాప్తిని ప్రస్తావిస్తూ కళాశాలలో చేపట్టిన సుస్థిర, ఆవిష్కరణ కార్యక్రమాల వివరాలను తెలియజేశారు భవిష్యత్‌కి సిద్ధంగా ఉండే విద్య వాతావరణాన్ని నిర్మించడంలో అరిస్టాటిల్ పీజీ కళాశాల కట్టుబడి ఉందని వివరించారు అనంతరం ముఖ్య అతిథుల చేతి మీదిగా సదస్సుకు సంబంధించిన సావినారును ఆవిష్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ శ్రీరాములు మహేష్ అగ్ని. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ మార్కెట్

- వ్యాపారులకు తీరునున్న కష్టాలు
- వనపర్తి జిల్లా ప్రజలకు మహర్దశ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి బ్యూరో, మే 16 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో గల పాత వ్యవసాయం మార్కెట్ యార్డ్‌లో 19.50 కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వచ్చే జూన్ 1 నాటికి షాపులు కేటాయించిన వ్యాపారస్తులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మొత్తం 81 షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు వివిధ రకాల నిత్యవసర వస్తువులు సూపర్ మార్కెట్ వంటి అవసరాల కోసం ప్రజలు వినియోగదారులు ప్రతి ఒక్కటి ఒకే చోట కొనుగోలు చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి వస్తుందని గతంలో పెంచిన షాపుల కిరాయిలు. డిపాజిట్లు. ఎక్కువ మొత్తంలో ఉండడంతో వ్యాపారస్తులు ముందుకు రాలేకపోయారని పెంచిన షాపు ధరలు కిరాయిలు తగ్గించాలని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికారులను కోరడం జరిగిందని అందువల్లనే శుక్రవారం రాష్ట్రస్థాయి మార్కెటింగ్ శాఖ అధికారులు అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ జైన్. డైరెక్టర్ మల్లేశం జిల్లా అధికారి సర్వజిత్ ఇంటికేటెడ్ మార్కెట్ సందర్శించి ఇక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా షాపుల ధరలు ఎక్కువ ఉన్నాయని అందువల్లనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్




ఉపయోగంలోకి రాకుండా నిరుపయోగంగా ఉన్నందున తక్షణమే రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి జూన్ 1 నుంచి లబ్ధిదారులకు టెండర్ల ద్వారా కేటాయించిన అన్ని షాపులు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ బస్టాండ్‌కు దగ్గరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించడం వల్ల చేపలు. మాంసం. కూరగాయలు. నిత్యవసర సరుకులు. ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి రాబోతున్నాయని ఈ షాపులు కేటాయించడానికి మార్గం సుగమం అయిందని ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ జైను. డైరెక్టర్ మల్లేశం. జిల్లా అధికారి సర్వజిత్తు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్‌లైట్ నిర్వహణపై జీహెచ్‌ఎంసీ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ సిటీ, మే 16 (జనంసాక్షి) : వీధి దీపాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. గత నెల ఈఈఎస్ఎల్ ఏజెన్సీ అగ్రిమెంట్ ముగియడంతో మే 1వ తేదీ నుండి వీధి దీపాల నిర్వహణ జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. అందులో భాగంగా నూతన అడిషనల్ కమిషనర్ నియామకం జరిగింది. జోన్ వారిగా స్ట్రీట్ లైట్లు, తదితర సామాగ్రి కొనుగోలుకు చర్యలు చేపట్టారు. రోజువారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది. లైట్స్ బిగించడానికి 17 ఏజెన్సీలను మరో నెలల కొనసాగించడం జరుగుతుంది. వీధి లైట్ల పై వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి రోజువారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 9,000 ఫిర్యాదులు అందగా, 5,800 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఇప్పటి వరకు 50 శాతానికి పైగా ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఫిర్యాదు వచ్చిన 48 గంటల్లో పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మిగిలిన 3,200 ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించేందుకు లక్ష్యంగా కలదు. ప్రజలందరూ తమ ఏరియాలలో వీధి దీపాల సమస్యలను మైజీహెచ్ఎంసీ యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు.

## సీబీఎస్‌ఈ టెన్త్ ఫలితాల్లో లీడ్ విద్యార్థుల ప్రతిభ


**ఖైరతాబాద్, మే 16 (జనం సాక్షి) :** పది సీబీఎస్ఈ ఫలితాల్లో ఈ ఏడాది 125 మంది లీడ్ విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించినట్లు లీడ్ గ్రూప్ సీఈఓ, కో-ఫౌండర్ సుమీత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఇది జాతీయ సగటు కంటే 1.5 రెట్లు ఎక్కువ అన్నారు. 32 మంది విద్యార్థులు 95 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించినట్లు చెప్పారు. తద్వారా జాతీయ సగటు కంటే 2 రెట్లు ఎక్కువ ప్రతిభ కన బర్చారని తెలిపారు. 23 మంది విద్యార్థులు కనీ సం ఒక సబ్జెక్టులో 100 శాతం స్కోరు సాధించారని పేర్కొన్నారు. లీడ్ భాగస్వామి అయిన సెయింట్ ఆంథోనీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ యొక్క ఛైర్మన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ.. దేవర్దేశ్ వైభవి, పూజారి అమర్‌నాథ్, భూషణం సాత్విక్ లు వరుసగా 96, 95, 96 శాతం కంటే ఎక్కువ స్కోర్లు సాధించారని తెలిపారు.

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

- జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, మే 16 (జనంసాక్షి) :** పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయని, జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై, పి, మల్లయ్య , వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై, ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏఎస్సై, మహ్మద్ నాయీముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై, జయన్నలు, ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శు భాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, పదోన్నతి పొందిన ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

## సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

**బషీరాబాద్, మే 16 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలోని కాశీం పూర్, మైల్వార్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా కాశీం పూర్ వరి దాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకువచ్చిన వరి ధాన్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరుగొద్దు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దని తెలిపారు. అదేవిధంగా మైల్వార్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేయగా రైతులు సబ్ కలెక్టర్ తో పేరుకే ప్రారంభం చేశారని,తూకాలు చేయడం లేదని అకాల వర్షానికి వరి ధాన్యం తడుస్తుందని రైతులు ఆవేదనతో అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని,తూకాలు వేసి లోడు చేయడానికి లేబరు రావడంలేదని అధికారులు సమాధానం ఇస్తున్నారని సబ్ కలెక్టర్‌కు



తెలిపారు. సబ్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వెంటనే జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడతానని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వై.వెంకటేష్, ఏపీఎం పద్మారావు, గ్రామ సంగం అధ్యక్షురాలు మంగమ్మ,సిసిలు రాములు, నర్సమ్మ, మైల్వార్ సెంటర్ ఇన్చార్జ్ నరేష్,తదితరులు ఉన్నారు.

# వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలి

- ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు, మే 16 (జనంసాక్షి) :** వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు పట్టణం శివాజీ చౌక్ సమీపంలో నూతనంగా రెటీనా పెయింట్స్ దుకాణం ప్రారంభోత్సవాని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లు దైవంతో సమానమని తెలిపారు. వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. అదేవిధంగా అద్భుతంగా రాణించాలని ఆశీస్సులు అందజేశారు.వ్యాపార యజమాన్యానికి ఆర్థిక శు భాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,



నాయకులు, రెటీనా పెయింట్స్ దుకాణం యాజమాన్యం కన్నమహేశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం

- సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్

**మల్కాజిగిరి, మే 16 (జనంసాక్షి) :** ప్రజల పక్షాన నిలిచి సిపిఐ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిల్ గౌడ్ అన్నారు. శుక్రవారం వినాయక నగర్ సిపిఐ కార్యాలయంలో మండల నాల్గవ మహాసభ రొయ్యల గిరిజ అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు సిపిఐ సీనియర్ నాయకులు కొంగ ప్రభాకర్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభలో సాయిల్ గౌడ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, మహాసభల ద్వారా సిపిఐ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మే 25న ఉప్పల్ మండలంలో ఈసీఐఎల్ పార్టీ కార్యాలయం దగ్గరలో ఫంక్షన్ హాల్లో జిల్లా మహాసభ 400 మంది ప్రతినిధులతో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమ్నేని సాంబశివరావు, సిపిఐ ఎమ్మెల్సీ ఎన్ని కంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ఎస్ బోసు, హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు నెలలో 19, 20, 21, 22 నాలుగు రోజుల పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండల కేంద్రంలో జరగబోతున్నాయని రాష్ట్ర మహాసభలు సుమారు 1000 మంది ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పాల్గొంటారని అన్నారు.



జిల్లాలోని పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి మహాసభలు జయప్రదం చేయాలని సాయిలు గౌడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ్ పాల్గొని మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు స్థలాల కోసం పేదల పక్షాన పోరాటం చేయాలని అన్నారు. అనంతరం జననాట్యమండలి నాయకులు వెంకటాచారి తనదైన శైలిలో పాటలతో ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, సిపిఐ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శిలు కాసర్ల నాగరాజు, అశోక్ కుమార్, సత్యనారాయణ,యాదగిరి, జయ రాములు, ప్రభాకర్, రాములు, వెంకటరమణ, అజీజ్, వెంకటరమణ, లింగం, యూసుఫ్, కలమ్మ, లక్ష్మమ్మ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




**హైదరాబాద్ సిటీ, మే 16 (జనంసాక్షి) :** జాతీయ డెంగ్యు దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ డివిజన్ లో మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద మండల ప్రైమరీ హెల్త్ సెంటర్లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం, హెల్త్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెంగ్యు నివారణ అవగాహన ర్యాలీలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ర్యాలీలో పాల్గొని ప్రజలకు డెంగ్యుపై అవగాహన కల్పించారు. ఇంటి ఇంటికి వెళ్లి డెంగ్యు ముప్పు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి వద్ద నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, వాటిని తొలగించాలని ప్రజలకు చెప్పారు. అదేవిధంగా ప్రతి ఇంటికీ డెంగ్యు నివారణ స్టికర్లు అంటించి, ప్రజల్లో చైతన్యం నింపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. డెంగ్యు నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలాన్నారు.మన ఇంట్లో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అప్పుడే దోమలతో వచ్చే అన్ని వ్యాధులను నివారించగలమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డెంగ్యూ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- చికిత్స కంటే నివారణే ఉత్తమం
- కార్పొరేటర్ సరళ




**ఖైరతాబాద్, మే 16 (జనం సాక్షి) :** దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వ్యాధిని సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అమీర్ పేట డివిజన్ కార్పొరేటర్ సరళ అధికారులకు సూచించారు. చికిత్స కంటే నివారణే ఉత్తమం అని పేర్కొన్నారు. ఈ మేరకు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవా రం సర్కిల్-17 ఖైరతాబాద్ ఎంటమాలజి విబాగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అమీర్ పేట డివిజన్ కార్పొరేటర్ సరళ తో కలిసి అమీర్ పేట గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఉమేష్ చంద్ర చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్ర త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, డా.హేమలతా, స్వప్న, పిహెచ్ఎన్, మరి యమ్మ, హెల్త్ అండ్ మలేరియా సూపర్ వైజర్లు అలీ, ప్రభాకర్, నాగేంద్ర స్టాఫ్ నర్సులు, ఆశలు, ఎంటమాలజి వర్కర్లు, కాలాని వాసులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ రాకెట్‌లో ఆరుగురు అరెస్టు

**మల్కాజిగిరి, మే 16 (జనంసాక్షి) :** ప్రింటర్‌ను ఏర్పాటు చేసుకొని నకిలీ డాక్యుమెంట్లను తయారుచేసి మార్కెట్లో విక్రయిస్తున్న ముఠాను సరూర్ నగర్ పోలీసుల సమన్వయంతో ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసుల సహకారంతో నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నే రెడ్‌మెట్‌లోని రాచకొండ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సరూర్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న సాథ్విక్ ఎంటర్‌ప్రైజెస్ లో నకిలీ డాక్యుమెంట్లు తయారుచేసి అమ్ముతున్నట్లు విశ్వాసనీయ సమాచారం అందంతో పోలీసులు దాడి చేసి వివిధ రకాల నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న అధునాతన ఫోర్జరీ నెట్‌వర్క్‌ను కనుగొన్న పోలీసులను కమిషనర్ అభినందించారు. ఈ ఆపరేషన్‌లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేయగా, మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి పట్టుకోవడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ డినామినేషన్ల 571 నాన్-జ్యుడీషియల్ నకిలీ స్టాంప్ పేపర్లు, 48 నకిలీ జనన ధృవీకరణ పత్రాలు, 11 నకిలీ ఆదాయ ధృవీకరణ పత్రాలు, 5 నకిలీ కుల ధృవీకరణ పత్రాలు, రెండు కంప్యూటర్ సిస్టమ్‌లు మరియు



వివిధ ప్రభుత్వ అధికారులు, నోటరీలకు చెందిన నకిలీ రబ్బరు స్టాంపులతో సహా పెద్ద మొత్తంలో ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించారని తెలిపారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 16 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని పెద్ద అంబర్పేట్ లో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే అందజేయాలని అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులను ప్రభుత్వం తృప్తిగా ఉంచితేనే రాష్ట్ర అభివృద్ధిలో ముందుకెళుతుందని వారు కూడా సంతృప్తిగా పనిచేస్తారని అన్నారు. దేశ అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులను బోధన అభ్యసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పేద మరియు గ్రామీణ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటలోనూ, వారి అభివృద్ధిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలదని



అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు , రాష్ట్ర అదనపు కార్యదర్శి పెంటయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేశ, మండల విద్యాధికారి జగదీశ్వర్ , రిసోర్స్ పర్సన్ లు జి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, శ్రీశైలం, కిరణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 16 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో భూభారతిని పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించిందని అధికారులు భూభారతి ప్రక్రియ త్వరగా పూజ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ, విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్



క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు. భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాలను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈనెల 17 శనివారం మండల కేంద్రమైన కొండాపూర్ కు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ రానునందున కొండాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమిషన్ల ప్రభుత్వం



● బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్

**నంగునూర్, మే 16 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమిషన్ల ప్రభుత్వమని ఏ మంత్రులు ఎంత కమిషన్ తీసుకున్నారో దర్యాప్తు చేయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే మంత్రి కొండా సురేఖ ఏ మంత్రులు ఎంత తీసుకున్నారు వారి పేర్లు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబీసీ జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు రమేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించాలి

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. శైలజ, ప్రోగ్రాం అధికారులు, కోఆర్డినేటర్లతో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాబోయే వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత, నీటి ద్వారా ప్రభలే వ్యాధుల సంక్రమణ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే జాతీయ కార్యక్రమాలైన క్షయ, లెప్రసీ, మలేరియా, ఎన్.సి.డి వంటి వ్యాధులను నివారించడానికి లక్ష్యాలకు తగ్గట్టు ప్రగతి సాధించే విధంగా ప్రతి ప్రోగ్రాం అధికారి దృష్టి సారించాలని సూచించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి..? నిర్మాణ దశలో ఎన్ని ఉన్నాయి..? మొదలైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు మొదలుపెట్టని సెంటర్‌లపై తొందరగా ప్రణాళిక రూపొందించి నిర్మాణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శ్యామ్, మ్యామ్ పిల్లలపై దృష్టిసారించి వారి ఆరోగ్య స్థితిలో మెరుగుపరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమీక్షలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధేష్ణ, డాక్టర్ అనూష, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అశోక్ కుమార్, ఎంపిహెచ్‌ఈఓలు విజయ్ కుమార్, గోవిందరాజు, డిపిఓ బిక్షపతి, ఎన్కోస్ క్వాలిటీ మేనేజర్ గౌతమ్, టిబి సూపర్‌వైజర్ శ్రీధర్, ఎల్డీ కంప్యూటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వల్లే విద్యార్థుల భవిష్యత్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** ఉపాధ్యాయులు తరగతి గదికి నిత్య నూతనంగా వెళ్లాలనీ ఉపాధ్యాయుల వల్లే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని వృత్తిత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలాని నేటి శిక్షణా కార్యక్రమాలు రాబోయే విద్యా సంవత్సరంలో ప్రతిబింబించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణకు హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అమలుజరుగుతున్నటువంటి మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో గుర్తించిన అంతరాలను పూరించడం, అభ్యసన ఫలితాలపై పూర్తి పట్టు సాధించే విధంగా రాష్ట్రస్థాయిలో పొందిన శిక్షణను తరగతిగదికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందనే విషయాన్ని తెలియజేస్తూ, ఉపాధ్యాయులంతా తరగతిగదికి నిత్య నూతనంగా వెళ్లాలని సూచించడం జరిగింది. నేటి శిక్షణా కార్యక్రమాలు రాబోయే విద్యా సంవత్సరంలో తరగతి గదులలో ప్రతిబింబించాలి. ఈ మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఘననీయమైనటువంటి విద్యార్థుల నమోదుతో పాటు గుణాత్మక విద్యలో సమూల మార్పులు తెచ్చి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమం గొప్ప అవకాశంగా భావించి మీ మీ పాఠశాలలో అమలుపరుస్తున్న బెస్ట్ ప్రాక్టీస్‌ను, మీ అనుభవాలను పంచుకోవడం ద్వారా మీ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా



అవకాశం ఉన్నప్పుడల్లా అనుభవజ్ఞులైన అతిథి సందేశాలను ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో శ్రీమోహన్ ఉపాధ్యాయులకు ఇచ్చిన ప్రేరణాత్మక సందేశమును మెచ్చుకున్నారు. అనంతరం నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు శిక్షణ శిబిరంలో మానవ అక్రమ రవాణాకు సంబంధిం చిన పల విషయాలను అందుకు గల కారణాలను వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలను ట్రాఫిక్ రూల్స్, మాదకద్ర వ్యాల నివారణ పైఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు నిత్యజీవితంలో జరిగే పలు ఉదాహరణల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, కోర్సు పరిశీలకులు గద్వాల్ డీఈవో మహమ్మద్ సిరాజ్ ,సీఎంఓ శ్రీ రాజేంద్ర కుమార్, ఏ ఎం ఓ విద్యాసాగర్, శ్రీ బాలాజీ, శ్రీ బాల కిష్టప్ప వివిధ సబ్జెక్టుల డిఆర్పీలు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్ర మహోజ్వలమైంది

● చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం గౌడ్



**నాగర్‌కర్నూల్ ఆర్సీ, మే 16 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీహెచ్‌ఎస్ తాడూరు హైస్కూల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోషల్ స్టడీస్ టీచర్లకు ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ హిస్టరీ ఫ్యాకల్టీ సబ్జెక్ట్ ఎక్సర్ట్ సదానందం గౌడు చరిత్ర సబ్జెక్ట్ బోధనలో మెలకువలు, నైపుణ్యాలను గురించి వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని140 మంది సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ ట్రైనింగ్ క్యాంపుకు హాజరయ్యారు. చరిత్ర అంటే ఏమిటి చరిత్ర ఎందుకు అవసరము, చరిత్ర వల్ల ఏవిధంగా ఉద్యోగాలు సంపాదించవచ్చు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటానికి చరిత్ర ఏలా ఉపయోగ పడుతుంది. చరిత్ర వల్ల కలిగే ప్రయోజనాలు సివిల్ సర్వీస్ ఓరియంట్ లో చరిత్రను ఏవిధంగా బోధించాలి ఇలా అనేక విషయాలను సదానందం గౌడు వివరించారు. భారతదేశ చరిత్ర, తెలంగాణ ఉద్యమ చరిత్ర పోరాట ఘట్టాలు రచ్చబండ బహిష్కరణ, సహాయ నిరాకరణ ఉద్యమం, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, సడక్ బంద్, సంసద్ యాత్ర మరియు ప్రపంచ చరిత్రలో ప్రధానంగా 7 నాగరికతలు, 7 విప్లవాలు,3 ఏకీకరణలు, 2 ప్రపంచ యుద్ధాలు ,10 మంది నియంత పాలకులు,2 శాంతి సంస్థలు గురించి వివరించిన తీరు చక్కగా ఉందని ట్రైనింగ్ టీచర్లు వెంకటయ్య,కృష్ణయ్య గౌడు,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం సదానందం గౌడుకు శాలువా కప్పి %ణజూ% రమేష్ గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల విద్యాధికారి, తాడూరు హై స్కూల్ ప్రధాన చార్యులు,140 మంది సోషల్ స్టడీస్ టీచర్స్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి డబ్బులు వృథా చేసుకోవద్దు

● మనీష్ కుమార్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు, నర్మెట

**నంగునూరు, మే 16 (జనం సాక్షి) :** ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి డబ్బులు వృథా చేసుకోవద్దని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ సూచించారు. పేరెంట్ టీచర్ సమావేశంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నర్మెట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో శుక్రవారం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనీష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మౌళిక వసతులతో పాటు అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, విద్యాబోధన అందిస్తారని చెప్పారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఇక్కడ పిల్లలకు ఉచిత దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలని చేర్పించి కష్టార్జితాన్ని వృధా చేసుకోవద్దని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభను కనబరుస్తారని తెలిపారు. పిల్లల శారీరక మానసిక వికాసానికి దోహదం చేసే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వివరించారు. ఈ సమావేశంలో 40 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లింగంపల్లి రజిత, పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, ఎం.డి.అర్షద్, దాసరి సునీత, లలిత పాల్గొన్నారు.



## హజ్‌యాత్ర'ను ప్రారంభించిన కుంభం శివకుమార్ రెడ్డి

● అడిషనల్ యాస్పీ రియాజుల్ హక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** నారాయణపేట పట్టణం నుండి పవిత్ర హజ్ యాత్ర కై మక్కాకు బయలు దేరుతున్న హజ్ యత్రికులు పవిత్ర మక్కాలో ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థన చేయాలని నారాయణపేట మాజీ డిసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కుంభం.శివకుమార్ రెడ్డి హజిలను(హజ్ యత్రికులను) కోరారు. స్థానిక తకీ బాబా దర్గా లో శుక్రవారం పవిత్ర హజ్ యాత్రకు బయలు దేరుతున్న యత్రికులతో కలిసి కుంభం.శివకుమార్ రెడ్డి తకీబాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీ తరపున శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ హజ్ యత్రికుల యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం అడిషనల్ యాస్పీ తో కలసి జెండా ఊపి హజ్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు నవాజ్ ముసా, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్, యూసఫ్ తాజ్, మైనొద్దీన్, సతీష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రషీద్,జిల్లా హజ్ కమిటీ చైర్మన్ అమీరుద్దీన్, సభ్యులు ఏజాజ్, మూజాహిద్దీన్,రియాజ్,హసనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వైద్య సిబ్బంది ర్యాలీ

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** జాతీయ డెంగ్యూ దినం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ నుండి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంబించారు. ర్యాలిని నినాదాలతో సావర్కర్ చౌరస్తాకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఎచ్‌ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల నివారణ చర్యలు తీసుకునే జాగ్రత్తలు, పరిసరాల శుభ్రత గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ శైలజ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి యొక్క లక్షణాలను, చికిత్సా విధానాన్ని తెలియజేశారు. డిపిఓ బిక్షపతి మాట్లాడు తూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందని, ప్రతి ఒక్కరు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరు దోమ తెరలు తప్పని సరిగా వాడాలని తెలిపారు. ఆశోక్ కుమార్ కోఆర్డినేటర్ ఆద్వర్యంలో డెంగ్యూ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో నర్సింహ రావు, గగన్, గోవిందరాజు విజయ్ కుమార్ జానకమ్మ శ్రీనివాస్ మాస్ మీడియా అధికారి, గోవిందరావు హెల్త్ అసిస్టెంట్ శంకర్, చంద్రశేఖర్, బుగ్గేశ్వర్, బాలశేఖర్, సూపర్‌వైజర్, తబిత రాణి శివశేశమ్మ, సరస్వతి, రామేశ్వరీ, పుష్ప, పుష్పలత, కరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

● జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** గొలుసు కట్టు వ్యాపారాల జోలికి ప్రజలు వెళ్లవద్దని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం తెలిపారు. ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళు ్ళ రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారనీ అన్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఒక ప్రకటనలో కోరారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతు న్నాయి అని నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ గారు అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు



వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట మే 16 (జనంసాక్షి) :** భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి, నూతన ఆహార భద్రత కార్డుల ప్రక్రియను తహశీల్దార్ దిలీప్కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి రిజిస్టర్లు, రికార్డులు, పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే పరిష్కరించేందుకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత గల నిరుపేదలకు ఆహార భద్రత కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని జెండావెంకటాపూర్, బలరావుపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని, వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓ.ఆర్. ఎస్. సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన కొనుగోలు కేంద్రాలలో హమాలీలను సమీప కొనుగోలు కేంద్రాల నుండి సర్దుబాటు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాలలో స్థానికుల అవస్థలు

**కాళేశ్వరం, మే 16 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల లో స్థానికులు అష్టకష్టాలు పడుతున్నారు.స్థానికుల వాహనాలకు కూడా అనుమతి లేకపోవడంతో ఊరిలో ఏ పనుల కోసం వెళ్లాలన్న నడిచి వెళ్లాల్సి వస్తుంది. బయటి ఊర్లకు వెళితే లోపలికి వాహనం రావాలంటే చాలా కష్టంగా మారింది.అలాగే గోదావరి వద్ద స్థానిక చిరు వ్యాపారులు పూజ సామాగ్రి, నీళ్లు, హెూటల్ నడిపించుకుంటూ ఉంటే పోలీసులు వారికి నీళ్లు ఉచితంగా ఇవ్వలేదని మీకు పర్మిషన్ ఉందా అని స్థానిక చిరు వ్యాపారులను బెదిరిస్తూ జులుం చేస్తున్నారు.దీంతో స్థానికులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## సరస్వతి పుష్కరాలలో ఖైదీలు ఉత్పత్తి చేసిన చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు



**వరంగల్ ఎంజీఎం, మే 16(జనంసాక్షి):** తెలంగాణలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో ప్రభుత్వం, ఖైదీలు ఉత్పత్తి చేసిన హస్తకళల, చేనేత వస్తువులను వారిని ప్రోత్సహించుటకై స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ జైళ్ల శాఖ ద్వారా ఖైదీలచే ఉత్పత్తి చేసిన వివిధ వస్తువులను కొనుగోలుకై, మరియు ఖైదీల పని తీరును ప్రోత్సహించుటకై, జైళ్ల శాఖ యొక్క స్టాల్ ను డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ శుక్రవారం నాడు ప్రారంభించారు.డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ జైళ్ల శాఖలో ఖైదీలకు వివిధ ఉత్పత్తి రంగాలలో శిక్షణ కల్పిస్తూ నాణ్యమైన వస్తువులను వారిచే తయారు చేపించి ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ వారిలో సత్ప్రవర్తన మరియు ఉపాధి కల్పన తీసుకొస్తూ వారికి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని మరియు జైళ్ల శాఖ ముఖ్య ఉద్దేశం ఖైదీల సత్ప్రవర్తన, ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కావున ప్రజలందరూ ఇట్టి స్టాల్స్ ని ఆదరించి నాణ్యమైన, సరసమైన ధరలకు కొనుగోలు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్ మరియు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐపీఎస్, కేంద్ర కారకారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి కళాసాగర్ ,ఉప పర్యవేక్షణ అధికారులు పి వెంకటేశ్వర స్వామి, జైలరు పి పూర్ణచందర్, సబ్ జైల్ పరకాల పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలను పటిష్టం చేస్తాం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం



**వరంగల్ ప్రతినిధి, మే 16 (జనంసాక్షి):** స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా పునర్నిర్మాణం చేస్తూ సన్నాహక సమావేశంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు అయ్యేలా ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి కనిష్క ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. ఎర్రబెల్లి స్వర్ణ, పిసిసి ఇన్చార్జి అలీ ఖాన్, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాంచందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు ఎన్నికల నియమావళి పిసిసి సూచనలను పాటిస్తూ ఎన్నికలు సజావుగా పండుగ వాతావరణం జరుపుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మండలంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేశారని కార్యకర్తల సేవలను కొనియాడారు ఎన్నికలు ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ కమిటీల నిర్మాణం జరగాలని ఎమ్మెల్యే దొంతి హితోపదేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆనవాయితీ ప్రకారం స్థానికంగా సంస్థ గత నిర్మాణంతో పాటు రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో గెలుపు గుర్రాల కోసం కష్టపడిన కార్యకర్తలకు సేవలందించిన వారికి గుర్తించి తగు సముచిత రీతిలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. స్థానికంగా ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిత్యం ప్రజల్లో ఉండాలన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి ఫలితంగానే నర్సంపేట నియోజకవర్గం లో అధిక మెజార్టీ ఇవ్వగలిగామని వారి సేవలను మర్చిపోమన్నారు. ఈ సమావేశంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రాల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి, పిసిసి సభ్యులు పెండం రామానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఒలిగే నర్సింగరావు చుక్క రమేష్ ఇంగోలి రాజేశ్వరరావు గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య





**భీమదేవరపల్లి, మే 16(జనం సాక్షి) :** మైక్రో ఫైనాన్స్ సభ్యులు తీర్చలేక మనోవేదనతో యువకుడు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. భార్య రుచిత తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్(35) సుతారి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితిల రిత్యా అతని ఇటీవలే ఐదు మైక్రో ఫైనాన్స్ సంస్థలకు సంబంధించిన వాటి ద్వారా మూడు లక్షల వరకు రుణం తీసుకున్నాడు. భార్యాభర్తలిద్దరూ కూలి పని చేసుకుంటూ అప్పులు సకాలంలో తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో బిల్డింగు నిర్మాణం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కిరణ్ చేయికి గాయం కావడంతో పది కుట్లు పడ్డాయి. అనారోగ్యం రిత్యా పనికి వెళ్లకపోవడం మైక్రోఫైనా సంస్థలకు అప్పులు కట్టలేక ఎప్పుడు దిగులుగా ఉండేవాడని ఆమె తెలిపింది. భర్త బాధను చూడలేక కుటుంబ సమస్యలను తీర్చడం కోసం బుధవారం నాడు రుచిత తన తల్లి గారి ఇంటికి వెళ్ళింది. గురువారం నాడు పనికి వెళ్లిన కిరణ్ తన భార్య రుచిత కు ఫోన్ చేసి టెన్షన్ అవుతుందని చెప్పాడు. శుక్రవారం ఉదయం ఆమె ఫోన్ చేసినప్పటికీ రెస్పాన్స్ కాకపోవడంతో ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించగా కిరణ్ మంచంపై విగత జీవి లాగా కనిపించాడు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన దంపతుల్లో కుటుంబ యజమానిని కోల్పోవడంతో చిన్నారులైన ప్రజ్ఞ నైనికల ను చూసి కాలనీవాసులు కంటతడి పెట్టారు. కిరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# పిడుగుపాటుతో దుక్కిటెద్దులు మృత్యువాత

**పాలకుర్తి, మే 16 (జనం సాక్షి) :** మండలంలోని దర్దేపల్లి గ్రామంలో గురువారం రాత్రి బలమైన ఈదురు గాలులతోపాటు ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడటంతో చిలువేరు శ్రీనుకు చెందిన రెండు దుక్కిటేద్దులు మృతి చెందాయి. వ్యవసాయ భావి వద్ద ఉన్న దుక్కి టెద్దులు మృతి చెందడంతో శుక్రవారం రైతు శ్రీను బోరును విలపించాడు. పిడుగుపాటుకు దుక్కి టెద్దులు మృతి చెందడంతో రెండు లక్షలు నష్టపోయానని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# మొక్కజొన్న రైతులకు ఎకరాకు లక్ష నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి




**ఏటూరునాగారం, మే 16(జనంసాక్షి) :** మొక్కజొన్న రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో మొక్కజొన్న రైతులు నష్టపోయి నెలలు గడుస్తున్న ఈరోజుకు నష్టపరిహారం అందలేదని జిల్లా వ్యాప్తంగా సర్వే చేసి నష్టం అంచనా వేసి విత్తన కంపెనీలతో పలు దఫాలుగా చర్చించిన ప్రయోజనం లేదని ఇప్పటికే నాలుగు రకాల వర్గీకరించి నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించిన అది రైతులకు అందడం లేదని వెంటనే ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపెనీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం వెంటనే ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఏటూరునాగారం మండలంలో మెయిల్ ఫిమేల్ వరి విత్తనాలు బేయర్ కంపెనీ, ఇండో అమెరికన్ కంపెనీ, కావేరి, నూజివీడు అనేక కంపెనీలు రైతులు మభ్యపెట్టి వందలాది ఎకరాలు నాట్లు వేశారని ఎకరాకు ఒక్కటికి పూర్తిగా నష్టపోతే 70000 నుండి 80 వేల వరకు ఇస్తామని ప్రకటించి రైతులకు ముందస్తు పెట్టుబడులు పెట్టి రైతులని ఆకట్టుకున్నారని, ఈరోజు ముఖం సాటేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. మేల్ ఫిమేల్ కంపెనీలు కూడా వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా వ్యవసాయ శాఖకు సంబంధం లేకుండా ఏజెన్సీ జిల్లాలో విత్తన కంపెనీలు రైతుల ను మోసం చేస్తున్నాయని ప్రభుత్వ ఇప్పటికైనా జిల్లాలో వచ్చే మొక్కజొన్న, వరి మెయిల్ ఫిమేల్ కంపెనీల వివరాలు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో నమోదు చేయాలని కోరారు. లేనియెడల విత్తన కంపెనీలకు పర్మిషన్ ఇవ్వొద్దని పేర్కొన్నారు. లేనియెడల భవిష్యత్తులో రైతులకు ఇలాంటి సమస్యలు అనేకం వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లాలో తడిసిన ధాన్యం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం సారయ్య, ఎండి యాకూబ్, కాప కోటేశ్వరరావు, సురేష్ ఎస్కె పాషా, గౌరారపు చంద్రశేఖర్, ఎల్ పి రవి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతో డెంగ్యూ వ్యాధి దూరం

- వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం, మే 16(జనంసాక్షి) :** అవగాహనతో డెంగ్యూ వ్యాధి దరిచేరకుండా చూసుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం డీఎంహెచ్ఓ భాస్కర్నాయక్ తెలిపారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ నేతృత్వంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం చెక్, క్లీన్ అండ్ క్లియర్ అనే థీమ్తో డెంగ్యూపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పౌరులు తమ ఇండ్లలో, అలాగే పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. దోమల లార్వాలను నాశనం చేయడానికి ఆయిల్ బాల్స్ ఉపయోగించాలన్నారు. నిల్వ చేసిన నీటిని ఒక మూత లేదా గుడ్డతో క్లియర్ చేయాలని లేదా కవర్ చేయాలని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ (మలేరియా) డాక్టర్ పి.స్పందన థీమ్ను అమలు చేయడంలో, స్థానిక ప్రాంతాల్లో డెంగ్యూ ప్రమాదాన్ని తగ్గించడంలో సమాజ భాగస్వామ్యం ప్రాముఖ్యతను తెలిపారు. ఈ ర్యాలీని డిప్యూటీ- డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.జయలక్ష్మి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యుపీహెచ్సీ) నుండి వైద్య అధికారులు, పారా మెడికల్ సిబ్బంది, కుమార్ స్వామి, జేతు నగేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ఆదేశాలతో రెచ్చిపోతున్న అటవీశాఖ

- 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి
- సిపిఎం డిమాండ్



**చెన్నూర్, మే 16 (జనంసాక్షి) :** కోటపల్లి మండలంలోని లింగన్న పేట, రొయ్యలపల్లి గ్రామాల్లోని ఆదివాసీ పేదల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా చట్టాన్ని అమలు చేయని బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలి. పోడు సాగులో ఉన్న ప్రతి ఎకరానికి హక్కు పత్రాలు ఇవ్వాలి. అటవీ శాఖ అధికారుల బెదిరింపులు నిలిపివేయాలని డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం వచ్చి 19 సంవత్సరాలు గడిచిపోయిన నేటికి పోడు సాగులో ఉన్న భూములకు హ క్కుపత్రాలు ఇవ్వలేదు కానీ చట్టాన్ని అమలు చేయని ప్రభుత్వాలు, అటవీశాఖ అధికారులు నేడు పోడు సాగు చేస్తున్న పేదలను సాగు చేయవద్దని గ్రామాల్లో ప్రజలను బెదిరించడం జరుగుతుందని, ముఖ్యంగా బెదిరింపులు మానుకొని ముందు చట్టాన్ని అమలు చేసి చట్ట ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎర్ర పున్నం,జిల్లా కార్యదర్శి సమ్మక్క ,జిల్లా ఉపాధ్యక్షురాలు, నాయిని భీమయ్య, ఆత్రం చిన్నన్న , చంద్రన్న, కరపేత పొట్టి, ఆత్రం శ్రావణ్ ,ఆత్రం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు తప్పనిసరిగా వ్యాయామం చేయాలి

- శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్



**నస్పూర్, మే 16, (జనంసాక్షి):** సింగరేణి ఉద్యోగులు ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని,వ్యాయామం చేయడం వల్ల బీపీ,షుగర్ అదుపులో ఉంటుందని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులకు శుక్రవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా డివై సీఎమ్ఓ డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో రక్తపోటు నివారణ చర్యలు,బీపీ,షుగర్ లపై అవగాహన కల్పించి పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరికైనా తీవ్రమైన తలనొప్పి,అలసట,చాతిలో నొప్పి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,గుండె కొట్టుకోవడంలో మార్పు,తల తిరగడం,నీరసం వంటి సమస్యలు ఉన్నట్లయితే తప్పనిసరిగా బీపీ,షుగర్ సంబంధిత పరీక్షలు చేసుకొని నివారణ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించాలని కోరారు. ఉద్యోగులు ప్రతిరోజు 30 నిమిషాలు వ్యాయామం చేయాలన్నారు.పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని ఉద్యోగులకు సూచించారు.అనంతరం రక్తపోటు నివారణ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్,ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్,పర్సనల్ మేనేజర్ ఎ.రాజేశ్వర్,పర్చేజ్ ఎస్ఈ చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్,అడిషనల్ మేనేజర్ అమర్నాథ్,ఎస్టేట్స్ ఆఫీసర్ వరలక్ష్మి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఫైనాన్స్ అధికారి పద్మ,లా ఆఫీసర్ ప్రబంధిత, డాక్టర్లు పింకీ,మనిషా,పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు ఘనస్వాగతం



**భూపాలపల్లి, మే 16 (జనం సాక్షి):** కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు విచ్చేస్తున్న డిప్యూటీ సీఎం బట్టీ విక్రమార్క జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి కూడలి నందు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, ప్రకాష్ రెడ్డి మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాటేవాడ సురేష్, అనుఫ్, అఖిల్, సాయి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# త్వరితగతిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయండి

- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పురోగతి పై సమీక్షా సమావేశం



**వరంగల్ ఎంజీఎం, మే 16(జనంసాక్షి):** త్వరితగతిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన, ఎంపిక ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని అనంతరం బ్యాంకు లకు లోన్ పరిశీలన నిమిత్తం పంపించడం జరుగుతుందని అట్టి పరిశీలన తదుపరి కమిటీ ఆధ్వర్యంలో సెలక్షన్ లిస్ట్ తయారుచేసి అట్టి జాబితాను కలెక్టర్ కు మంజూరు కోసం పంపించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సూచించిన గడువు లోగా పంపాలని అన్నారు. బల్దియా పరిధి 66 డివిజన్ ల నుండి ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ కార్పొరేషన్ లకు సంబంధించి 36 వేల దరఖాస్తులు రావడం జరిగిందని, ఇందులో 30 వేల దరఖాస్తు ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, మిగతా దరఖాస్తుల ను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా నోడల్ అధికారులు ఆలివేలు, రాజేశ్వర్, ఎల్ డి ఏం రాజు డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
17 మే 2025

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** యాసంగి సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావుతో కలిసి జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ, 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తుందని, వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓపీఎంఎస్ లో నమోదు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు.



రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ లను సరిపడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్‌లు, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియరీ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిత్యం కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. తదనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ. 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన నకిలీలను, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దచెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్‌నగర్, మే 16 (జనం సాక్షి) :** మార్నింగ్ వాక్‌లో భాగంగా గురువారం రాత్రి కురిసిన వర్షానికి మనసురాబాద్ డివిజన్ పరిధి లోని పెద్ద చెరువు లోకి మురుగు నీరు కలవడం జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ %డ% ఎస్ బి అధికారులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం చింతల కుంట అండర్ పాస్ రోడ్డులో వర్షపు నీరు నిల్వకుండా ప్రత్యేకంగా ఎస్ఎన్ఆర్ అపార్ట్మెంట్ రోడ్డు మార్గం నుండి పెద్ద చెరువులోకి వర్షపు నీటి పైప్ లైన్ వేయడం జరిగింది అట్టి పైప్ లైన్ కు సివరేజ్ లైన్లు కలపడం జరిగిందని వారు అన్నారు. ఈ విషయం పై జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి అధికారుల సమన్వయం తో పూర్తిస్థాయిలో పర్యవేక్షించి వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, మన్సూరాబాద్ పెద్ద చెరువు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత కాలనీల సభ్యులు శేఖర్ రెడ్డి, వేమన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బిజెపి నాయకులు మొరిశెట్టి సంతోష్, కవితా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణ కట్టడం కూల్చేసిన అధికారులు



**జిల్లేడు చౌదరి గూడెం, మే 16 (జనం సాక్షి) :** జిల్లెడు చౌదరి గూడ పరిధి పెద్ద ఎల్లికిచర్ల గ్రామం 130 సర్వే నెంబరు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు కూల్చివేత చేపట్టారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోలీసులు కలిసి జెసిబిలతో అక్రమ నిర్మాణకట్టడాలు కూల్చివేశారు. మొత్తం ప్రభుత్వ భూమి కావడంతో అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని అధికారులు పేర్కొన్నారు

## మురుగు తొలగింపునకు ప్రత్యేక చర్యలు



**జడ్చర్ల, మే 16 (జనం సాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీలలో పేరుకపోయిన మురుగును తొలగించేందుకు చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. రాబోవు వర్షాకాల నేపథ్యంలో డ్రైనేజీలలో పేరుకపోయిన చెత్త తొలగింపు పనులు చేపట్టేందుకు చైర్ పర్సన్ పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి శుక్రవారం 4, 17, 20 వ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ డబ్బాల తొలిగింపును పరిశీలించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ సోమవారం నుండి డ్రైనేజీలలో మురుగు తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మురుగునీరు రోడ్లపై పారకుండా ఉండేందుకు చర్యలు తీసుకొని, వార్డులలో ప్రతిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవా, చైతన్య, ప్రశాంత్ రెడ్డి, నాయకులు కోనేటి నరసింహులు తదితరులు ఉన్నారు.

## మహిళల అక్రమ అరెస్టుకు నిరసన

**గద్వాల నడిగడ్డ, మే 16 (జనం సాక్షి) :** 72వ ప్రపంచ అందాల పోటీలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనీ అనే విషయం పై మహిళా సంఘాల ఇళ్ల పై శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలనుండే పోలీసులు వెళ్లి అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని దానికి నిరసనగా గద్వాల పట్టణంలో నిరసన వ్యక్తం చేసినట్లు చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బన్నూరు జ్యోతి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు మహబూబ్ నగర్ లో చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ శ్రీదేవి తనకి ఆరోగ్యం బాగోలేదని ఎంత చెప్పినా వినకుండా పోలీస్ స్టేషన్ కి తీసుకు వెళ్లారనీ,చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి,ఐద్వా కార్యదర్శి పద్మ,అనురాధ లను కూడా అరెస్ట్ లు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందనీ, శుక్రవారం అందాల పోటీలలో పాల్గొనే మహిళ లు మహబూబ్ నగర్ లో ఉండే పిల్లల మర్రినీ సందర్శిస్తారనీ,కాబట్టి మహిళా సంఘాల నుండి నిరసన తెలియజేస్తారఅనే ఉద్దేశం తో ,ప్రభుత్వం ఇలాంటి అరెస్ట్ లకు పాలుపడుతున్నదనీ, ఇది ప్రజాస్వామిక దేశం అని, ఇక్కడ నిరస న తెలియ జేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందనీ,హక్కులను కాల రాసే పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని గట్టుకొని చేస్తుందనీ,ఇది చాలా అన్యాయం అని, రాష్ట్రంలో అత్యాచారాలు ,బాల్యవివాహాలు ,బాలికల విద్య కోసం పట్టించుకో నటువంటి ప్రభుత్వాలు అందాల పోటీలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయడమే,దీనిని వ్యతిరేకిస్తున్నటువంటి మహిళా సంఘాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, పిల్లల మర్రి సందర్శిస్తున్న అందాల పోటీలలో పాల్గొంటున్న యువతుల బందోబస్తు కొరకు 13 వందల



మంది పోలీసులను మూడు అంచల భద్రతతో నియమించడం అవసరమా? 200 మంది మహిళా కానిస్టేబుల్ లకు బ్లూ కలర్ డ్రెస్ కోడ్ కొనుగోలు చేసి వారికీ ఇచ్చి బందోబస్తుకు ఉంచడం హేయమైన చర్య అని, వీటన్నిటి కొరకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే, విదేశాల పెట్టుబడుల కొరకు మన దేశ మహిళలతో కాళ్లు కడిగించడం తెలంగాణా మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచడమే, మహిళల శరీరాలతో వ్యాపారం చేస్తూ వస్తువులు అమ్ముకోవడానికి మన దేశాన్ని మార్కెట్ గా చేస్తున్న బిజెపి ,కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, అరెస్టు చేసిన వాళ్లని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేద్దామని ప్రజ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జయమ్మ ,జిల్లా కార్యదర్శి రేవతి,జిల్లా సభ్యురాలు వెంకటమ్మ,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, సి ఎల్ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాగన్న, బహుజన రాష్ట్ర సమితి వాల్మీకి,డీటీఫ్ హరిబాబు,దళిత ఐక్యవేదిక ఆర్. మోహన్, సి ఎల్ సి జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ పాఠశాలల్లోనే..

- కలెక్టర్‌ఇలా త్రిపాఠీ

**కనగల్లు, మే 16 (జనం సాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేదే పాఠశాలలోనని జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కనగల్లు ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకుని క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయం లాంటి పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దయొక్కపాటు వారి యొక్క వారి యొక్క తిట్టి గతులను మెరుగుపరచడంలో దోహద పడుతుందని గుర్తు చేశారు. అనంతరం మార్గమధ్యంలో రామచంద్రపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉన్న దాన్యం రాశులను పరిశీలన చేసి దాన్యం మ్యాచరు పరిశీలన చేసినారా చేస్తే ఎందుకు తరలించటం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. లారీల కొరత తీవ్రంగా ఉండడంతో తూకం వేసిన బస్తాలను తరలించడానికి ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో రైతుల బాధలను గమనించిన కలెక్టర్ స్పందించి లారీ కాంట్రాక్టర్ తో



మాట్లాడి తక్షణమే లారీలను ఏర్పాటు చేయాలని ఆదేశించడం అలాగే మిల్లర్ల యజమానులతో ఫోన్లో మాట్లాడి ప్రతి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఆదేశాలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు తీసుకోవడానికి నివేదికలు తయారు చేయాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సివిల్ సప్లై, ఐకెపి, వ్యవసాయ, రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిఇఓ బిక్షపతి, ఎమ్మార్వో బి పద్మ, ఎంఈఓ పద్మ, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి హరీష్, ఎంపీ ఓ కే సుమలత, కే సుమలత ఆర్ఐ సునీత,రామచంద్రపురం రైతులు కొప్పుల యాదగిరిరెడ్డి, అందుగుల వెంకటేశం, వివో ఏ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

- ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కొల్చారం, మే 16 (జనం సాక్షి) :** రైతులంతా ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల తడిసి మొలకలెత్తడం జరిగిందని ఎమ్మెల్యే సునితారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి రైతు వేదిక వద్ద సేకరించిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ బుధవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని కొల్చారం, చిన్న ఘనపూర్, రంగంపేట, ఫైతర, కోనాపూర్, ఏటిగడ్డ మందాపూర్, ఎనగండ్ల,గ్రామాలలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లుల కు వెంటనే తరలించాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. గత వారంరోజులనుండి ఒక్క లారీ కూడా రాకపోవడం వల్ల పోతంశెట్టి పల్లి కి సంబంధించిన రైతు వేదిక వద్ద తొమ్మిది లారీలకు సంబంధించిన సన్న వడ్లు, పంతొమ్మిది లారీల దొడ్డు వడ్లు తడిసి ముద్దవ్వడం ఆమె గమనించారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పించి,రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ బోనస్ పూర్తిగా రైతులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాజా మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్సూర్ అహ్మద్ , నరేందర్ రెడ్డి, పడిగే నర్సింలు, చిట్యాల యాదయ్య, కొమ్ముల యాదా గౌడ్, సిద్ధి రాములు, నర్సింలు, మండల పార్టీ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గుదిబండగా ఉచిత బస్సు పథకం

- ఏమి పాలుపోని కండక్టర్లు
- టార్గెట్ నింపాలని అధికారులపై ఒత్తిడి




**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 16 (జనం సాక్షి) :** ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఇప్పుడు కండక్టర్ల తలకు చుట్టుకుంది.ఒకవైపు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తూ సంస్థకు ఆదాయం తీసుకు రావాలని అధికారులు కండక్టర్ల మెడపై కత్తి పెడుతున్నారు.దాంతో ఏమి చేయాలో పాలుపోక కండక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోజుకి ఒక బస్సు 5 నుంచి 6నెల టార్గెట్ తీసుకురావాలంటూ కండక్టర్లను ఆర్టీసీ అధికారులు వత్తిడి తీసుకువస్తున్నారు.ఉచిత బస్సు పథకం వల్ల బస్సులలో 90శాతం మహిళలే ప్రయాణి స్తుండడంతో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నగదు కలెక్షన్ పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో అధికారులు నగదు కలెక్షన్ పెంచాలని కండక్టర్లకు టార్గెట్లు నిర్ణయిస్తున్నట్లు తెలుస్తోంది.బస్సులు మొత్తం మహిళా ప్రయాణికులతో నిండిపోతుంటే,డబ్బులు ఎలా వస్తాయంటూ అధికారులకు చెప్పుకోలేక కండక్టర్లు ఆవేదన చెందుతున్నారు.ఉచిత బస్సు పథకం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరగడంతో విధులు నిర్వహించడమే సాహసంగా ఉందంటే కొత్తగా ఇలా టార్గెట్లు పెడితే ఎలా అని కండక్టర్లు ప్రశ్నిస్తున్నరు.బస్సులు మహిళలతో నిండిపోవడంతో పురుషులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.దాంతో రోజు వారి ఆదాయం సగానికి పైగా పడిపోయింది.ఉచిత బస్సు పథకం వల్ల రోజు టికెట్ల మీద వచ్చే ఆదాయం తగ్గడంతో కొంతమంది డిపో మేనేజర్లు తమకు టార్గెట్లు పెడుతున్నారని, అది సాధ్యం కాదని కండక్టర్లు వాపోతున్నారు.

# మూడు నెలల రేషన్ ఒకేసారి అందిస్తాం

- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**భువనగిరి కలెక్టరేట్, మే 16 (జనం సాక్షి) :** రేషన్ ఏక మొత్తంలో ఒకేసారి మూడు నెలలది అందించేందుకు, యోచిస్తున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. పక్షం రోజుల లో సుమారు లక్ష టన్నుల కు పైగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ,కలెక్టర్ హనుమంతరావు వివరించారు. శుక్రవారం యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోళ్ల తీరుపై ,రాష్ట్ర మంత్రుల బృందం జిల్లా కలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్, అధ్యక్షతన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మిక రోడ్డు రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ లు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు తీరుపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లాకు సంబంధించి 2.37 లక్షల మెట్రిక్ టన్నుల కొను గోళ్లు విజయవంతంగా పూర్తి చేయ గలిగామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ... ఈ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 452 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాల దృష్ట్యా , ఇంకా ఎక్కువ ధాన్యం కుప్పలు ఉన్న కేంద్రాలను గుర్తించి, ఆయా కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించి కొను గోళ్లను త్వరితగతిన చేపడుతున్నామన్నారు. రోజువారీగా కొనుగోలుకు సంబంధించి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో జిల్లా యంత్రాంగం పర్యటించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని. అంతేకాకుండా అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతన్నలు నష్టపోకుండా తగిన చర్యలను తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరంతో పోల్చితే ఇప్పటివరకు కొనుగోలు ఎక్కువగానే జరిగాయన్నారు. రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ...ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమై ఎప్పటికప్పుడు ధాన్యం సేకరణ జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తున్నామని, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా కలెక్టర్ లు ప్రత్యేక చొరవ చూపించి కొనుగోళ్ల ను వేగవంతం చేయాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతాంగం తమ ధాన్యం కుప్పలను కవర్లతో కప్పి ఉంచేలా చూడాలని, తగినన్ని రవాణా వాహనాలు ఏర్పాటు చేసి వెనువెంటనే కేటాయించిన మిల్లులకు ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, . ప్రజాపాలన, మీ సేవ ద్వారా ఇచ్చినటువంటి రేషన్ కార్డుల ఎంక్వయిరీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, రోజారాణి , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , డి సి ఓ మురళి , డి ఏ ఓ గోపాల్ , జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ధరణి దొరల చట్టం భూ భారతి పేదల చట్టం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**రుద్రంగి, మే 16 (జనం సాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రభుత్వ ఆది శ్రీనివాస్‌లో కలిసి రెవెన్యూ శాఖలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కళలను నెరవేర్చడం కోసం కొన్ని వేల మంది మెదవులతో ఏర్పాటు చేసిన ఈ భూ భారతి. అంబేద్కర్ జన్మదినం రోజు పురస్కరించుకొని ఈ భూ భారతి చట్టం తెచ్చాము.తాళిని తాకట్టు పెట్టి భూ సమస్యల పరిష్కారం కోసం తిరుగారు అయిన కాలేదు.అవ్వన్నీ భూ భారతి లో పరిష్కారం అవుతుంది. రిజిస్ట్రేషన్‌లో సరిహద్దులలో పాటు సర్వేయర్ తో కొలతలతో ప్లాన్ జాతచేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ సీతక్క ప్రభుత్వ వైపు ఆది శ్రీనివాస్ తోపాటు ఎమ్మెల్యే సంజయ్, కలెక్టర్ సందీప్ కుమార్ జా, యూనియన్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి తో పాటు తదితరులు ఉన్నారు.




## సౌత్ ఇండియన్ బ్యాంక్‌కు లాభాలు..

• షేర్లకు డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ సంస్థ సౌత్ ఇండియన్ బ్యాంక్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 19 శాతం వృద్ధితో రూ.342 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 288 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,621 కోట్ల నుంచి రూ. 2,946 కోట్లకు ఎగసింది.వాటాదారులకు బ్యాంక్ బోర్డు షేరుకి రూ. 0.4 డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి బ్యాంక్ నికర లాభం 22 శాతం జంప్‌చేసి రూ. 1,303 కోట్లను తాకింది. 2023-24లో రూ. 1,070 కోట్లు మాత్రమే ఆర్జించింది. ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేరు బీఎస్‌ఈలో 4 శాతం ఎగసి రూ. 28 వద్ద ముగిసింది.

## కేటీఎం బైక్‌లు ఇక మరింత కాస్ట్‌లీ..

### ఏ బైక్ ఎంత పెరిగిందంటే..



ప్రముఖ ప్రీమియం బైక్‌ల తయారీ సంస్థ కేటీఎం ఇండియన్ మార్కెట్లో విక్రయించే తమ ద్వి చక్ర వాహనాల ధరలను సవరించింది. ఈ మార్పులతో వివిధ బైక్‌ల ధర రూ.12,000 వరకు పెరిగింది.ఆయా మోడళ్లపై కనీసం రూ.1,000 మేర ధరలను కంపెనీ పెంచేసింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులతోపాటు ద్రవ్యోల్బణ వ్యత్యాసానికి అనుగుణంగా సర్దుబాటు చేయడంలో భాగంగా ఇతర కంపెనీలతోపాటు కేటీఎం కూడా తమ బైక్‌ల ధరలను పెంచింది.కేటీఎం 390 డ్యూక్‌పై అత్యల్పంగా రూ .1,000 పెరిగింది. దీంతో ఈ బైక్ ధర రూ.2.96 లక్షలకు (ఎక్స్ షోరూమ్) చేరింది. అయితే ఇంతకుముందు ఈ బైక్ ధరను రూ.18,000 తగ్గించింది. దాంతో అప్పుడు ఈ ద్విచక్ర వాహనం ధర రూ.3.13 లక్షల నుంచి రూ.2.95 లక్షలకు (ఎక్స్ షోరూమ్) తగ్గింది. ఇక కేటీఎం 250 డ్యూక్, ఆర్‌సీ 390 మోడళ్ల ధరలు రూ .5,000 కంటే ఎక్కువ పెరిగాయి. దీంతో 250 డ్యూక్ ధర రూ.2.30 లక్షలకు చేరగా, ఆర్‌సీ 390 ధర రూ.3.23 లక్షలకు (రెండూ ఎక్స్-షోరూమ్ ధరలు) చేరింది. ఇండియన్ మార్కెట్లో బజాజ్ పల్సర్ ఎన్ 250, హీరో ఎక్స్ ట్రీమ్ 250ఆర్, సుజుకి జిక్సర్ 250 వంటి ప్రసిద్ధ మోడళ్లలో కేటీఎం 250 డ్యూక్ కూడా ఒకటి. కేటీఎం ఆర్‌సీ 200 బైక్ ధర అత్యధికంగా రూ .12,000 పెరిగింది. ఈ మార్పుతో, ఈ బైక్ ప్రారంభ ధర రూ .2.21 లక్షల నుండి రూ .2.33 లక్షలకు (ఎక్స్-షోరూమ్) చేరింది. ఈ బైక్ హీరో కరిజ్మా ఎక్స్‌ఎంఆర్, బజాజ్ పల్సర్ ఆర్ఎస్ 200, సుజుకి ఎస్ఎఫ్ 250, యమహా ఆర్ 15 వీ4 వంటి మోడళ్లకు పోటీగా ఉంది.

**రిమోట్ వర్క్.. అదేనండి వర్క్ ఫ్రమ్ హెూమ్. చాలా మంది ఉద్యోగులకు ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. ఓపక్క కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే మరో వైపు ఉద్యోగాన్ని చూసుకుంటున్న వారికి ఈ విధానం చాలా అనువుగా ఉంటోంది.అయితే కోవిడ్-19 మహమ్మారి విజృంభణ సందర్భంగా అమలులోకి వచ్చిన ఈ రిమోట్ వర్క్ విధానం నెమ్మదిగా తొలగిపోతోంది. చాలా కంపెనీలు ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు పిలుస్తున్నాయి.సౌకర్యవంతమైన ఈ వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానానికి అలవాటు పడినవారు ఆఫీసులకు తిరిగివెళ్లడానికి ఇష్టపడటం లేదు. చాలా కంపెనీలు ఉద్యోగు లను బలవంతంగానైనా ఆఫీసులకు రప్పిస్తున్నాయి.**

# ప్లీజ్.. ఆఫీసుకు రండి..



రిమోట్ వర్క్.. అదేనండి వర్క్ ఫ్రమ్ హెూమ్. చాలా మంది ఉద్యోగులకు ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. ఓపక్క కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే మరో వైపు ఉద్యోగాన్ని చూసుకుంటున్న వారికి ఈ విధానం చాలా అనువుగా ఉంటోంది.అయితే కోవిడ్-19 మహమ్మారి విజృంభణ సందర్భంగా అమలులోకి వచ్చిన ఈ రిమోట్ వర్క్ విధానం నెమ్మదిగా తొలగిపోతోంది. చాలా కంపెనీలు ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు పిలుస్తున్నాయి.సౌకర్యవంతమైన ఈ వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానానికి అలవాటు పడినవారు ఆఫీసులకు తిరిగివెళ్లడానికి ఇష్టపడటం లేదు. చాలా కంపెనీలు ఉద్యోగులను బలవంతంగానైనా ఆఫీసులకు రప్పిస్తున్నాయి. ఇలాగే ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశించడం ఓ ప్రముఖ ఫుడ్ డెలివరీ కంపెనీలో ఎలా బెడిసికొట్టిందో.. ఉద్యోగులు ఏం చేశారో చెబుతూ ఆ కంపెనీలో పనిచేసే వ్యక్తి రెడ్డిట్‌లో షేర్ చేసిన స్టోరీ ఆసక్తికరంగా మారింది.కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హెూమ్ అమలు చేసిన కంపెనీ.. ఆ సమయంలో చాలా మందిని రిమోట్ వర్క్ విధానంలోనే నియమించుకుంది. కానీ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. అందరూ క్రమంగా ఆఫీసులకు రావాలని యాజమాన్యం ఆదేశించింది. అసలు సమస్య ఏంటంటే.. దాదాపు చాలా మంది రిమోట్ వర్క్ విధానం లోనే ఉద్యోగాల్లో చేరారు. కొంత మంది తమ ప్రాంతాలకు మకాం మార్చారు. ఇప్పుడు వీళ్లకు ఎటువంటి ఆర్థిక సహకారం అందించకుండా ఏడాదిలోగా ఆఫీసులకు వచ్చేయాలని కంపెనీ చెబుతోంది.దీంతో ఉద్యోగులు గందరగోళంలో పడిపోయారు. ఈక్రమంలో కంపెనీ వైడ్ టౌన్ హాల్ సమావేశంలో ఆఫీస?కు రావడానికి అయిష్టంగా ఉన్నవారికి మినహాయింపులేమైనా ఉంటాయా అని ఓ ఉద్యోగి నేరుగా సీఈవోనే అడిగేశారు. దానికి సీఈవో స్పందిస్తూ "మీరు ఇంటి నుండి పని చేయాలనుకుంటే, వేరే చోట ఉద్యోగం చూసుకోండి" అంటూ బదులిచ్చారు. దీంతో అవాక్కైన ఉద్యోగులు ఆన్‌లైన్ కాల్స్‌లోకి రావడం మానేశారు. చాలా మంది వెంటనే రాజీనామా చేశారు. ఎక్కువ మంది వెళ్లిపోవడంతో కంపెనీకి షాక్ తగిలింది. క్యూసీ ఉద్యోగులతోనే యాప్ డెవలప్‌మెంట్ చేయించాల్సి వచ్చింది.

## లాభాలకు ఇన్వెస్టర్ల పరుగులు..

– సూచీలకు తప్పని నష్టాలు

భారతీయ బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు బీఎస్‌ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 సూచీలు ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌ను నష్టాలతో ముగించాయి. ఇన్వెస్టర్లు అధిక స్థాయిలో లాభాల నమోదుకు పరుగులు తీయడంతో సూచీలకు నష్టాలు తప్పలేదు.శుక్రవారం బీఎస్‌ఈ సెన్సెక్స్ 200.15 పాయింట్లు లేదా 0.24 శాతం క్షీణించి 82,330.59 వద్ద ముగిసింది. ఈ సూచీ ఈరోజు 82,514.81 నుంచి 82,146.95 మధ్య ట్రేడ్ అయింది. అలాగే నిఫ్టీ కూడా 42.30 పాయింట్లు లేదా 0.17 శాతం క్షీణించి 25,019.80 వద్ద స్థిరపడింది.విస్తృత మార్కెట్లు బెంచ్‌మార్క్‌లను అధిగమించాయి. స్మాల్ క్యాప్ షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.86 శాతం, 0.94 శాతం లాభాలతో ముగిశాయి.సెన్సెక్స్ షేర్లలో హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు 1.20 శాతం నుంచి 0.60 శాతం మధ్య లాభపడ్డాయి. అదేసమయంలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు 2.76 శాతం నుంచి 0.79 శాతం మధ్య నష్టపోయాయి.


## ఈ దేశాలు బంగారానికి పుట్టిళ్లు



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన లోహాల్లో బంగారం ఒకటి. బంగారాన్ని వేలాది సంవత్సరాలుగా ఐశ్వర్యానికి, హెూదాకు ప్రతిరూపంగా పరిగణిస్తూ వస్తున్నారు. బంగారం మంచి విద్యుత్ వాహకం.దీని ఉపయోగాలు ఎలా ఉన్నా మృదువైన, అరుదైన, సులభంగా ఆకృతులు చేసేందుకు అనువైన ఈ లోహాన్ని ముఖ్యంగా ఆభరణాలలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. డిమాండ్ కారణంగా బంగారం విలువ అంతకంతకూ పెరుగుతూ అత్యంత ఖరీదైన లోహంగా మారింది. అందుకే దీన్ని పెట్టుబడి సాధనంగా కూడా భావిస్తారు. శతాబ్దాలుగా మాంద్యం సమయంలో మంచి పెట్టుబడి మార్గంగా బంగారం కొనసాగుతోంది.ఘనాను బంగారు భూమి అంటారు. ఈ ప్రదేశం పశ్చిమ ఆఫ్రికాలో ఉంది. వైవిధ్యమైన బంగారు వనరులు, అభివృద్ధి చెందుతున్న వాణిజ్యం కారణంగా అరబ్ వ్యాపారులు ఘనాకు ఆ పేరు పెట్టారు. బంగారం ఈ ప్రాంత అత్యంత ముఖ్యమైన వస్తువుగా మారింది.అంతేకాకుండా జపాన్ లోని సాడో ద్వీపాన్ని కూడా ఎడో కాలంలో బంగారు భూమిగా పిలిచేవాళ్లు. ఎందుకంటే ఈ ప్రదేశం ఆ సమయంలో జపాన్ మొత్తం బంగారు ఉత్పత్తిలో దాదాపు సగం ఉత్పత్తి చేసేది. అపారమైన సంపదకు, బంగారానికి నిలయంగా ఉండే ఇండోనేషియాలోని ఒకప్పటి శ్రీవిజయ నగరాన్ని కూడా బంగారు ద్వీపంగా పరిగణించేశాళ్లు.వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇచ్చిన గణాంకాల ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం ఉత్పత్తి చేసే టాప్ 10 దేశాల జాబితా ఇలా ఉంది.

## పెరిగిన బంగారం ధరలు

దేశంలో బంగారం ధరలు తగ్గుతున్నాయి అనుకునే లోపే.. ఈ రోజు (మే 16) మళ్లీ భారీగా పెరిగాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి.ఈ కథనంలో ఏ ప్రాంతంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకుందాం.హైదరాబాద్, విజయవాడలలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 87,200 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 95,130 వద్ద నిలిచాయి. నిన్న భారీగా తగ్గిన ధరలు.. ఈ రోజు భారీగా పెరిగాయి. ఈ రోజు కూడా రూ. 1100 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 1200 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది. ఇదే ధరలు గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో కూడా కొనసాగుతాయి.చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ. 1100 (22 క్యారెట్స్ 10గ్రా), రూ. 1200 (24 క్యారెట్స్ 10గ్రా) పెరిగింది. దీంతో ఇక్కడ 10గ్రా 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 87,200 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 95,130 వద్ద ఉంది.దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు రూ. 87,350 (10గ్రా 22 క్యారెట్స్), రూ. 95,280 (10గ్రా 24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే.. ఈ రోజు ధరలు వరుసగా రూ. 1100, రూ. 1200 ఎక్కువ. అంతే కాకుండా.. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. ఢిల్లీలో గోల్డ్ రేటు కొంత ఎక్కువగానే ఉంది.
**వెండి ధరలు :**బంగారం ధరలు భారీగా పెరిగినప్పటికీ.. వెండి ధరలు మాత్రం స్థిరంగానే ఉన్నాయి. శుక్రవారం కేజీ సిల్వర్ రేటు రూ.1,08,000 వద్దకు చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం కేజీ వెండి రేటు రూ. 97,000 వద్ద ఉంది. పైన పేర్కొన్న బంగారం ధరలు సూచనపూర్వకమైనవి మాత్రమే.




# ఆపరేషన్ సిందూర్‌కి ముందు చీకటి ఒప్పందం?



వాష్టింగన్: పహల్గాంలో ఉగ్రదాడి, ఆ దాడిపై భారత చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'కు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పాకిస్తాన్ ప్రభుత్వంతో జరిపిన ఓ చీకటి ఒప్పందం బట్టబయలైంది.ఆ చీకటి ఒప్పందానికి పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు సైతం సంబంధం ఉండడం మరింత అనుమానాలకు తెరతీసింది.అమెరికాకు చెందిన ప్రైవేట్ క్రిప్టోకరెన్సీ కంపెనీ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్, పాకిస్తాన్ క్రిప్టో కౌన్సిల్ మధ్య జరిగింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నెల రోజుల వయసున్న (అప్పటికి ఏర్పాటు చేసి నెలరోజులే) క్రిప్టో కౌన్సిల్‌తో కుదుర్చుకున్న ఈ కంపెనీలో ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్, అల్లుడు జారెడ్ కుష్నర్ కలిపి 60శాతం వాటా ఉంది. గత నెలలో వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్, పాకిస్తాన్ క్రిప్టో కౌన్సిల్‌తో ఒప్పందం చేసుకున్నారని తెలిపే లెటర్ ఆఫ్ ఇంటెంట్ సైతం ఉంది.ఈ ఒప్పందం తర్వాత వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా కొద్ది రోజుల వ్యవధిలోనే పాకిస్తాన్ క్రిప్టో కౌన్సిల్ తమ సలహాదారుగా బైనాన్స్ వ్యవస్థాపకుడు ఛాంగ్‌పెంగ్ జావోను పాక్ ప్రభుత్వం నియమించింది.ఈ ఒప్పందంలో భాగంగా అమెరికా నుంచి పాకిస్తాన్‌కు వచ్చిన ఓ ప్రతినిధి బృందానికి పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ స్వయంగా ఆ అమెరికన్ బృందానికి నాయకత్వం వహించింది మరెవరో కాదు ట్రంప్ అత్యంత సన్నిహితుడు,వ్యాపార భాగస్వామి స్టీవ్ విట్కాఫ్ కుమారుడు జాకరీ విట్కాఫ్. జాకరీ విట్కాఫ్ ప్రస్తుతంప్రస్తుత మిడిల్ ఈస్ట్‌కు అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్నారు. జాకరీ విట్కాఫ్ బృందం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో రహస్య సమావేశం సైతం నిర్వహించింది. ఈ ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థలో బ్లాక్‌చైన్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం, ఆస్తుల టోకనైజేషన్, స్టేబుల్‌కాయిన్ అభివృద్ధి, డిసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ పై పైలట్ ప్రాజెక్టులకు అనుమతి లభించనుంది. దీని ద్వారా పాకిస్తాన్‌లో డిజిటల్ ఫైనాన్స్ విస్తరణతో పాటు బ్యాంకింగ్, క్రెడిట్, ఇన్సూరెన్స్, పెట్టుబడులు, పెన్షన్ వంటి సేవల్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేలా ఒప్పందం జరిగినట్లు సమాచారం.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఈ ఒప్పందంపై ప్రశ్నలు ఉత్పన్నం కావడంతో, వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ ఓ ప్రకటన విడుదల చేసింది. పాకిస్తాన్ ప్రభుత్వంతో తాము కుదుర్చుకున్న ఒప్పందానికి వెనుక ఎలాంటి దురుద్దేశాలు లేవని స్పష్టం చేసింది. అయితే, ఈ ఒప్పందంపై అటు ట్రంప్

## వింత డ్యాన్స్‌తో ట్రంప్‌కు స్వాగతం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమ దేశాల పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు చేరుకున్నారు. ట్రంప్‌కు యూఏఈలో ఘన స్వాగతం లభించింది.ఆయనకు అక్కడి సంప్రదాయ నృత్యం అల్ అయ్యాలా (%యాశ్రీ-=యాఎఱశ్రీఱ%)తో స్వాగతం పలికారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదేం డ్యాన్స్ అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.వివరాల ప్రకారం.. అధ్యక్షుడు ట్రంప్ యూఏఈ చేరుకున్నాక అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ స్వాగతం పలికారు. అనంతరం, ఇద్దరు నేతలు కలిసి అధ్యక్ష భవనం ఖషర్ అల్-వాటన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు బాలికలు జుట్టు విరబోసుకొని సంప్రదాయ సంగీతానికి అనుగుణంగా తలలు ఊపుతూ ట్రంప్‌నకు స్వాగతం పలికారు. పక్కనే కొందరు డబ్బులు వాయిస్తుండగా ఇద్దరు నేతలు ముందుకు కదిలారు. వారి డ్యాన్స్ చూసిన ట్రంప్.. ఒక్కసారిగా షాకయ్యారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఇదిలా ఉండగా, యునెస్కో ప్రకారం.. అల్-అయ్యాలా అనేది యూఏఈ, ఒమన్‌లలో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ నృత్యం. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు వారి పొడవాటి జుట్టును విరబోసుకొని.. సంగీతానికి అనుగుణంగా తలలను ఊపుతుంటారు. వేడుకలు, వివాహాల సమయాల్లో అల్- అయ్యాలాను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. వయసు, లింగం, సామాజిక బేధం వంటి తేడాలు లేకుండా అందరినీ ఒకచోట చేర్చేదిగా దీన్ని భావిస్తారు. వీరంతా తలలు ఊపుకుంటూ డ్యాన్స్ చేసినట్టుగా ఊగిపోతారు.




# తుర్కియేకు భారీ దెబ్బ

**ఆ దేశ జ్యువెలరీ బహిష్కరిస్తున్నట్లు ప్రకటన!**

లఖ్‌నవూ: భారత్-పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు తలెత్తిన సమయంలో పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేకు దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయి.'బాయ్‌కాట్ తుర్కియే' పేరిట ఆ దేశంపై నేరుగా ప్రభావం పడేలా పలు భారతీయ సంస్థలు, వ్యాపారులు నిర్ణయాలు తీసుకొంటున్నారు. తాజాగా లఖ్‌నవూలోని ఆభరణాల వ్యాపారులు తుర్కియే డిజైన్ల జ్యువెలరీ దిగుమతి, అమ్మకం, ప్రదర్శనను బహిష్కరించాలని నిర్ణయించారు. దీంతో అక్షయ తృతీయ రోజున అమ్మకాల చార్ట్‌లో అగ్రస్థానంలో ఉన్న తుర్కియే ఆభరణాలు.. ఏకంగా బహిష్కరణకు గురయ్యే పరిస్థితికి చేరుకున్నాయి. ఇక ఆ దేశ ఆభరణాలు కొనేవారే ఉండరని పలువురు జ్యువెలరీ వ్యాపారులు విశ్వసిస్తున్నారు.లఖ్‌నవూలోని చౌక్ సరాఫా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆదిష్ జైన్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అక్షయ తృతీయ సందర్భంగా తుర్కియే డిజైన్ ఆభరణాలకు భారీ గిరాకీ ఏర్పడిందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే వ్యవహరించిన తీరుతో ఇకపై ఆ దేశ ఆభరణాలను దిగుమతి చేసుకోరాదని తాము నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. తుర్కియే నుంచి దిగుమతి చేసుకున్న వాటిలో ప్రధానంగా నెక్లెస్‌లు, ఉంగరాలు, ఇయర్‌టాప్‌లు ఉంటాయని, తాము ప్రతిరోజూ విక్రయించే 20 నెక్లెస్‌లలో ఐదు నెక్లెస్‌లు తుర్కియే నుంచి దిగుమతి చేసుకున్నవేనన్నారు. రోజువారీ విక్రయాల్లో ఆ దేశ డిజైన్ల వాటా 25శాతం ఉండేదని వివరించారు. లఖ్‌నవూ మహానగర్ సరాఫా అసోసియేషన్ అధ్యక్షుడు మనీశ్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. "మేం అన్ని తుర్కియే ఆభరణాల విక్రయాలను నిలిపివేశాం. గతంలో తుర్కియే నుంచి ఆభరణాలు మేం దిగుమతి చేసుకొనేవాళ్లం. ఇప్పుడు పూర్తిగా నిలిపివేశాం. ఆర్డర్లను సైతం రద్దుచేసుకున్నాం" అన్నారు.తుర్కియే, అజర్‌బైజాన్‌లతో అన్ని వ్యాపార లావాదేవీలను నిలిపివేయాలని భారత రత్నాభరణాల దేశీయ మండలి (జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్) పిలుపు ఇచ్చింది. "భారతలోని జెమ్ అండ్ జ్యువెలరీ రంగం భారత్‌కు మద్దతుగా ఐక్యంగా నిలుస్తుంది. వాణిజ్యం కంటే దేశానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మన పరిశ్రమ బలమైన సందేశం ఇవ్వడం ద్వారా ఐక్యతను చాటడం అత్యవసరం. ఆ రెండు దేశాలతో లావాదేవీలను నిలిపివేయాలని మేం ప్రతి వ్యాపారి, తయారీదారు, హెూల్‌సేల్ వ్యాపారులను కోరుతున్నాం" అని జీజేసీ ఛైర్మన్ రాజేశ్ రోకడే పిలుపునిచ్చారు.ఇంకోవైపు, దిల్లీలోని జేఎన్‌యూ, జామియా మిలియా ఇస్లామియా వర్సిటీతో పాటు హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం తుర్కియే వర్సిటీలతో చేసుకున్న పలు ఒప్పందాలను ఇప్పటికే రద్దు చేసుకోగా.. తాజాగా మరో రెండు ఐఐటీలు సైతం అదే బాటలో నిర్ణయం తీసుకున్నాయి. ఐఐటీ రూర్కీ, కాన్పూర్ విశ్వవిద్యాలయం తుర్కియేతో చేసుకున్న ఎంవోయూలను రద్దు చేసుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించాయి.మరోవైపు, దుష్ట పాక్‌కు వత్తాసు పలికిన తుర్కియే, అజర్‌బైజాన్ దేశాల పర్యాటక రంగంపైనా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత్ నుంచి వెళ్లే పర్యాటకులు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లు, భారతీయ సినిమా షూటింగ్‌లు తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు, తుర్కియే తీరుపట్ల యాపిల్ రైతులు సైతం భగ్గుమంటున్నారు.

# కర్రెగుట్టలో ఎన్‌కౌంటర్‌లపై స్వతంత్ర దర్యాప్తు జరపాలి

## కోఆర్డినేషన్ కమిటీ ఫర్ పీస్ (శాంతి సమన్వయ కమిటీ) డిమాండ్



**జనంసాక్షి:**కర్రెగుట్టలో జరిపిన నక్సల్-వ్యతిరేక ఆపరేషన్‌ను కోఆర్డినేషన్ కమిటీ ఫర్ పీస్ (శాంతి సమన్వయ కమిటీ) సభ్యులు కవిత శ్రీవాత్సవ, క్రాంతి చైతన్య ఖండించారు. దీనిపై స్వతంత్ర్య దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. 14న సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్, ఛత్తీస్‌గఢ్ డీజీపి సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించి ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో జరిపిన 21 రోజుల మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటించారు.కాగా శాంతి సమన్వయ కమిటీ ఈ ప్రకటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి మావోయి స్టు ఏక పక్షంగా కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలకు సిద్ధమని తెలిపిన సమయం లోనే కర్రెగుట్టల్లో ఈ ఆపరేషన్‌ను చేపట్టారు.దీనికి సంబంధించి ప్రభుత్వం నుండి వెలువడిన అధికారిక ప్రకటనలు పరస్పర విరుద్ధంగా, పొంతన లేకుండా ఉన్నాయి. మే 10 ఉదయం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు సింగ్ దేవ్ 22 మంది మావోయిస్టులు హతమయ్యారని చెప్పారు. అదే సాయంత్రం, డిప్యూటీ సీఎం కూడా అయిన హెూం మంత్రి విజయ్ శర్మ ఆపరేషన్ సంకల్ప్ అనేదే లేదని, 22 మంది చనిపోయారనేది కూడా అవాస్తవమని ప్రకటించాడు. ఇద్ద రు ప్రధాన ప్రభుత్వాధినేతలు చేసిన ఈ ప్రకటనలలోని వైరుధ్యం ప్రభుత్వంలో కనీస సమన్వయం లేదని బహిర్గత పరిచింది. మరొకవైపు మొత్తం ఈ ఆపరేషన్ సాధికారతనే ప్రశ్నించేదిగా ఉంది. ఏదేమైనా పారామిలిటరీ బలగా లు ఏ జవాబుదారీతనం లేకుండా హత్యాకాండ కొనసాగిస్తున్నాయని అర్థం అవుతోంది.ఈ ఆపరేష న్‌పై మాజీ సీఎం భూపేష్ బఘేల్ కూడా తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తారు. ప్రభుత్వ ప్రకటనల్లో ఒకదానికి మరోదానితో పొంతన లేకపోవడం, కొన్ని సోషల్ మీడియా పోస్టులను తొలగించడం, అధికారుల పరస్పర విరుద్ధ ప్రకటనలు, పారదర్శకత లోపించ డం వంటి అంశాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మృతదేహాలను గుర్తించేందుకు కుటుంబ సభ్యులు ఆసుపత్రులకు వచ్చినప్పుడు మృతదేహాలకు పురుగులు పడి కుళ్ళిపోయి గుర్తించలేని స్థితిలో ఉన్నాయని మీడియా బయటపెట్టింది.ఈ ఆపరేషన్ లో చనిపో యిన భద్రతా బలగాల సంఖ్యను కూడా చివరి వరకు నిగూఢంగా ఉంచారు. మే 11 నాడు నిర్వ హించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో 18 మంది గాయపడ్డా రని ప్రకటించారు. ఎటువంటి గాయాలు అని అడిగినప్పుడు 'భద్రతా కారణాలు' అనే సాకు చెప్పి జవాబు దాటవేశారు. ఇన్ని రోజులు శాంతి చర్చలు అని జపిస్తున్న ప్రభుత్వం, ఒక వైపు మావోయిస్టులు అందుకు తమ అంగీకారం తెలిపినప్పటికీ, ఇంతటి భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహించడం ప్రభుత్వం అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తోంది. ఆపరేషన్ ఏ స్థాయిలో నిర్వహిం చారో దాని బట్టి చూస్తే ఆ ఆపరేషన్ విజయవంతమైందని అట్టహాసంగా ప్రకటించడం, విజయదర్పాన్ని ప్రదర్శిస్తూ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో విషయాలలో ప్రశ్నలను ఎదుర్కొంటున్న ప్రభుత్వం వాటిని దాటవేయడానికి చేసిన ప్రయత్నంగానే కనబడుతోంది. ఎవరి మృతదేహాన్నైనా సరే గౌరవంగా సమాధి చేయవలసి ఉండగా, జెనీవా ఒప్పందం, రెడ్ క్రాస్ మార్గదర్శకాలను ఉల్లంఘించిన విధానం మధ్య భారతదేశంలో మోహరించిన పారామిలిటరీ బలగాలు ఎంత అమానవీయంగా వ్యవహరించాయో సూచిస్తుంది. ఆదివాసీల పట్ల, ఇతర మూలవాసీల పట్ల మరణానంతరం కూడా అమానవీయంగా వ్యవహరించడాన్ని చూపిస్తుంది. ఇది దేశంలోని ప్రతి ప్రజాస్వామిక స్వరం ఆగ్రహించాల్సిన విషయం.

**శాంతి సమన్వయ కమిటీ డిమాండ్లు:**
పదవీవిరమణ చేసిన సుప్రీం కోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తుల నాయకత్వంలో ప్రజాస్వామ్యవాదులు / మానవ హక్కుల కార్యకర్తల బృందం ద్వారా స్వతంత్ర విచారణ.మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ల పేరిట కొనసాగుతున్న యుద్ధాన్ని అంతర్యుద్ధంగా ప్రకటించి, ఐక్యరాజ్య సమితి, తదితర అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థల పర్యవేక్షణకు లోబడి పని చేయడం. మృతదేహాలపట్ల అమానుషంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు.'ఆపరేషన్ కగార్'ను వెంటనే ముగించి, కాల్పుల విరమణను ప్రకటించడం.విప్లవోద్యమానికి సంబంధించిన అంశాలను నిజాయితీగా పరిష్కరించే ఉద్దేశంతో సిపిఐ (మావోయిస్ట్)తో శాంతి చర్చలు ప్రారంభించడం.

# 25 లక్షల విలువైన 2500 గ్రాముల అల్ప్రజోలం పట్టివేత


- నిందితుల అరెస్ట్ - రెండున్నర లక్షలు స్వాధీనం
- వివరాలు వివరించిన జిల్లా పోలీస్ కమీషనర్



**బోధన్, మే 16 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా సాలూరు మండల శివారులోని ఒంటిమిట్ట హనుమాన్ ఆలయం వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత సోదాలు నిర్వహించిన రూరల్ పోలీసులు ఎంహెచ్ 15 హెచ్ డి నంబర్ గల స్కోడా కారులో తరలిస్తున్న 25 లక్షల విలువైన అల్ప్రజోలంను స్వాదీన పరచుకోవడంతో పాటు 8 సెల్ ఫోన్లు, రెండున్నర లక్షల నగదును సైతం స్వాధీన పరచుకోవడం జరిగిందని, ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య వివరించారు. వివరాల్లోకి వెళ్తే మహారాష్ట్ర రాష్ట్రం కరాడ్ సతారకు చెందిన అమర్ సింగ్ గత 2019 నుండి మహారాష్ట్రలోని సతారాలో సూర్య ప్రభ అనే పేరుతో ఫార్మా కెమికల్ కంపెనీని నడుపుతున్నాడు మరియు వ్యవసాయ ఎరువుల మధ్యంతర ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్నాడు. సుమారు 2 సంవత్సరాల క్రితం అతను మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లో బ్లీచ్ మరియు సౌందర్య సాధనాలను ఉపయోగించి రాశి ట్రేడర్ కెమికల్ ఫ్యాక్టరీ యజమాని అయిన విశ్వనాథ్ శిపంకర్‌తో పరిచయం పెంచుకున్నాడు. అతను పైన పేర్కొన్న పదార్థాలను చక్కెర కర్మాగారాలకు సరఫరా చేసేవాడు. సుమారు ఒకటిన్నర సంవత్సరం క్రితం అతను మరియు విశ్వనాథ్ శిపంకర్ పై ఇద్దరి సహాయంతో అల్ప్రజోలం తయారు చేసి, అవసరమైన వారికి భారీ ధరలకు విక్రయించాలని అనుకున్నారు. వారు సాలు రా కు చెందిన లక్ష్మణ్ గౌడ్ కు పదార్థాన్ని అమ్మడం కోసం షబ్బీర్ అలీ పాషామియ, పరమేశ్వర్ విజయ్ లను నియమించుకున్నారు. గత ఒకటిన్నర సంవత్సరం నుండి సరఫరా చేస్తూ వస్తున్నారు..ఈ నెల 15వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో అల్ప్రజోలంను విక్రయించాలని అనుకున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, మధ్యవర్తుల ముందు పంచనామా నిర్వహించి అల్ప్రజోలం 2.5 కిలోలు, స్కోడా కారు, (8) సెల్ ఫోన్లు మరియు నికర నగదు రెండున్నర లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, సీఐలు విజయ్ బాబు, వెంకట నారాయణ, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐ రమ తదితరులు పాల్గొన్నారు.

# 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు

- 128 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మౌలిక సదుపాయాల కల్పన
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 16 (జనం సాక్షి) :**
జిల్లాలో ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు, కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వికారాబాద్ జిల్లాలో వరి ధాన్య సేకరణపై మంత్రి ఆరా తీయగా.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టామని, ఇప్పటికీ 25 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివరించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతులకు నిర్దిష్టమైన సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## డీఐసీఎస్సీ ప్రాజెక్ట్‌లో ఖమ్మం జిల్లా పైలట్‌గా ఎంపిక

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :**
దేశవ్యాప్తంగా 10 జిల్లాల్లో ప్రారంభమైన డీఐసీఎస్సీ ప్రాజెక్ట్‌లో ఖమ్మం జిల్లాను ముఖ్యంగా (పాయిలట్‌గా) ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 137 మంది ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక సంఘాల) మహిళలు ఎంపికయ్యారు. సెర్ప్, సీఎస్సీ కలిసి, ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు మోడల్ సీఎస్సీ కేంద్రాలు స్థాపించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ కేంద్రాలు రాజీవ్ యువ వికాసం, డీఐసీఎస్సీ ద్వారా మంజూరవుతాయి. ఈ కార్యక్రమంలో 70 మంది మహిళలు ఆర్‌ఎస్‌ఈటీఐ సంస్థలో వ్యాపార శిక్షణ పొందారు. పీడీ డీపీఆర్వో సన్యాసయ్య, ప్రాజెక్ట్ నుంచి వచ్చిన సభ్యులు మహిళలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఐడిఓసీ కార్యాలయాన్ని సందర్శించి, డీపీఆర్వోకి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు అభినందనలు చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న మంచి కార్యక్రమాలకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐసీఎస్సీ రాష్ట్ర ఇంచార్జి హరికృష్ణ కుమార్, సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ ఫయాజ్, జిల్లా మేనేజర్ సురేష్, ఆర్‌ఎస్‌ఈటీఐ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.



## ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- ఈనెల 22 నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు
- రవాణా సౌకర్యంతో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 16 (జనం సాక్షి) :**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఇంటర్ పరీక్షల అధ్యక్షతన నిర్వహించిన ఇంటర్ పరీక్షల జిల్లా సమన్వయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహిస్తున్నందున దానికనుగుణంగా ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం లో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు 2 సెషన్ల లో నిర్వహిస్తున్నందున అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్ల ను జిల్లా విద్యాధికారి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా లోని 10 పోలీస్ స్టేషన్ల పరిధి లో 20 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్ లో 5217, ఒకేషనల్ లో 457 ద్వితీయ సంవత్సరం జనరల్ లో 2071, ఒకేషనల్ లో 314 విద్యార్థులు హాజరువుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకట రవణ ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ వివిధ శాఖల అధికారులు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ నాయక్ జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, సత్తయ్య, ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి ఎస్.ఈ. ట్రాన్స్కో రవి ప్రసాద్, పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5లోపు వేతనాలు చెల్లించాలి

**కామారెడ్డి, మే 16 (జనంసాక్షి) :** జిల్లాలో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం గళమెత్తారు. ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు నాయకుడు రాజనర్సు ఆధ్వర్యంలో కార్మికులు ఉదయం 5 గంటల నుండి పనులను నిలిపివేసి, మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ఆందోళన వెనుక కార్మికుల ఆవేదన, అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది.మున్సిపల్ ఎస్సై నాగేష్‌తో ఫోన్‌లో మాట్లాడినప్పుడు అసంబద్ధ సమాధానాలు, మున్సిపల్ కమిషనర్‌తో సంప్రదించినప్పుడు "ఇంకా సమయం పడుతుంది" అనే నిరాసక్త స్పందనలు కార్మికులను ఆందోళనకు గురిచేశాయి. ధర్నా సమయం లో ఏ అధికారి నుండి సరైన సమాధానం రాకపోవడం వారి నిరాశను మరింత పెంచింది. ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు అందాలి. నవంబర్ నుండి తొలగించిన 11 మంది కార్మికులను తిరిగి నియమించి, వారి ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. 60 ఏళ్లు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం, విద్యార్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలి.ఆరోగ్య సమస్యలున్న కార్మికుల స్థానంలో మానవీ య దృక్పథంతో బదిలీ అవకాశం ఇవ్వాలి. ఎస్సై నాగేష్, మున్సిపల్ కమిషనర్‌లు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా, బెదిరింపులకు దిగుతున్నారని సిఐటియు ఆరోపించింది. రివ్యూ మీటింగ్‌ల పేరుతో కార్మికులను వేధించడం, రాజకీయ నాయకుల మద్దతుతో కొందరు అధికారులు కార్మికుల మధ్య విభేదాలు సృష్టించడం ఆందోళనకరం. మున్సిపల్ వ్యవస్థలో ఎక్కువగా దళితులు, మధ్యతరగతి కార్మికులు ఉండగా, వారి హక్కులను కాలరాస్తున్న ఈ వైఖరి సరికాదు.

స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. సీఆర్ 271 ప్రకారం తొలగించిన కార్మికులకు న్యాయం చేయాలి. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవీయ దృక్పథంతో కార్మికుల హక్కులను కాపాడాలి.

ఈ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజనర్సు, కార్యదర్శి మహబూబ్, శానిటేషన్ ఉపాధ్యక్షులు సంతో ష్, దీవెన, శివరాజు, జ్యోతితో పాటు కార్మికులు గురియాల నర్సింలు, లక్ష్మీ, రాజ్, బెల్లి, కిషన్, యాదగిరి, అంజి, లడ్డు, ఇంద్ర, సావిత్రి పాల్గొన్నారు.

# అహల్య భాయ్ చేసిన సేవలను ప్రజలకు వివరించాలి

**బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, శివ ప్రకాష్ జీ**



భారతీయ సమాజంలో అహల్య భాయ్ హెూల్కర్ కు ప్రత్యేక చరిత్ర ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన " అహల్య భాయ్ హెూల్కర్ 300 వ జయంతికి సంబంధించి నిర్వహించిన వర్క్ షాప్ కు జాతీయ సహ సంఘటన మంత్రి శివ ప్రకాష్ జీ, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డిలతో కలిసి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అహల్య భాయ్ హెూల్కర్ యొక్క జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో వివరించాలని ఆయన కోరారు. జాతీయ సహ సంఘటన మంత్రి శివ ప్రకాష్ జీ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో అహల్య భాయ్ హెూల్కర్ 300 వ జయంతి ఉత్సవాలు జరుగుతాయని ఆయన వివరించారు. జిల్లాలలో మహాహారతి కార్యక్రమంతో పెద్దఎత్తున ప్రారంభం కానుందని ఆయన తెలిపారు. ఈ పది రోజులలో శోభయాత్రలు, వర్క్ షాపులు వంటి అనేక కార్యక్రమాలు జరుగుతాయని శివ ప్రకాష్ జీ పేర్కొన్నారు. రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ హిందు దేవాలయాల పరిరక్షణ కోసం అహల్య భాయ్ హెూల్కర్ చేసిన కృషిని గర్వించాలని ఆయన కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అహల్య భాయ్ హెూల్కర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆమె పాలనా కాలంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కొరకు జీవించిందని ఆయన అన్నారు. మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సమత మాట్లాడుతూ మహిళలంతా అహల్య భాయ్ హెూల్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కో - కన్వీనర్లు డా. భోగ శ్రావణి, బండారు శైలజ, అజ్మీర బాబీ, సుధ పాల్గొన్నారు.

# టిసాట్ లక్ష్యం ఇంటింటికి ఉన్నత విద్య

- టి-సాట్ ను సందర్శించిన ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం
- అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో టిసాట్ ఉన్నత విద్య పాఠాలు
- టిసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



**బోధన్, మే 16 ( జనంసాక్షి ) :**
ఉన్నత విద్యలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలనే సంకల్పంతో, ప్రతీ ఇంటికి ఉన్నత విద్యను చేర్చాలనే టిసాట్ ఆశయంతో కలిసి పనిచేస్తామని ఉస్మానియా యునివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అన్నారు. నేడు రిజిస్ట్రార్ ఇతర ఓయూ అధ్యాపక బృందంతో కలిసి అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలోని టిసాట్ చానల్‌ను సందర్శించారు. టిసాట్ స్టూడియోలను కలియ తిరిగిన వీసీ అక్కడి అధునాతన టెక్నాలజీతో కూడిన ఎక్విప్మెంట్, స్టూడియోలు, పోస్ట్ ప్రొడక్షన్ యూనిట్, కెమెరాలు, డిజిటల్ బోర్డులను స్వయంగా తిలకించారు, గతంలో కుదిరిన ఎంఓయూ ప్రకారం టిసాట్ తో కలిసి విస్తృతంగా పనిచేస్తామని ఈ సందర్భంగా వీసీ తెలియజేసారు.
దేశంలోనే డిజిటల్, ఆన్లైన్, శాటిలైట్ మాధ్యమాల ద్వారా అత్యుత్తమ కంటెంటును అందిస్తున్న ఏకైక ఛానల్ టిసాట్ మాత్రమే అన్నారు, రాబోయే రోజుల్లో టిసాట్ మాధ్యమంగా ఉన్నత విద్యకు సంబందించిన నాణ్యమైన కంటెంటును రూపొందించి విద్యార్థులకు అందిస్తామని, ఇందకోసం ప్రతిష్టాత్మక ఓయూ కు చెందిన వివిధ సబ్జెక్టు నిపుణులతో టిసాట్ వేదికగా కార్యక్రమాల రూపకల్పనకు ఓయూ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. దేశంలో అత్యధిక శాతం ఉన్న యువత ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని వీసీ కోరారు.
ఈ కార్యక్రమంలో టిసాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విద్యను అందరికీ చేర్చేందుకు టిసాట్ కృషి చేస్తుందని, మూడవ తరగతి నుండి పీజీ వరకూ అకడమిక్ కంటెంట్ తో పాటు, కానిస్టేబుల్ మొదలు గ్రూప్స్ వరకూ కాంపిటేటివ్ పరీక్షలకు సంపూర్ణమైన కంటెంటును అందిస్తుందన్నారు. నేడు టిసాట్ ఆహ్వానం మేరకు స్టూడియోను సందర్శించిన ఓయూ వీసీ, ఇతర అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు ఉస్మానియా సహా పలు ప్రతిష్టాత్మక యూనివర్శిటీలతో టిసాట్ ఎంఓయూ కుదుర్చుకుని అత్యుత్తమ కంటెంటును అందిస్తుందని, రాబోయే రోజుల్లో ఓయూతో కలిసి మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నత విద్యను ప్రతీ ఇంటికి చేర్చే లక్ష్యాన్ని సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ దిశలో ప్రతీ యూనివర్శిటిని టిసాట్ ఆహ్వానిస్తుందని, వారి భాగస్వామ్యాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, టిసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డిలతో పాటు, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.జి.నరేష్ రెడ్డి, వీసీ ఓఎస్డి ప్రొ. జితేందర్ కుమార్ నాయక్, ఓయూ యూజీసీ అఫైర్స్ డీన్ ప్రొ. లావణ్య, ఈఎంఆర్సీ డైరెక్టర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా.. దేశానికి ఆదర్శం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి (జనంసాక్షి):**
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయం లో జరిగిన భూ భారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తదితరులు సమక్షంలో ఉన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం స్వార్థపూరితంగా, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ధరణి చట్టాన్ని రూపొందించిందని విమర్శించారు. దీనికి విరుద్ధంగా, ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల 20 చట్టాలను అధ్యయనం చేసి, వేల మంది ప్రజల అభిప్రాయాలతో భూ భారతి చట్టాన్ని తీర్చిదిద్దిందని తెలిపారు. "ఈ చట్టం రైతులకు భరోసా, భద్రత కల్పించడమే కాక, దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు. గతంలో ధరణి చట్టం కింద సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం కాలేదని, భూ సరిహద్దులు, కొలతల సమస్యలు కొనసాగాయని ఆయన గుర్తు చేశారు. భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించడమే కాక, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చామని వివరించారు. కర్ణాటక మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని, రాష్ట్రవ్యాప్తంగా 6,000 లైసెన్స్‌డ్ ప్రైవేట్ సర్వేయర్లను నియమించి, శిక్షణ ఇచ్చి, డిజిటల్ మ్యాప్‌ల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసినట్లు తెలిపారు.
గతంలో ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారులే గ్రామాలకు వచ్చి, ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారిని నియమించి, భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. అసైన్డ్ భూములకు హక్కులు కల్పించడం, పేదలకు భూములు పంచడం ఈ చట్టం లక్ష్యమని ఆయన తెలిపారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని, జూన్ 2 నాటికి ఈ గ్రామాల భూ సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. తహసిల్దార్ నుంచి సీసీఎల్ఏ వరకు ఐదు అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, భూ సమస్యల వల్ల రైతులు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఇబ్బందులను గుర్తు చేస్తూ, భూ భారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం లక్ష్యమని అన్నారు. భూమికి 'భూ దార్ కార్డు' ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, రుద్రంగి వంటి భూ పోరాట చరిత్ర ఉన్న ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, భూ సమస్యల పరిష్కారానికి ఐదు అంచెల వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు వివరించారు.
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో భూ సమస్యలు కోర్టుకు వెళ్లేవని, ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా వాటిని సులభంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు రుద్రంగిలో 243 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వేములవాడ నియోజకవర్గానికి అదనంగా 1,750 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, సమీకృత గురుకులాల నిర్మాణం వంటి పథకాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి నాడు భూ భారతి పోర్టల్‌ను ప్రారంభించామని, రుద్రంగి మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసి 1,027 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. గతంలో ధరణి సమస్యల పరిష్కారంలో జిల్లా మొదటి రెండు స్థానాల్లో నిలిచినట్లు, భూ భారతి పోర్టల్‌లోనూ అదే స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
మంత్రి రుద్రంగి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన భూ భారతి హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి, రైతుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల వివరాలను తెలుసుకున్నారు. రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని కోరగా, వాటిని వేగంగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ వెంకట రమణయ్య, హౌసింగ్ పీడీ శంకర్, తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం, భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. "ఈ చట్టం రాజకీయాలకు అతీతంగా, అందరి కోసం" అని పిలుపునిచ్చారు.



# మాది రైతుల ప్రభుత్వం

- రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు
- బిసి, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 16 (జనంసాక్షి) :** మాది రైతుల ప్రభుత్వమని,రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దని బిసి,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం వేములవాడ అర్బన్ రెవెన్యూ మండల కార్యాలయం నుండి సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సిఎస్ ,జిల్లాల కలెక్టర్లు,ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు ,దొడ్డ వడ్లు కొనుగోలు చేస్తుందన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎస్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ జరిగింది.రుద్రంగిలో కార్యక్రమం ఉండడం వల్ల వేములవాడ నుండి ఈ సమావేశానికి హాజరు కావడం జరిగిందన్నారు.
అధిక తూకం లేకుండా,ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండం చర్యలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డబ్బులు ఆలస్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులకు ఇబ్బంది కలిగితే టోల్‌ఫ్రీ నెంబర్‌కి పిర్యాదు చేయలని,రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని బయట దళారులకు అమ్ముకోవద్దన్నారు.ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందనీ,పంట ఎండిపోయింది అనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా,నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నామన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారికి సంజీవ్ గోయెంకా భారీ విరాళం

తిరుమల శ్రీవారికి భక్తులు తమకు తోచినంత విరాళాలు అందిస్తుంటారు. ఈ క్రమంలో తిరుమల శ్రీవారికి ఐదు కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సమర్పించారు పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్ సంజీవ్ గోయింక శ్రీవారికి ఐదు కోట్ల రూపాయల విలువగల ఐదు కేజీల బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు. ఈ ఆభరణాలలో శ్రీవారి కటి హస్తం (నడుము భాగం అలంకరించే ఆభరణం), వరద హస్తం (దయచూపే భుజానికి సంబంధించిన ఆభరణం) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శుక్రవారం (మే 15న) ఉదయం ఆయన తిరుమల శ్రీవారి ఆలయాన్ని లక్నో టీం ఓనర్ దర్శించుకుని, ఆలయ అధికారులకు ఈ విలువైన బంగారు ఆభరణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సంజీవ్ గోయింకకు ప్రత్యేక సత్కారం అందించారు. విరాళం స్వీకరించిన అనంతరం టీటీడీ అధికారులు ఆయనకు శ్రీవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. సంజీవ్ గోయెంకా మాట్లాడుతూ, "తిరుమల శ్రీవారి దివ్యదర్శనం కలగడం జీవితంలో గొప్ప అనుభవం, స్వయంగా ఆయనకు సేవ చేయడం అనేది ఎంతో గొప్ప సందర్భం అని పేర్కొన్నారు.

# వరుణుడు కరుణించేనా?

- కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు సైతం వర్షం అడ్డంకి
- సంక్లిష్టం కానున్న కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లోని 58వ మ్యాచ్ శనివారం, మే 17న రాత్రి 7:30 గంటలకు జరగనుంది. బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఆర్సీబీ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా.. మరో విజయంతో ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆర్సీబీ భావిస్తోంది. అదే సమయంలో ఆరవ స్థానంలో ఉన్న కేకేఆర్ ఇంకా ప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే తరువాత మ్యాచ్ లో తప్పనిసరిగా విజయం సాధించాలి. కానీ ప్రతికూల వాతావరణం కేకేఆర్ అవకా శాలను దెబ్బతీసే అవకాశం ఉంది. గురువారం బెంగళూరు నగరంలో భారీ వర్షం కురిసింది. తాజా వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం, శనివారం సైతం వర్షం కురిసే అవకాశం ఉంది. ఇదివరకే వర్షం కారణంగా కేకేఆర్ ఆడాల్సిన ఓ మ్యాచ్ రద్దు అయింది.

వర్షం కారణంగా శనివారం జరగాల్సిన కేకేఆర్ × ఆర్సీబీ మ్యాచ్ కనుక రద్దు అయితే, రెండు జట్లకు ఒక్కో పాయింట్ లభిస్తుంది. ఆర్సీబీ ఆ ఒక్క పాయింట్‌తో ప్లేఆఫ్ అర్హత సాధించనుంది. మరోవైపు వర్షం కేకేఆర్ ప్లే ఆఫ్ అవకాశాలను తుడిచిపెట్టినట్లే. కోల్‌కతా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14 లీగ్ దశ మ్యాచ్‌లలో 12 మ్యాచ్‌లు ఆడి, 5 గెలిచింది, 6 ఓడింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. వారికి ఖాతాలో ప్రస్తుతం 13 పాయింట్లు ఉన్నాయి. 2 లీగ్ దశ మ్యాచ్‌లు (మే 17న ఆ, మే 25న ఎస్ఆర్‌హెచ్‌తో) మిగిలి ఉన్నాయి.

రేపు కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయితే మ్యాచ్ నుంచి లభించే ఒక్క పాయింట్ వారిని 14కి తీసుకువెళుతుంది. అది టాప్ ఫోర్ ఫినిష్‌కు సరిపోదు. కనుక కేకేఆర్ ప్లేఆఫ్ ఆశలు సజీవంగా నిలవాలంటే కనీసం 16 పాయింట్లకు దాటాలి. అప్పుడు కనీసం చివరి వరకు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడి కేకేఆర్ ప్లే ఆఫ్ ఆశలు ఉంటాయి. 16 పాయింట్లు పొందడానికి లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంటుంది. ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లపై విజయం సాధిస్తేనే కోల్‌కతాకు ప్లే ఆఫ్ ఆశలు ఇంకా మిగిలి ఉంటాయి.

ఐపీఎల్ లీగ్ దశలో కనీసం 16 పాయింట్లు సాధించిన జట్లకు ప్లేఆఫ్స్‌లో స్థానం దక్కుతోంది. అయితే 16 పాయింట్లు దక్కినా సరైన రన్ రేట్ లేకపోతే ఆ జట్టు ఇంటి దారి పట్టనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ శనివారం రాత్రి రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించగలిగితే, వారు కీలకమైన 2 పాయింట్లను సాధిస్తారు. పాయింట్స్ టేబుల్‌లో 15 పాయింట్లకు చేరతారు. అయితే, ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి కేకేఆర్ కచ్చితంగా మిగిలిన 2 మ్యాచ్‌లలో ఆర్సీబీ, సన్‌రైజర్స్‌లపై విజయం సాధించక తప్పదు. అప్పుడు డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ లీగ్ దశను 17 పాయింట్లతో ముగించి ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా నిలుపుకుం టుంది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు నిలిపివేయబడింది. ఈ టోర్నమెంట్ ఇప్పుడు మే 17 నుండి ఆర్సీబీ × కేకేఆర్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది.

*టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి అన్నాడు.*



## ఐపీఎల్‌కు మిచెల్ దూరం

ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో.. విదేశీ క్రికెటర్లు ఐపీఎల్‌ను వీడి వెళ్లిన విషయం తెలిసిందే. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను అర్ధాంతరంగా ఆపివేయడంతో.. కొందరు విదేశీ ఆటగాళ్లు తమ దేశానికి వెళ్లిపోయారు. అయితే శనివారం నుంచి మళ్లీ మ్యాచ్‌లు పునర్ ప్రారంభంకానున్న నేపథ్యంలో. . కొందరు ఆటగాళ్లు తిరిగి వచ్చేందుకు వెనుకాడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న స్పీడ్ బౌలర్ మిచెల్ స్టార్క్.. మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు రావడం లేదని స్పష్టం చేశారు. జట్టుతో మళ్లీ కలవడం లేదని ఫ్రాంచైజీలకు స్టార్క్ చెప్పినట్లు సమాచారం ఉన్నది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో మిచెల్ స్టార్క్ ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. ఈ సీజన్‌లో ఆ జట్టు తరపున అతను 11 మ్యాచుల్లో 14 వికెట్లను తీశాడు. అయితే ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్‌కు వెళ్లాలన్న సంకల్పంతో ఉన్న నేపథ్యంలో స్టార్క్ లేకుండా మిగితా టోర్నీ ఆడడం ఆ జట్టుకు కష్టమే కానున్నది. డీసీ జట్టుకు మళ్లీ ఫా డూప్లిసెస్ జత కలుస్తాడో లేదో ఇంకా స్పష్టంగా తెలియదు. కేవలం లీగ్ దశలో ఆడేందుకు మాత్రమే మళ్లీ జట్టుతో కలవనున్నట్లు ట్రిస్టన్ స్టబ్స్ తెలిపాడు. ఆ తర్వాత వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు వెళ్లనున్నట్లు అతను పేర్కొన్నాడు. జేక్ ఫ్రేజర్ మెగుర్క్ స్థానంలో ముస్తాఫిజుర్ రెహ్మన్‌ను డీసీ తీసుకున్న. జేక్ ఫ్రేజర్ మళ్లీ ఇండియాకు రావడం లేదు. ముస్తఫిజుర్ రెహ్మన్‌కు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ రావాల్సి ఉంది. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ .. ఆర్సీబీ జట్టుతో జత కలిసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా వెళ్లిన అతను మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు ఇండియా వస్తున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత కోల్పోయినా.. ఆ జట్టు ఆటగాళ్లు పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ మళ్లీ ఐపీఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఆ క్రికెటర్లు నేరుగా లండన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్‌కు వెళ్తారు.

## ఈ ఏడాది ఐపీఎల్ నుంచి మయాంక్ యాదవ్ ఔట్



లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పి తిరగబెట్టడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి ఔటయ్యాడు. నిజానికి గతేడాదిగా గాయాలతో సతమతమవుతున్న మయాంక్.. ఈ ఏడాది ఐపీఎల్లోనే పునరాగమనం చేశాడు. గతేడాది ఐపీఎల్లో 150 వేగంతో టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారిన మయాంక్.. ఆ సీజన్ లో అదరగొట్టాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 9 టీ20లే ఆడటం గమనార్హం. ఎక్కువగా వెన్ను నొప్పితో తను రిహాబిలిటేషన్ కే పరిమితం అవుతున్నాడు. గతేడాది ఐపీఎల్ తర్వాత బంగ్లాదేశ్‌తో సిరీస్ కోసం జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే ఆ తర్వాత వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ పునరావాసానికే పరిమితం అయ్యాడు. ఇక తాజా ఐపీఎల్లో లక్నో తరపున రెండు మ్యాచ్ లు ఆడిన మయాంక్.. వంద పరుగులిచ్చి, కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. గాయం కారణంగా మయాంక్ వేగం పడిపోయింది. కనీసం 15 కిమీ తక్కువ స్పీడ్ తో తను బౌలింగ్ చేస్తున్నాడు. అలాగే బౌలింగ్ యాక్షన్ లోనూ మార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. కేవలం 22 ఏళ్ల వయసులో దూసుకొచ్చిన ఈ యువకెరటం గాయాల కారణంగా వెనుకంజ వేయడంతో విశ్లేషకులు పెదవి విరుస్తున్నా రు. బీసీసీఐ భవిష్యత్తు ప్రణాళికల్లో ఉన్న మయాంక్.. తాజా గాయాలతో తను సత్తా చాటాలేక పోతున్నాడు. గతేడాదిగా వేళ్ల మీద లెక్కపెట్టగలిగే మ్యాచ్ లనే తను ఆడాడు. సుదీర్ఘకాలం పునరావాసంలో ఉండటంతోపాటు చికిత్స తర్వాత గాయాలు మళ్లీ తిరగబెట్టడం బీసీసీఐని కలవరపరుస్తోంది. సుదీర్ఘమైన పునరావాసం తీసుకున్న తర్వాత కూడా గాయాలు మళ్లీ తిరగబెట్టడంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బెంగళూరులో గతంలో ఎన్సీఏ పేరుతో పరిచితమైన ఈ సంస్థ పేరును ఎస్ఓఈ గా మార్చారు. ఇక పునరావాసం, చికిత్స తర్వాత కూడా మయాంక్ తోపాటు మరో స్పీడ్ స్టర్ ఉమ్రాన్ మాలిక్ కూడా గాయాలతో ఆటకు దూరం కావడం, అక్కడి నిపుణుల పనితీరును ప్రశ్నించేలా చేస్తోంది. ఇక మయాంక్ విషయానికొస్తే తను పూర్తిగా కోలుకోకముందే ఒత్తిడికి తలొగ్గి ఫిట్ నెస్ సర్టిఫికేట్ ఇచ్చారా..? అనే దౌటనుమానం వ్యక్తం అవుతుంది. ఏదేమైనా తన స్పీడ్ తో క్రికెట్ ప్రేమికులను పులకరించేలా చేసిన మయాంక్.. ఇలా గాయాలతో ఆటకు దూరం కావడం సగటు అభిమానులను కలవరపరుస్తోంది. ఏదేమైనా ఈ సీజన్ లోనైనా సత్తా చాటాలని భావించిన లక్నో యాజమాన్యానికి.. గాయం తిరగబెట్టడంతో మయాంక్ దూరం కావడం షాక్ గా మారింది. అతని స్థానంలో న్యూజిలాండ్ కు చెందిన విలియం ఓ రౌర్క్ ను రీప్లేస్మెంట్ గా తీసుకుంది. తను సత్తా చ్ఛాటాలని లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.

## ఆర్సీబీ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచింది

- త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుంది
- ఆర్సీబీ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)కి ఒక్క ఐపీఎల్ ట్రోఫీ లేదని, ఈ సారి గెలుస్తారా? అన్న ప్రశ్నకు ఆ జట్టు కెప్టెన్ రజత్ పటీదార్ ఆగ్రహానికి గురయ్యాడు. ఆర్సీబీకి ట్రోఫీ లేదని ఎవరూ అనలేరని, తమ మహిళల జట్టు ఒక టైటిల్ గెలిచిందని చెప్పాడు. త్వరలోనే పురుషుల జట్టు కూడా టైటిల్ అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశాడు. ప్రముఖ క్రికెట్ హోస్ట్ మయంతి లాంగర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రజత్ పటీదార్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'మాకు ఒక ట్రోఫీ ఉంది. మా మహిళల జట్టు టైటిల్ గెలిచింది. వాళ్ల విజయం ఆదర్శం. మాకు ట్రోఫీ లేదని ఎవరూ అనలేరు. నేను కెప్టెన్ అయిన తర్వాతే ఆర్సీబీ ఎంత పెద్ద ఫ్రాంచైజీ అనే విషయం తెలిసిందే. నాకు కూడా ఆర్సీబీ అంటే చాలా ఇష్టం ఉండేది. విరాట్ భాయ్, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ కారణంగానే నేను ఐపీఎల్ చూడటం స్టార్ట్ చేశాను. వారిని టీవీలో చూస్తూ నేను కూడా జీవితంలో ఒక్కసారైనా ఆర్సీబీకి ఆడాలనుకునేవాడిని.' అని తెలిపాడు. ఆర్సీబీ జట్టులోకి తాను రిప్లేస్‌మెంట్ ఆటగాడిగా రావాలనుకోలేదని, బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌పై కూర్చోవడం తనకు నచ్చదని తెలిపాడు. వేలంలో ఆర్సీబీ కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు చెప్పుకొచ్చాడు. 'ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు నిన్ను తీసుకుంటాం. రెడీగా ఉండని ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి మెసేజ్ వచ్చింది. కానీ మెగా ఆక్షన్‌లో నన్ను ఆర్సీబీ కొనుగోలు చేయలేదు. దాంతో తీవ్ర కోపం వచ్చింది. బాధగా అనిపించింది. ఆ తర్వాత లవ్నిత్ సిసోడియా గాయపడటంతో నన్ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు. నిజం చెప్పాలంటే రీప్లేస్‌మెంట్‌గా రావడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అక్కడ నాకు ఆడే అవకాశం రాదని తెలుసు. డగౌట్‌లో కూర్చోవడం నాకు ఎప్పుడూ ఇష్టం ఉండదు' అని రజత్ పటిదార్ చెప్పుకొచ్చాడు. ఆ సీజన్‌లో రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్ అసాధారణ ప్రదర్శనతో దుమ్మురేపాడు. ఆ తర్వాత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకొని ఈ సీజన్‌లో సారథ్య బాధ్యతలు అందుకున్నాడు.

## అంతర్జాతీయ డెంగ్యూ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం

- "నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత" : కొప్పులనర్సింహ్మ రెడ్డి




**హయత్‌నగర్ :** డివిజన్ పరిధిలో అంతర్జాతీయ డెంగ్యూ డే సందర్భంగా ఆరోగ్య శాఖ, ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు నుండి ర్యాలీ, డెంగ్యూ నివారణకు చంద్రపురి కాలనీ కమిటీ హాల్ లో అవగాహన కార్యక్రమానికి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ అంతర్జాతీయ డెంగ్యూ డే శుభాకాంక్షలు తెలియజేశారు. హోవనంచి పద్ధతులు పాటించడం ద్వారానే డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించవచ్చు అని సూచించారు. ప్రజలందరూ ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, కూలర్లలో, ప్లాస్టిక్ బాటిల్స్ లలో, పాత డబ్బాల్లో నిల్వ నీటిని తొలగించాలి. పారిశుద్ధ్యం పై అవగాహన పెంచుకుంటేనే మనం డెంగ్యూ, గున్యా, జికా వంటి వ్యాధులను నియంత్రించగలం అని తెలిపారు.

వివిధ కాలనీ వాసులకు ప్రత్యక్ష చర్చల ద్వారా డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. డెంగ్యూ అనేది ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి. ఇది ప్రధానంగా "ఏడిస్ ఈజిప్టీ" అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ దోమలు ఎక్కువగా మన ఇళ్లలో నిల్వ నీటి ప్రాంతాల్లో వృద్ధి చెందుతాయి. అందుకే మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు."మన నగరాన్ని డెంగ్యూ రహితంగా మార్చడం మనందరి బాధ్యత" అని వారు అన్నారు. జిహెచ్ఎంసి తరపున నుండి ప్రతిరోజు వివిధ కాలనీ లలో మేము మబ్బు ప్రదేశాల్లో ఫాగ్గింగ్, లార్విసిడ్ స్ప్రేలు చేస్తున్నాం. కానీ ప్రజల సహకారం లేకుండా దీన్ని పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు కాబట్టి, ప్రతి ఒక్కరూ హోవనంచి పద్ధతులు పాటించాలి, వారి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అందు వలన దోమల నివారణతో పాటు డెంగ్యూ వ్యాధిని అరికట్టగలమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు మాధవ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది, చంద్రపురి కాలనీ, సూర్యోదయం నగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, వేమారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలలో యాదవుల పాత్ర కీలకం కావాలి

**శిక్షణ తరగతులలో రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్**

**బోడుప్పల్-జనంసాక్షి :**

చట్టసభలలో యాదవుల పాత్ర కీలకంగా ఉండాలని యాదవుల విద్యావంతుల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. యాదవుల విద్యావంతుల వేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఆరాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల జిల్లా యాదవ్ విద్యావంతుల వేదిక శిక్షణ తరగతుల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విద్యావంతుల వేదిక వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ విద్యావంతుల రాష్ట్రంలో యాదవుల జనాభ అక్షరాస్యత శాతంలో వెనుకబడటం వల్ల సామాజిక,ఆర్థిక, రాజకీయ ఇలా అన్ని రంగాల్లో యాదవుల వెనుకబడిపోయారని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చదువుకోలేని ప్రతి బిడ్డను చదువుకునేల, ప్రోత్సాహం అందిద్దామని దాని కోసం ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లల కోసం రాష్ట్ర యాదవుల అంతా కలిసి 50 లక్షల పైగా స్వతహాగా అందించారని అన్నారు. వచ్చిన డబ్బులతో హైదరాబాద్ నగరంలో మంచి వసతి కలిగిన గృహం కోసం 600 గజాల స్థల సేకరణ చేపట్టాలని నిర్ణయించామని త్వరలోనే వసతి గృహం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. జిల్లా కన్వీనర్ సైదులు యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించాలంటే మొదట విద్యలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్చుత పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజి కార్పొరేటర్ పాశం శశిరేఖ బుచ్చి యాదవ్, సంఘం సభ్యులు అయోధ్య యాదవ్, సురేష్, కృష్ణయ్య, సత్యనారాయణ, అక్షిత్, నాగయ్య, లింగయ్య, కొమురెల్లి, దండెబోయిన రవి, దేవేందర్ పాశం సత్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లండ్ పర్యటనకు శ్రేయస్ అయ్యర్ దూరం..

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా 5 టెస్టల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభం కానుంది. టీమిండియా స్టార్ ఆటగాళు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపిక సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. కోహ్లీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. అయితే కోహ్లీ స్థానాన్ని శ్రేయస్ అయ్యర్ మాత్రమే భర్తీ చేయగలడని మాజీ క్రికెటర్లతో పాటు అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రేమించిన అమ్మాయి దక్కలేదని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



**చేవెళ్ల, మే 16 (జనంసాక్షి) :** ప్రేమించిన అమ్మాయి దక్కలేదని మనస్థాపన చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రవి (22) పుట్టినప్పటి నుంచి తల్లి బాబమ్మకి టిబి వ్యాధితో బాధపడుతుంది. దీంతో తండ్రి తల్లిని వదిలేయడంతో మేనమామ దగ్గర ఉండి ఇంటర్ వరకు చదువుకున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగో లేకపోవడంతో చదువు మధ్యలో మానేసి ఆటోను కొనుగోలు చేసుకొని నడుపుతూ తల్లికి వైద్యం చేయిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి నార్సింగ్ లో నివాసం ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో ఇల్లు నిర్మాణం కోసం అప్పులు చేశాడు. గత కొన్ని రోజులుగా ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు కుటుంబ సభ్యులకి తెలిపాడు. అమ్మాయి కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. అమ్మాయికి వేరే వ్యక్తితో వివాహం నిశ్చయించారు. ఈ విషయం తెలిసి మనస్థాపన చెంది గురువారం సాయంత్రం బయటకు వెళ్ళొస్తానని తనతో ఉన్న స్నేహితులకు చెప్పి ఆటో తీసుకొని బయటికి వెళ్ళాడు. రాత్రి మండల పరిధిలోని ముడిమ్యాల కంచే లో రోడ్డు పక్కన ఆటో ఆపి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం నగరంలోని మార్కెట్ కి వెళ్తున్న రైతులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మాన్సూన్‌కు అందరూ సిద్దంగా ఉండాలి

**కమిషనర్ ఆర్.వి కర్ణన్**




**హైదరాబాద్ సిటీ, మే 16(జనంసాక్షి):**

వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మాన్సూన్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ లతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మాన్సూన్ సీజన్‌లో నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీ-సిల్టింగ్ పనుల పురోగతి, వాటర్ లాగిన్ పాయింట్లు, వర్షాలతో సంభవించే సంక్షోభ పరిస్థితుల పరిష్కారం పై చర్చించి పలు సూచనలు చేశారు. జోన్ వారిగా సమస్యల పరిష్కారాల పై సమీక్షించారు. నగరంలోని ప్రధాన నాలాలు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ లను వేగవంతంగా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగిన్ పాయింట్ లకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ను అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ రెస్పాన్స్ టీమ్ వాహనానికి జీహెచ్ఎంసీ లోగో తో సైనేజి బోర్డు పెట్టాలని, వారి ఫోన్ నెంబర్లను అన్ని పోలీస్ స్టేషన్‌లో (ఎస్‌హెచ్‌ఓ) ఇవ్వాలని తెలిపారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. ట్రాఫిక్ జాంలు, ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ ను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మాన్సూన్ సమయంలో సమస్యలకు వేగంగా పరిష్కరించేలా ఆయా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పని చేయుచున్న డిప్యూటీ ఈఈలు, ఏఈఈలు 24 గంటల పాటి అందుబాటులో ఉండాలని పోలిస్ కంట్రోల్ రూం వద్ద జిహెచ్ఎంసి స్టాఫ్ షిఫ్ట్ సిస్టమ్ 24 గంటల పాటు పని చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆదేశించారు

రానున్న వర్షాకాలంలో కలిసి కట్టుగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. మేజర్ సమస్యగా ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్ పరిష్కారానికి పోలీస్ ఏసిపి, జోనల్ కమిషనర్ సంయుక్తంగా పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాన్సూన్‌లో మిగతా శాఖలు భాగస్వామ్యులుగా ఉన్న శాఖ లా తో కాన్సర్జెన్సీ మీటింగ్ త్వరలో ఏర్పాటు చేస్తానని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. వీధి లైట్ ల సమస్యల ను వెను వెంటనే పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన పిర్యాదులలో 70 శాతం పరిష్కరించినట్లు తెలిపారు. జడ్‌సి, ఇంజనీరింగ్ నిర్వహణ శాఖ అధికారులు కూడా తరచూ పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలి సూచించారు. ప్రత్యేకంగా అడిషనల్ కమిషనర్ నియమించినట్లు తెలిపారు.

ఈఈఎస్ఎల్ అగ్రిమెంట్ ముగియడంతో మే 1 వ తేదీ నుండి జిహెచ్ఎంసి నిర్వహిస్తున్నట్లు, జోన్ వారిగా స్ట్రీట్ లైట్ సంబంధించింది సామాగ్రి కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అడిషనల్ సిపి జోయల్ మాట్లాడుతూ రోడ్డు త్రవ్వకాలు చేసి విడిచి పెట్టకుండా వెంటనే తొంగించాలని తద్వారా వర్షాల సందర్భంలో ట్రాఫిక్ ఇబ్బందులు గురవుతున్నది. ఈలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెట్లు పడిపోవడం వలన కూడా ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్నదని ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతంలో ముందస్తుగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా వర్షాల సందర్భంగా వాహనాలు బ్రేక్ డౌన్ అయ్యే సందర్భంలో కూడా సమస్య ఎదురౌతుంది అందుకు జిహెచ్ఎంసి పెద్ద క్రేన్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరా నిలిచి పోయిన సందర్భం లో సిగ్నల్ వ్యవస్థ కూడా పని చేయక పోవడం కూడా ఇబ్బంది ఎదురౌతున్నాయి కాబట్టి అక్కడ ఒక ట్రాఫిక్ పోలీస్‌తో పాటుగా ముగ్గురిని పెట్టినా పరిష్కారం కావడం లేనందున సిగ్నల్ కు బ్యాక్ ఆఫ్ బ్యాటరీ ఏర్పాటు చేయాలని వెదర్ అలెర్ట్ సకాలంలో సరియైన విధంగా అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి,

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
17 మే 2025

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



నిర్మల్ బ్యూరో, మే 16 (జనంసాక్షి) : రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, సోమ భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ హద్దుల నిర్ధారణపై హైడ్రా మేధోమధనం

- నాలాల నెట్‌వర్కుపైనా నిపుణుల అభిప్రాయాల సేకరణ



హైదరాబాద్, మే 16 (జనంసాక్షి) : కాలుష్యం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం.. ఇలా కారణాలేమైనా అసాధారణమైన వర్షాలకు నగరం అతలాకుతలం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వర్షాకాలం వరదముప్పు తప్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా మేధోమధనం చేసింది. "మూసీనది సరిహద్దు గుర్తింపు, ఓఆర్ఆర్ లోపల నాలా నెట్‌వర్కుతో పాటు వెడల్పుల నిర్ధారణ" అనే అంశంపై శుక్రవారం హైడ్రా సదస్సును నిర్వహించింది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుతో ఎలాంటి సంబంధం హైడ్రాకు లేనప్పటికీ మూసీ ఆక్రమణలపై హైడ్రాకు అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో అస్సలు ఆ నది సరిహద్దుల నిర్ధారణ ఎలా చేపట్టాలనే విషయమై చర్చించింది. చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తించిన విధంగానే మూసీ నది ఎంఎఫ్ ఎల్( మాగ్జిమమ్ ఫ్లడ్ లెవెల్)ను గుర్తించేందుకు గ్రామ, రెవెన్యూ రికార్డులను దృష్టిలో పెట్టుకుని సరిహద్దులు నిర్ధారించాలని కొంతమంది సూచించారు. మూసీ పరివాహక ప్రాంతం హైడ్రాలజీ నివేధికలు, ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను కూడా పరిశీలించి.. మూసీ హద్దులను నిర్ధారించి నిర్మాణాలు జరగకుండా చూడాలని పలువురు హైడ్రాకు సూచించారు. నగరంలో 1908, 1954, 2000, 2008 సంవత్సరాలలో కురిసిన భారీ వర్షాలు.. అప్పటి పరిణామాలను చర్చించి మూసీ నదీ పరీవాహకంలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

**నాలాల్లో ఆటంకాలు లేకుండా..**

నగరంలో నాలాలు కుంచించుకుపోకుండా చూడాలని పలువురు సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 940 ప్రాంతాల్లో కల్వర్టులున్నాయని.. అక్కడ చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు సాధారణంగా వెళ్లడంలేదని పేర్కొన్నారు. పలు చోట్ల నాలాల లింకు కట్ అయ్యిందని.. దానిని పునరుద్ధరించాలన్నారు. కొన్ని చోట్ల కుంచించుకుపోయాయని.. అక్కడ నిర్మాణాలకు ఎలాంటి ముప్పు లేకుండానే కుదిరితే విస్తరణ లేదంటే మళ్లింపు చేయాలని పలువురు సూచించారు. నగర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినప్పుడు రహదారుల వెడల్పు విషయంలో ఎలాంటి ఆలోచన చేస్తున్నామో నాలాల నిర్మాణంలోనూ అదే పాటించాలని పలువురు పేర్కొన్నారు. నాలాల తీరుతెన్నులపై సమగ్ర సర్వే చేసి సరైన ప్రణాళికలు సూచించాలని పలువురు పేర్కొన్నారు. రెవెన్యూ, సర్వేఆఫ్ ఇండియా, ఇరిగేషన్, హైడ్రాలజీ, ఎస్ ఎన్‌డీపీ, ఎన్ ఆర్ ఎస్‌సీ, జీహెచ్ ఎంసీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పరేషన్‌తో పాటు.. అర్బన్ డెవలప్‌మెంట్‌లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలకు చెందిన నిపుణులు ఇందులో పాల్గన్నారు.

# మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

- రాష్ట్రం దివాళా తీసిందన్నా...పట్టించుకోని భట్టి
- ఇద్దరి మధ్యా తారాస్థాయిలో విభేదాలు
- బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, మే16 (జనంసాక్షి) : మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు- పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## చర్చిల వద్ద ట్రాఫిక్ చాలాన్ల సమస్య నివారించాలి



- సీఎం ప్రజావాణిలో బిషప్స్, పాస్టర్స్ వినతి
- డీజీపీకి లేఖ రాసిన చిన్నారెడ్డి

హైదరాబాద్, మే 16 (జనంసాక్షి) : హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని చర్చిల వద్ద ప్రతి ఆదివారం క్రిస్టియన్స్ ప్రార్ధనలు చేసే సమయంలో వాహనాలు రోడ్డు ప్రక్కన పెడుతుంటే ట్రాఫిక్ పోలీస్‌లు చాలాన్లు వేస్తున్నారని, ఈ సమస్యను నివారించాలని కోరుతూ బిషప్స్, పాస్టర్స్, క్రిస్టియన్ సంఘం ప్రతినిధులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన చిన్నారెడ్డి డీజీపీకి లేఖ రాశారు. చర్చిల వద్ద చాలాన్ల సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. క్రిస్టియన్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనే సాల్మన్ రాజ్ నేతృత్వంలో ప్రతినిధులు సీఎం ప్రజావాణికి వచ్చారు.

# బిజెపి బలంగా ఉంది

- ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కొగలం
- మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, మే16 (జనంసాక్షి) : భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ..అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిఅబడడం అన్నది కల్ల అన్నారు.

# ఖర్గేను దళిత ప్రధానిని చేస్తామని అనగలరా?

- రాహుల్ చెబితే బిసి గణన అనడంలో అర్థం
- ఖర్గే కులగణన చేయాలని చెప్పలేదా
- రాహుల్‌నే ఎందుకు ప్రధాని చేస్తామంటున్నారు
- రేవంత్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన కొప్పుల ఈశ్వర్



కరీంనగర్, మే 16 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పగ్గాలు దళితునికి ఇవ్వాలంటున్న రేవంత్ రెడ్డి.. ఖర్గేను ప్రధాని చేస్తామని ఎందుకు అనడం లేదని.. రాహుల్ గాంధీనే పిఎం చేస్తామని ఎందుకు అంటున్నారని బిఆర్ఎస్ నేత,మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. రాహుల్ నాయకత్వంలో పని చేద్దామని రేవంత్ అంటారే తప్ప ఖర్గే నాయకత్వం గురించి మాట్లాడతారా అని అడిగారు. ఖర్గే దళితుడు కనుకనే ఆయనకు విలువ ఇవ్వడం లేదని అన్నారు. కులగణన రాహుల్ చెబితే చేశామని అంటాడు తప్ప ఖర్గే సూచనలతో అని ఎపుడైనా రేవంత్ అన్నాడా అని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు కుల గణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. తమ నేతలను బిల్లా రంగా అని సంబోధించడం ద్వారా రేవంత్ రెడ్డి సీఎం పదవి స్థాయిని తగ్గించారని ఆరోపించారు. బిల్లా రంగాల చేష్టలు రేవంత్ రెడ్డివే అని విమర్శించారు. బిల్లా రంగాల స్థాయిని కూడా రేవంత్ రెడ్డి ఎప్పుడో దాటిపోయారని.. చార్లెస్ శోభరాజ్‌ను మించిపోయారని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొప్పుల ఈశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలన చేతగాక పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారమని కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా మమ్మల్ని అడిగి చేశారా అని నిలదీశారు. ఆయన్ను ఎందుకు పీసీసీ అధ్యక్షుడిని చేశారు.. ఆ పదవి దళితుడికి ఎందుకు ఇవ్వలేదని మేమైనా అడిగామా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని.. ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటు-ందని స్పష్టం చేశారు. 2014కి ముందు దళిత ముఖ్యమంత్రి అని అన్నారని.. అప్పటికీ మేం అధికారంలోకి రాలేదని.. విజయ రామారావును బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా నియమించారని గుర్తుచేశారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విజన్‌ను సిద్ధం చేసుకున్న కేసీఆర్ సీఎం అయితేనే మంచిది అనుకుని పార్టీ తెలంగాణ ముక్త కంఠంతో నిర్ణయం తీసుకుందని తెలిపారు. అందుకే దళితుడు సీఎం కాలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చిన రాష్ట్రం కనుక కేసీఆర్ తప్ప ఎవ్వరు సీఎం అయినా రాష్ట్రానికి నష్టం జరిగేదని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయినంక రాష్ట్ర పరిస్థితి ఏమైందో చూస్తునే ఉన్నామని అన్నారు. ఖర్గే ఏఐసీసీ దమ్మీ అధ్యక్షుడు అని.. నడిపేదంతా రాహుల్ గాంధీ అని జనానికి తెలియదా అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ జపం తప్ప ఇంకేమైనా ఉందా అని ప్రశ్నించారు. రాహుల్, ప్రియాంకలకు ఏ హోదా ఉన్నదని గత ఎన్నికల్లో డిక్లరేషన్లను వారితో రేవంత్ రెడ్డి ప్రకటింపజేశారని అడిగారు. హామీల అమలుకు తమది గ్యారంటీ అని వాళ్ళు ఎలా చెప్పారని కొప్పుల ప్రశ్నించారు.

# ఆపరేషన్ సింధూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

- మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం
- తాజా కేటాయింపులపై సన్నాహాలు?




న్యూఢిల్లీ, మే 16 (జనంసాక్షి) : భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370